సంపుటము IV

నెం. 3

3 ఆగష్టు, 1988
బుధవారము
(శక సం॥ 1910 శ్రావణ 12)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజి నెం.


[1] ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు 275

[2] స్వల్ప వ్యవధి ప్రశ్నలు, వాగ్రూప సమాధానములు 311

[3] సభా కార్యక్రమములు 315

[4] సమాచారము నిమిత్తం కోరిన అంశం 316
మాజీ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణలకు
చెందిన ఫైలు(ు) సభ మేజాపై పెట్టుట గురించి.

[5] ప్రభుత్వము దృష్టికివచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము
1) కల్లుగీతను కుటీర పరిశ్రమగా గుర్తించుటను గూర్చి 325
2) ఆల్విన్ నిసాన్ కంపెనీని ప్రైవేటుపార్టీలకు అప్పగించుటగూర్చి 330
3) గుంటూరు జిల్లా మండపాడు అధ్యక్షుడు
శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణను గూర్చి మరియు
కరీంనగర్ జిల్లా, గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్
సత్యనారాయణ తన కుమారునితోసహా కనబడకుండుటగూర్చి 343

[6] సభా సమక్షము నందు ఉంచిన పత్రములు 353

[7] 1988-89వ సంవత్సరమునకు బడ్జెటు : 354
గ్రాంట్లకొరకు అభ్యర్ధన :
1) సాంకేతిక విద్య
2) సాధారణ విద్య క్రీడలు, కళా సంస్కృతులు
(ప్రతిపాదింప బడినవి)

[8] వాణిజ్య పన్నుల శాఖా మంత్రి ప్రకటన : 389
స్టీల్ రిరోలింగ్ మిల్లులకు ఆమోదించిన అమ్మకం పన్ను
మినహాయింపు గురించి



ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ డైరక్టరుగారిచే
జనతా ప్రింటర్స్, ఒంగోలు నందు ముద్రించబడినది.

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ - ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎ.వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | | శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి |
| | | శ్రీ కె. వివేకానంద |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ శివరావు షెట్కార్ |
| | | శ్రీ డి. చిన్నమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఇ. సదాశివ రెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ పి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | | శ్రీ పి.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవశర్మ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. మురళీధర రావు |
| | | శ్రీ వి.వి. భాస్కర రావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| | | శ్రీ బి.కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | | శ్రీఎ. ఈశ్వర శాస్త్రి |
| | | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

పదకొండవ సమావేశము :— ఎనిమిదవరోజు, బుధవారము 3 ఆగష్టు 1988

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు — వ్రాతరూప సమాధానములు

### హైదరాబాదు నగరంలో ఫుట్‌పాత్‌లను చిన్న చిన్న దుకాణదారులు ఆక్రమణ

71—

*8045 — సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) జి. యస్. యస్. శివాజీ (సోంపేట) :— పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) హైదరాబాదు నగరంలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో కాలి బాటలను (Foot-Paths) చిన్న చిన్న దుకాణదారులు ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వారిని తొలగించడానికి తీసుకొన్న చర్యలెవ్వి ?

పురపాలక శాఖా మంత్రి (శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి) :—

(అ) హైదరాబాదు నగరంలోని రద్దీగా ఉన్న ప్రాంతాలలో చాలా ఫుట్‌పాత్‌లను సరకులు అమ్ముకునేవారు ఆక్రమించుకొని ఉన్న విషయం వాస్తవం.

---

*An asterisk before the name indicates Confirmation by the Member

(అ) ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను హైదరాబాదు మున్సిపలు కార్పొరేషనుకు చెందిన టాస్క్-ఫోర్సు సిబ్బంది, ట్రాఫిక్ డిప్యూటీ పోలీసు కమీషనరు తొలగిస్తున్నారు.

శ్రీ కె. ఎర్రిన్నాయుడు :— అధ్యక్షా, జంటనగరాలలో ఏ ప్రాంతంలో బడితే ఆ ప్రాంతంలో ఫుట్‌పాత్‌ల మీద ఇల్లీగల్‌గా దుకాణాలు పెట్టి ఆక్రమించినందున ఫుట్‌పాత్‌ల మీద నడిచే వారికి చాలా ఇబ్బందిగా వుంటున్నది. రోడ్ల మీద ట్రాఫిక్ ఎక్కువగా వున్నందువలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నవి. అది ప్రభుత్వ దృష్టికి ఏమయినా వచ్చిందా? టాస్క్-ఫోర్స్ ఆఫీసర్లు పోలీసు సిబ్బంది ఫుట్‌పాత్‌ల మీద వున్న వారిని ఎంత మందిని తొలగించారు. జంట నగరాలలో ఫుట్‌పాత్‌ల మీద ఈ ఆక్రమణలను తొలగించడానికి ఏమయినా స్పెషల్ సిబ్బందిని ప్రభుత్వం నియమించిందా? ఫుట్‌పాత్‌ల మీద చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని జీవిస్తున్న ఈ పేద వారిని అక్కడ నుంచి తొలగించే ముందు వారికి ఏదయినా పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. ఇది కూడా ఒక కారణం కావచ్చు. మునిసిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, ఫుట్‌పాత్‌ల మీద వున్న ఎన్‌క్రోచర్స్‌ను తొలగించడమే గాకుండా ఒక టాస్క్-ఫోర్స్ సెల్‌నుకూడా పెట్టడం జరిగింది. ఎస్.పి. స్థాయిలో వున్న ఒక అధికారిని, ఒక ఎస్. ఐ. ని, ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను, 7, 8 మంది కానిస్టేబుల్స్‌ను పెట్టడం జరిగింది. వాళ్ళు అక్కడ తగిన చర్యలు తీసుకొంటున్నారు. వాళ్ళకు పునరావాసం కల్పించే విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

శ్రీ జి. ఎస్. ఎస్. శివాజీ :— ఈ టాస్క్-ఫోర్స్ సిబ్బంది వీరిని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రిగారు సెలవిచ్చారు. ఈ సంవత్సరం ఎంతమందిని తొలగించడం జరిగింది? అందులో తిరిగి ఎంతమంది వచ్చి పాత స్థలాలను స్వాధీనం చేసుకొన్నారు? తొలగించిన వారిపై ఏ విధమైన చర్య తీసుకొంటున్నారు?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— ఈ సంవత్సరం దాదాపు 416 మంది ఎన్‌క్రోచర్స్‌ను తొలగించడం జరిగింది. ఇది ఒక జటిలమైన సమస్య. ఈ సమస్య పెద్ద, పెద్ద నగరాలలో వుత్పన్నం అయివుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు మేము తొలగించినప్పటికి కూడా కొంతమంది మరల అక్కడకు వచ్చి ఆక్యుపై చేసుకున్నది

వాస్తవమే. గత సంవత్సరం లోపల మేము చార్మినార్ దగ్గర దాదాపు 46 షాపులు కట్టి అక్కడ పండ్ల వారికి యివ్వడం జరిగింది. అయినప్పటికి వారు మరల వచ్చి ప్లాట్‌ఫామ్స్‌ను ఆక్రమించుకొంటున్నారు. దీనిమీద గట్టి చర్య తీసుకోవాలని టాస్క్‌ఫోర్స్ సెల్‌ను నియమించడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— అధ్యక్షా, ఇది హైదరాబాద్ నగరానికి సంబంధించిన ప్రధానమైన సమస్య. ఫుట్‌పాత్‌ల మీద వున్న స్మాల్ వెండర్స్ అంతా పేదవారు. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. వారు ఫుట్‌పాత్‌ల మీద రోజువారీ వ్యాపారం చేసుకొంటున్నారు వాళ్ళు సంపాదించినదంతా ఆక్షన్ తీసుకోవడం అనే నెపంపై పోలీసులు దౌర్జన్యం చేసి, అరాచకత్వం చేసి రోజు వసూలు చేస్తున్నారు. మరల వారిని అలా చేస్తున్నారు. తీస్తున్నామంటూ వసూలు చేస్తున్నారు. ఇది వాస్తవమా, కాదా ? అసలు రద్దీగా వున్న ప్రాంతాలు ఎన్ని ? హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌ల మీద జీవిస్తున్న కుటుంబాలు ఎన్ని ? ఇవి ప్రభుత్వం దృష్టికి వచ్చినాయా ? వాళ్ళను తొలగించేదానికి ఆలోచన చేస్తున్నారే కానీ వాళ్ళ బ్రతుకు తెరువు కోసం ఏర్పాటు చేసిన సంఘటనలు ఏమి అయిన వున్నాయా ? ఈ ఫుట్‌పాత్‌ల మీద ఎవరయితే దుకాణాదారులు వున్నారో వాళ్ళ షాపులకు సంబంధించిన షోకేసులు సగము ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొంటున్న మాటవాస్తవమేనా? ఏవో బోర్డులు ఫిక్స్ చేస్తున్నారు. ఆ బోర్డుయికూడా సగము ఫుట్‌పాత్‌ల మీదకు వస్తున్నాయి వాళ్ళు లక్షల రూపాయలు పెట్టిచేస్తున్న వ్యాపారస్థులు. వీళ్లే మోచిన్న,చిన్నవ్యాపారులు. ఫుట్‌పాత్‌ల మీదకూడా దుకాణంఎదురుగా కూర్చుంటే దుకాణందారులకుకూడా గుడ్‌విల్‌ఇచ్చి-అగుడ్‌విల్ ఇవ్వడమేగాకుండా ఇంకా రోజుకు 15 రూపాయలు ఆ దుకాణం దారుకు ఫుట్‌పాత్ వెండర్ చెల్లిస్తున్న మాట వాస్తవమేనా ? ఈ ఫుట్‌పాత్ వెండర్స్‌కి గైడ్ లైన్స్ ఫిక్స్ చేయాలి. 5 సంవత్సరాల నుంచీ, 10 సంవత్సరాల నుంచీ వ్యాపారం చేస్తున్నారు. ఆ ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొన్న దుకాణాదారులను తొలగించి ఫుట్‌పాత్‌ల మీద నడిచేవారికి డిస్టర్‌బెన్స్ లేకుండా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— అధ్యక్షా, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా క్రమబద్ధం చేయాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఎన్నో స్థానిక సమస్యలు ఎదురు అవుతున్నాయి. గత సంవత్సరం వీటిని దృష్టిలో పెట్టుకొని చార్మినార్ దగ్గర దాదాపు 47 పండ్ల దుకాణాల వారికి పునరావాసం కల్పించడం

జరిగింది. అదే విధంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర కూడా పునరావాసం కల్పించడం జరిగింది. అదే విధంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గరకూడా పునరావాసం కల్పించడం జరిగింది. ఈ విధంగా చేయాలనే వుద్దేశ్యంతోనే చార్మినార్ దగ్గర నుంచి మదీనా వరకు వున్న ఎన్‌క్రోచర్స్‌కు పునరావాసం కల్పించాలనే వున్నది.

శ్రీ ఏ. నరేంద్ర :— అధ్యక్షా, ఒక చిన్న సబ్‌మిషన్. చార్మినార్ దగ్గర ఫుట్‌పాత్‌ల మీద షాపులు లేవు. రోడ్లనే ఆక్రమించి వున్నాయి పండ్ల దుకాణాల వాళ్ళకు, పూల దుకాణాల వారికి, చిల్లర వ్యాపారస్థులకు, చిన్న చిన్న కొట్ల వారికి అలాట్ చేసిన మాట వాస్తవమే. కాని వాటిని అధిగమించి రోడ్ల మీద ఆక్రమణ జరుగుతున్న మాట వాస్తవమేనా ; మెయిన్ రోడ్డు ఫుట్‌పాత్ గురించి కాదు. అక్కడ మెయిన్ రోడ్డు మీద డిస్టర్‌బెన్స్ వున్నది. అది వాస్తవమా కాదా ? దాని గురించి ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— అధ్యక్షా, ఈ విధంగా ఆక్రమించుకొన్నందు వల్లనే టాస్క్‌ఫోర్స్ ఒక సెల్ పెట్టి చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నదని గతంలో చెప్పడం జరిగింది. ఏదయినా చర్య తీసుకొంటే స్థానిక సభ్యులు రావడం, వారు పేద వారు, పండ్లు అమ్ముకొనే వారు. పూలు అమ్ముకొనేవారు అని మమ్మ ల్ను రిక్వెస్టు చేయడం జరిగింది అవన్నీ దృష్టిలో పెట్టుకొని ఒక టాస్క్‌ఫోర్స్ సెల్ పెట్టి, ఏదయినా పేద వారికి తగిన పునరావాసం కల్పించాలనే వుద్దేశ్యంతోనే ఇప్పుడు చార్మినార్ దగ్గర నుంచి మదీనా వరకు కూడా ఒక స్థలాన్ని నిర్ణయించాలని స్థానిక శాసన సభ్యులతో ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని వుంది. అక్కడ ఈ ప్రయోగం విజయవంతం అయితే మిగతా ఏరియాలలో కూడా కొంత మునిసిపల్ సైట్ తీసుకొని పునరావాసం కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పరిశీలనలో వున్నది

శ్రీ ఏ. నరేంద్ర :— అసలు రద్దీ ప్రాంతాలలో జీవిస్తున్న కుటుంబాలు ఎన్ని ? ఫుట్‌పాత్‌లమ దుకాణాదారులు ఎవరయినా ఆక్రమించి వున్నారా ? అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వీటి మీద సమాధానం చెప్పకుండా ఏదో చార్మినార్. చార్మినార్ అని పట్టుకొన్నారు. అది ఏనాడో కులీకుతుబ్‌షా చేసిన ప్లాన్. 15 సంవత్సరాల నుంచీ వున్నది. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— ఈ సమస్య స్థానిక సభ్యులందరికి తెలుసు. ఈ సంవత్సరం 416 మందిని ఫుట్‌పాత్ మీద వుండకుండా తొలగించడం జరిగింది.

ఇది కొన్ని సంవత్సరాల నుంచి వున్న జటిలమైన సమస్య. ఒకటి ఇద్దరు అనేది కాదు. వీరు కూడా ప్రతిసారి వచ్చి నాకు సలహాలు చెబుతూ వుంటారు. అబిడ్సులో, సుల్తాన్ బజారులో, మలక్‌పేటలో, సికింద్రాబాద్‌లో ఇత్యాది స్థలాల్లో వున్న ఎన్‌క్రోచర్స్‌ను తొలగించాలనే ఉద్దేశ్యంలోనే ఒక టాస్క్‌ఫోర్స్ సెల్ ఏర్పాటు జరిగింది. దీని వారి ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని వారికి పునరావాసం కల్పించడానికి కొన్ని స్టేట్సులో ఎలాగున్నవనేది కూడా పరిశీలిస్తున్నాము. ఇది మీరు వారికి సంబంధించిన విషయం కాబట్టి ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ కార్పొరేటర్లు అందరూ కల్సి అయ్యా వారు ఎక్కువగా రోడ్ల మీద ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను ప్రోత్సాహం చేయడం మంచిది కాదని రిక్వెస్ట్ చేస్తే ఆ రిక్వెస్ట్‌పై వారికి పునరావాసం కల్పించడానికి ఏదైనా ఒక స్ట్రీమ్‌లైన్ చేయాలని, ఇక్కడ వున్న స్థానిక సమస్యలలో మార్పులు చేయాలనే ఉద్దేశ్యంతో వున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— పునరావాసం కల్పించేంతవరకూ అక్కడ వ్యాపారం చేస్తున్నవారిని డిస్టర్బ్ చేయకుండా అక్కడే వుంచండి. ఒక నెల రోజుల్లో పునరా- ఉ॥ 8-40
వాసం కల్పించండి.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— అంగళ్లు పెట్టుకొని హాకర్లు అంతరాయం కల్పిస్తున్నారు. వారికి పునరావాసం కల్పించడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్) :— హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా చేయటానికి మేము కూడా సహకరిస్తాము. అధ్యక్షా, మా నియోజకవర్గంలో సుల్తాన్‌బజారు లోని ఆంధ్రాబ్యాంకు వద్ద చిన్నచిన్న కొట్లు పెట్టుకొని జీవనోపాధి చేసుకుంటున్నవారు వున్నారు. అలాగే యాబిడ్సులో చిన్న చిన్న దుకాణాలు పెట్టుకున్నవారు వున్నారు. సిమ్లా, నేపాల్ నుంచి వచ్చిన వారు కూడా ఇక్కడ ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకుంటున్నవారు వున్నారు. వారి బ్రతకటానికి, తమ వ్యాపారం చేసుకోటానికి మనం వారికి పునరావాసం కల్పించాలి. అందువల్ల స్థానిక సభ్యులతో, పోలీసు కమీషనర్, మునిసిపల్ కమీషనర్, హుడా చైర్మన్, కులీకుతుబ్‌షాహీ చైర్మన్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఒక సమావేశం ఏర్పాటుచేసి వారి సలహాలు తీసుకుని చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ :— నా నియోజక వర్గానికి సంబంధించినది కనుక నేను ప్రభుత్వానికి ఒక సూచన చేస్తాను. ఇది ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కాదు. ఫుట్‌పాత్‌లు వుండటం అవసరం. వాటికి ఇంపార్టెన్స్ ఇవ్వవలసిందే. ఫుట్‌పాత్స్ మీద దుకాణాలు తీసేస్తుంటే రోడ్ల మీద పెడుతున్నారు, రోడ్ల

మీద నుండి తీసేస్తుంటే ఫుట్‌పాత్స్ మీద పెడుతున్నారు. దీనికి సంబంధించి ఏదైనా పరిష్కారం చెయ్యాలి. పోలీసు కమీషనర్, మునిసిపల్ కమీషనర్, స్థానిక ఎమ్. ఎల్. ఏ లతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుని ఒక అభిప్రాయానికి రావాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— సమరే ఉండండి

Mr. Speaker — I will call the meeting.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— సిటీలో నా నియోజకవర్గం కూడా వస్తుంది. నా నియోజకవర్గంలోని నేషనల్ హైవే మీద ఎన్‌క్రోచ్‌మెంట్స్ తీసివేయవలసిందని అనేకసార్లు రిప్రజెంటేషన్స్ ఇచ్చాను. కొత్త మేయర్ వచ్చిన తరువాత గత మూడు నాలుగు సంవత్సరాలలో ఎంక్రోచ్‌మెంట్స్ ఎక్కువఅయ్యాయి. ఇది వాస్తవమా? మంత్రిగారి దృష్టికి ఆవిషయం వచ్చిందా? వస్తే ఏమిచర్య తీసుకున్నారు

మిస్టర్ స్పీకర్ :— ఈ విషయాలు మీటింగులో చర్చిద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కొత్తగా మునిసిపల్ ఎన్నికలు అయిన తరువాత ఎన్‌క్రోచ్‌మెంట్ ఫుట్‌పాత్స్ మీద ఎక్కువ అయిన మాట వాస్తవమా?

శ్రీ వి వి. మోహనరెడ్డి :— ఎక్కువ అయినమాట వాస్తవమే. వాటిపై చర్య తీసుకోవాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయబడింది. వారం రోజుల్లో కమిటీని పిలిపిస్తాము. అధ్యక్షా, తాము ఇచ్చిన ఆదేశం ప్రకారం స్థానిక సభ్యులను ఇతరులను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటాము.

Mr Speaker :— On 10th of this month we will meet at 4 O clock in one of the Committee Halls here wherein you can discuss all these problems It is your (Minister for Municipal Administration) job to see that the meeting is convened.

శ్రీ ఆర్ చెంగారెడ్డి (నగరి) :— మంత్రిగారు జ్యోతిష్యంలో ప్రావీణ్యులు. అసెంబ్లి ముందునే ఫుట్‌పాత్‌పై జ్యోతిష్యులు, చిలకశాస్త్రం చెప్పేవారు, వుంటున్నారు. అటువంటి వారికి కూడా పునరావాసం కల్పిస్తారా?

(సమాధానం లేదు)

## కాంట్రాక్టు-లేబర్ పద్ధతిని రద్దుచేయుట

72—

*9668— సర్వశ్రీ పి. రామయ్య (నిడమోలు), జె. ... (...), ఎస్. రామిరెడ్డి, బి వెంకటేశ్వర్లు (మధిర) :— కార్మికశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) సుమారు 10 పరిశ్రమలలోగల కాంట్రాక్టు-లేబరు పద్ధతిని రద్దు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు - లేబరు సలహా సంఘంవారు ప్రభుత్వానికి సిఫారసు చేసిన విషయము వాస్తవమేనా, అయితే, ఆ పరిశ్రమల పేర్లేవి;

(ఆ) సదరు సిఫారసులను అమలు పరచడానికి తీసుకొన్న చర్యలేమి;

(ఇ) నిరంతరం కొనసాగుతున్న పనులలో సదరు కాంట్రాక్టు - లేబరు పద్ధతిని తొలగించే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

(ఈ) లేనిచో, అందుకుగల కారణాలేమి .

కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :—

(అ) అవునండి. ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లేబర్ సలహా మండలి అధ్యక్షులు 27-7-1988 న వ్రాసిన లేఖలో 11 పరిశ్రమలలో నిత్యమూ ఉ॥ 8-50 జరుగు అపరేషన్లలో కాంట్రాక్టు లేబరు పద్ధతిని రద్దుచేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేశారు ఆ పరిశ్రమలు క్రింది విధంగా ఉన్నాయి.

1. అల్యూమినియం, ఇండాలియం మరియు దాని అనుబంధ పరిశ్రమలు.

2. విద్యుచ్ఛక్తి జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్, అపరేషన్‌లు.

3. కెమికల్ ఇంజనీరింగ్ పరిశ్రమ.

4. పాల పరిశ్రమ, శీతలీకరణ కేంద్రాలు.

5. క్రూసిబుల్స్, గ్రాఫైట్, సెరామిక్స్, రిఫ్రాక్టరీ యూనిట్లు.

6. రసాయనాలు మరియు మందుల పరిశ్రమ.

7. టెక్స్టయిల్స్, నూలు మిల్లులు, సింథటిక్ ఫైబర్, దాని అనుబంధ పరిశ్రమ

8. ఓడ నిర్మాణం, లాంచీలు, పడవలు, ట్రాలర్స్ నిర్మాణం.

9. ఎరువులు, క్రిమి సంహారక మందులు.

10. ఫ్యాక్టరీలలోగల కేంటీన్లు.

11. ఫెర్రో ఎలాయిస్ ఇండస్ట్రీ.

(ఆ) సలహా మండలి 29-7-1988 న ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. కాబట్టి ఈ సిఫారసులను నిశితంగా పరిశీలించ వలసి ఉంది.

(ఇ) పైన తెలిపిన విధంగా ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లేబర్ సలహా మండలి రిపోర్టును పరిశీలించి తగు నిర్ణయం తీసుకొంటారు.

(ఈ) ఈ సమస్య ఉత్పన్నం కాదు.

శ్రీ బి వెంకటేశ్వరరావు :— ఫలానా పరిశ్రమలలో చేశామని చెప్తున్నారు. హైదరాబాదు [illegible]లో బైలాజికల్ ఈవాన్స్ అనే మందుల కంపెనీ ఉంది. దీనిలో సంవత్సరాల తరబడి క్యాజువల్ లేబర్, కాంట్రాక్ట్ లేబర్ పేరుతో ఉపయోగిస్తున్నారు. అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపినా చర్య తీసుకోలేదు ఇప్పుడు కార్మికులు సమ్మెకూడా చేస్తున్నారు అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, రాలేదా ? ప్రభుత్వ దృష్టికి వస్తే ఏమిచర్య తీసుకొన్నారు. లేక తీసుకోబోతున్నారా ? కార్మిక మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పి. శివారెడ్డి :— బైలాజికల్ ఈవాన్స్ విషయంలో 4-7-1988 న కమీషనర్‌కు ఒక కంప్లెయింట్ ఇవ్వడం జరిగింది. దానిని వెంటనే డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్‌కు విచారణ నిమిత్తం పంపించడం జరిగింది. అక్కడ పనిచేసు

న్నది కాంట్రాక్ట్ పద్ధతిలోనా లేక క్యాజువల్ పద్ధతిలోనా అనేది పరిశీలించాక తగు చర్య తీసుకొంటామని మనవిచేస్తున్నాను

శ్రీ జక్కా వెంకయ్య :— 10 సంవత్సరాలలో కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలని నంబా ఇచ్చారని మంత్రిగారు చెప్పారు. [illegible] సంస్థలు, ప్రైవేటు రంగ సంస్థలు రెండూ ఉన్నాయి ప్రభుత్వ రంగ సంస్థ అయిన విద్యుత్ సంస్థలో జీతాలపై ఎవిడెన్స్ [illegible] కాంట్రాక్ట్ లేబర్ సిస్టం అమలు జరుగుతోంది. విద్యుచ్ఛక్తి రంగంలో ఈ పద్ధతిని [illegible] దానిపై ఏమి చర్యలు తీసుకొంటున్నారు ఈ ట్రాన్స్‌పోర్ట్ విషయానికి వస్తే బస్సుల స్వీపింగ్, క్లీనింగ్, బస్సులను [illegible] కూడా కాంట్రాక్ట్ లేబర్‌కు అప్పగిస్తున్నారు. దీనిని అరికట్టేసి పర్మనెంట్ వర్కర్లను పెట్టుకొని చేయిస్తారా ? ఇక మూడవ విషయం ఏమిటంటే ఈ కాంట్రాక్టు లేబర్ విధానం అనేది యజమానులకు ఉపయోగపడే విధానం, కార్మికులను [illegible] విధానం అన్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ఇలాంటి [illegible] మైన విధానాన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో కూడా పాటించకుండా [illegible] చర్యలు తీసుకొంటారా ? ఇప్పటిలోగా చర్యలు తీసుకొంటారు ? అదే విధంగా ఒక పైలాజికల్ గార్డెన్స్‌లో లేబర్ కాంట్రాక్ట్ సిస్టం వల్లనే కార్మికులు [illegible] తున్నారన్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? దీనిని అరికట్టడానికి నేను అడిగిన ప్రభుత్వ సంస్థలలో కూడా ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నారు ?

శ్రీ పి. శివారెడ్డి :— ఏ పి ఎస్. ఇ. బి లో కాంట్రాక్టు లేబరు పద్ధతి గురించి చెప్పారు ఇంతవరకూ ప్రభుత్వ రంగ సంస్థలనుంచి [illegible] ఫిర్యాదు అందలేదు ఇప్పుడు గౌరవ సభ్యులు చెబుతున్నారు కాబట్టి [illegible] కార్మికులకు అన్యాయం జరిగితే దానిని అరికడతాము

శ్రీ జక్కా వెంకయ్య :— విద్యుచ్ఛక్తి రంగంలో అంతా కాంట్రాక్ట్ లేబర్ క్రింద మార్చివేస్తున్నారు.

శ్రీ పి. శివారెడ్డి :— కాంట్రాక్టు లేబర్ యాక్టు ప్రకారం ఇలా ఉంది.

The Govarnment should constitute the Advisory Committee.

The Government may or may not make recommendations

కన్సల్టేషన్ అయ్యాక ప్రభుత్వం సముచితమైన సమయంలో తగు నిర్ణయం తీసుకొంటుంది.

శ్రీ ఎస్. [illegible] :— గవర్నమెంట్ మే కన్సిడర్, మే నాట్ కన్సిడర్, అనేది బాగానే వుంది ప్రొవైడ్ చేస్తే మేము చేస్తాము అని చెప్పారు ఆ

దేవుళ్ళకు వండిన అన్నం పెట్టేది మనం తెచ్చుకుని తినడానికా ? దేవుళ్ళకు పెట్టేది ఏమైనా ఉందా ? స్టిచింగ్, స్కావెంజింగ్ ఎస్టేట్ వర్కింగ్ ఇన్‌సైడ్ ది ఫ్యాక్టరీ - ఇలా నాలుగైదు కేటగిరీస్‌లో కాంట్రాక్టు లేబరును నిషేధించారు కాని నిషేధించిన వాటిలో కూడా కాంట్రాక్టు లేబర్ పద్ధతి కొనసాగుతోంటే అది మీ దృష్టికి రాలేదని చెప్పడం ఏమిటి ? ఆర్. టి సి. విషయం మీ దృష్టికి రాలేదని అనుకోమంటారా ? అట్లాగే కేంద్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్స్ వున్నాయి. వాటిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతి కొనసాగుతోంది. సిమెంటు ఫ్యాక్టరీలో, హైదరాబాదులోని అనేక సంస్థలలో ఈ సిస్టం వుంది అందువల్ల దీనిని గురించి పరిశీలించడానికి ఒక హౌస్ కమిటీని వేయాలి. ఇలాంటి సంస్థలలో అయినా కాంట్రాక్టు లేబర్ పద్ధతిని నిషేధించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొంటుందా ?

శ్రీ పి. శివారెడ్డి :— గౌరవ సభ్యులు సిమెంట్ ఇండస్ట్రీ విషయం ప్రస్తావించారు. అది సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉంది. The Committee is already existing

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— యాక్టును అమలుపరచడానికి సంబంధించినంత వరకు మీదే.

శ్రీ పి. శివారెడ్డి :— మా పరిధిలో ఉన్నంతవరకు పేదవాళ్ళకు సహాయం చేయడానికి ఏ ఇబ్బందిలేదు. ప్రభుత్వంవద్ద సమాచారం వుంటే ఆ సమాచారాన్ని దాచిపెట్టవలసిన అగత్యంలేదు గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా చెపితే చర్య తీసుకొంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— హౌస్ కమిటీని వేయండి, ఈ సమస్య ఉందో లేదో తేలుతుంది.

శ్రీ పి. శివారెడ్డి :— హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదు. ఏమైనా వుంటే ఎడ్వైజరీ బోర్డుకు నివేదించవచ్చు. లేక ప్రభుత్వం దృష్టికి తెచ్చినా అడ్వైజరీ బోర్డుకు నివేదించి ఆ బోర్డు సలహామేరకు తగు సమయంలో తగు నిర్ణయం తీసుకొంటామని మనవిచేస్తున్నాను

( అంతరాయము )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— హౌస్ కమిటీని వేయండి.

శ్రీ పి. శివారెడ్డి — సలహా మండలి ఫ్రంటనే ఉంది, మళ్ళీ హౌస్ కమిటీ అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ :— అడ్వయిజరీ బోర్డు సక్రమంగా నడవడంలేదు, ఏ అధికారులు సక్రమంగా పని చేయడం లేదు కాబట్టి కాంట్రాక్టు లేబర్ పద్ధతి కొనసాగకుండా లేదా విచారణ జరపడానికి హౌస్ కమిటీ కావాలని అడుగుతున్నారు.

శ్రీ పి. శివారెడ్డి — అందుకే మా దృష్టికి తెస్తే తగిన చర్య తీసుకొంటా మని గౌరవ సభ్యులకు తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ యం. మల్లేష్ (మైదారం) :— కరీంనగర్ జిల్లాలో అనేక పెద్ద ఇండస్ట్రీస్ వున్నాయి. ఏ పి. ఎస్. ఇ బి. గాని, ఎన్. టి. పి. సి గాని, సింగరేణి కాలరీస్‌గాని - ఇలా అనేకసంస్థలలో కాంట్రాక్టర్లకు, మేనేజ్‌మెంట్లకు ఒక ఒప్పందం కుదిరి కార్మికులకు మాత్రం అన్యాయం జరుగుతోంది. దానిని ఏ బోర్డు ఏ రకంగా అరికట్టగలదు ? వారిపై ఈ బోర్డు ఏ రకమైన చర్య తీసుకొని పేదవారికి సహాయం చేయగలదో తెలుపుతారా ?

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— అన్నింటిలో జరుగుతోంది. అందుచేత హౌస్ కమిటీని వేయడానికి మంత్రిగారు ఒప్పుకోవాలి.

శ్రీ పి. శివారెడ్డి :— కరీంనగర్ జిల్లాలో ఇండస్ట్రీస్ ఎక్కువగా వున్నాయని గౌరవ సభ్యులు అన్నారు. ఎక్కడైనా కార్మికులకు అన్యాయం జరిగి ప్రభుత్వ దృష్టికి తెస్తే తగిన చర్యలు తీసుకొనేందుకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :— వేర్ లేబర్ గురించి కాదు, కాజువల్ లేబర్ గురించే మీరు ఆన్సర్ చేయాలి.

శ్రీ పి. శివారెడ్డి :— నేను చెపుతున్నది కాంట్రాక్ట్ లేబర్ గురించే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— రెగ్యులర్ వర్కుని కాంట్రాక్టుకు ఇచ్చి ఈ విధంగా చేయడం చాలా అన్యాయం. ఉ॥ 9-00

శ్రీ ఎం. మల్లేష్ .— వివిధ కంపెనీలలో చాలా మంది కాంట్రాక్టు లేబరుగా పని చేస్తున్న విషయం వాస్తవమా ? ఎప్పుడు వారిని పర్మనెంట్ చేస్తారు ?

సింగరేణి, ఎన్. టి. పి. సి వంటి కంపెనీలలో పని చేసే కార్మికులను పర్మనెంట్ చేయకపోవడానికి కారణమేమిటి ?

శ్రీ పి. శివారెడ్డి .— నా దృష్టికి తెస్తే పరిశీలిస్తాను.

శ్రీ ఎం. మల్లేష్ .— ఎన్ని సంవత్సరాల తరువాత పర్మనెంటు చేస్తారనే విషయం చెప్పమనండి.

( ఇంటరప్షన్ )

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— గౌరవ సభ్యులు ఎవరడిగినా తమ దృష్టికి తెమ్మని అంటున్నారు. సమస్య తీవ్రంగా ఉంది "ఊరి మీద ఊరు పడ్డా, కమ్మ మీద కాసింత పడలేదు" అన్నట్లుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించినంత వరకు కాంట్రాక్టు లేబర్ లేదు అంటున్నారు. డిఫెన్స్ లాబ్స్, మిధానీ, హెచ్. ఎం. టి., హెచ్. ఎం. టి. బేరింగ్స్‌లలో పరిశీలన చేశారా ? కాంట్రాక్టు లేబర్ ఉన్నారో లేదో చూశారా ? మంత్రిగారి సమాధానం అస్పష్టతగా ఉంది. అన్‌ఫెయిర్ యాక్టివిటీస్ ప్రభుత్వం అవలంభిస్తున్నది ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్‌ని దారుణంగా ఉల్లంఘిస్తున్న ప్రభుత్వం "నిమ్మకు నీరెత్తినట్లుగా" ఉంది. దయచేసి హౌస్ కమిటీ వేయండి. కార్మిక వ్యతిరేక విధానాలు బయటకు లాగాలి తమరు ఆ రకంగా చర్య తీసుకోవాలి. కార్మిక శాఖ మంత్రిగారు సభా సంఘానికి ఒప్పుకోవాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— కాంట్రాక్టు లేబర్ విషయంలో గవర్నమెంటు ఎడ్వయిజరీ బోర్డు వేసింది. దాని రికమండేషన్ గవర్నమెంటు కన్సిడర్ చేస్తాము అంటారా ? చేయరా ? చేయకపోతే మానేజిమెంటుని భయపెట్టడానికి ఎడ్వయిజరీ బోర్డు కాంట్రాక్టు సిస్టం ఎబాలిష్ చేస్తామంటే, మంత్రిగారిని కలిస్తే, కన్సిడర్ చేస్తారా ? ఆల్విన్‌లో 10 సంవత్సరాలు నుంచి కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్నారు. ఆగ్రో ఇండస్ట్రీస్‌లో చేస్తున్నారు. వారిని పర్మనెంటు చేయడం కోసం మేనేజిమెంటు ఒప్పుకున్నారు. మంత్రిగారి వద్దకు ఫైలు వస్తే, పెండింగులో ఉంది. ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు. పేద ప్రజలకు సహాయం చేస్తామని మాటలు చెప్పడమే కానీ చేతులు లేవు. చెప్పేదొకటి చేసేదొకటి.

శ్రీ పి. శివారెడ్డి :— ఆలివిన్‌కు సంబంధించిన ఫైలు 10 రోజుల క్రితమే నావద్దకు వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి, తగు నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఎడ్వైయిజరీ కమిటీ వేశామన్నారు. 'వే కన్సిడర్, వే నాట్ కన్సిడర్' అని అసెంబ్లీలో చెపితే ఎట్లా ? ఎడ్వయిజరీ కమిటీ ఈ కాంట్రాక్టు సిస్టం ఎబాలిష్ చేసే విషయానికి వేశారన్నారు. ఆ కమిటీవారు కంపెనీలకు వెడితే, మేనేజిమెంటు ఏవిధంగా రెస్పాన్స్ ఇస్తుంది ? మేనేజిమెంటును బ్లాక్ మెయిల్ చేయాలనే ఉద్దేశంతో ఈ బోర్డు వేశారా ? లేకపోతే, దానిగురించి ఎంక్వయిరీ చేయడానికి హవుస్ కమిటీవేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— చట్టానికి వ్యతిరేకమైన పనులు జరుగుతున్నాయి న్యాయం జరగడం లేదు. ఎవరు ప్రశ్నించినా, మంత్రిగారు తమ దృష్టికి తెమ్మా సమాధానమే చెబుతున్నారు. హవుస్ కమిటీ వేస్తే బాగుంటుంది. చట్ట వ్యతిరేకమైన పనులు జరుగుతుంటే గమనించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. తక్షణంగా కమిటీ వేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మంత్రిగారి వద్ద ఫైల్సు పెండింగులో ఉన్నాయి. క్లియర్ చేస్తారా లేదా ?

మిస్టర్ స్పీకర్ :— వారి వద్దకు 10 రోజుల క్రితమే వచ్చిందన్నారు. కొన్ని విషయాలు చెప్పినవి అంగీకరించాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఒక సంవత్సరం అయింది ఫైలువచ్చి.

మిస్టర్ స్పీకర్ :— మీరు అంగీకరించవలసిందే నెల అన్నా, సంవత్సరం అన్నా.

శ్రీ పి. శివారెడ్డి :— వాస్తవాలు దాచవలసిన అవసరం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అసలు సమస్య మంత్రిగారి దృష్టికి రావలసిన అవసరం ఉంది. తీవ్రమైన సమస్య ఇది. రాష్ట్రంలో సలహామండలి సిఫారుసు చేసినది మాత్రమే ప్రభుత్వ దృష్టిలో ఉంది. రాష్ట్రంలో గల పరిశ్రమలలో, స్టేట్ గవర్నమెంట్ అండర్ టేకింగ్స్‌తో కాని, కార్పొరేషన్స్‌లో కాని, టి. టి. డి. వంటి సంస్థ

లలో కానీ అన్నిటిలో కాంట్రాక్టు లేబర్ ఉన్నారు. వారి సంఖ్య ఎంత ? ఇప్పుడు సిఫారసు చేసిన ఇండస్ట్రీస్ 11 అని నామ నిర్దేశ చేసారు. ఆ 11 లో తీసుకున్న వారి సంఖ్య ఎంత ? మిగతా వారిని ఏమి చేయబోతున్నారు ? చెప్తారా ?

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ, ఆ ఫిగర్స్‌లోకి పోకుండా న్యాయం జరగాలి ఎట్లా అనేది చూడండి. కార్మికులకు న్యాయం జరగాలి కనుక ఫిగర్స్‌లో సంబంధం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— చట్ట ప్రకారంగా అనేక సంస్థలలో కాంట్రాక్టు లేకపోయినా కాంట్రాక్టు లేబరు పనిచేయించుకొన్న మాట వాస్తవమా ? అదికూడా ప్రభుత్వ దృష్టికి రాలేదా ? టి. టి. డి లో కూడా పెద్ద ఫ్రాడ్ జరుగుతోంది పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అక్కడకూడా ఈ కాంట్రాక్టు లేబర్‌ను పెట్టారు. ఈ సమస్య ఇప్పుడు చెప్పడం సాధ్యంకాదు. వారు వేసిన కమిటీవల్ల సాధ్యపడను. పరిష్కారం కాదు. కనుక అన్ని పార్టీల ప్రతినిధులతో హవుస్ కమిటీవేసి కూలంకషంగా బయటకు వాస్తవాలు తేవాలి. కొన్ని లక్షల మంది కార్మికుల జీవితాలు ముడిపడి వున్నాయి కనుక పరిష్కరించడానికి దయచేసి హవుస్ కమిటీకి అంగీకరించండి. మంత్రిగారు సమాధానం చెప్పినా కాదు. వారు సమాధానం కాదు.

శ్రీ పి. శివారెడ్డి : — ప్రత్యేకించి ఏ ఇండస్ట్రీలో ఎంతమంది ఉన్నారో
11 9-10 చెప్పలేను కాని 30-6-1988 వరకు 516 మంది ప్రధాన యజమానులు 1018 మంది కంట్రాక్టర్స్ రిజిస్ట్రేషన్స్, లైసెన్సెస్ పొంది ఉన్నారు. ఇక్కడ 42,863 మంది కంట్రాక్ట్‌కార్మికులు 1018 మంది లైసెన్సెస్ పొందిన కంట్రాక్టర్స్ దగ్గర పని చేస్తున్నారు. గౌరవ సభ్యులు నరేంద్రగారు చెప్పారు స్టేట్ అండర్ టేకింగ్‌గాని సెంట్రల్ అండర్ టేకింగుకు గాని అడ్వయిజరీ బోర్డు అనేది ఇప్పుడు కానిస్టిట్యూట్ చేసినది కాదు. అది ఎప్పటినుంచో ఉంది దానిని కన్‌సల్టు చేయకుండా ఏదీ చేయడానికి లేదు. మరి అడ్వయిజరీ బోర్డును కన్‌సల్ట్ చేయాలి.

It is binding on the Government as per 10 (I) of the Labour Act The Government should consult the Advisory Board.

శ్రీ ఎ. నరేంద్ర :— సభను తప్పుదోవను పట్టిస్తున్నారు మంత్రిగారు. అది సరియైనది కాదు. చట్టపరంగా కంట్రాక్టు లైసెన్సెస్ లేనటువంటి కంట్రాక్టర్స్ కింపెనీలలో కంట్రాక్టు లేబర్ మీ దృష్టికి రాకపోవడం శోచనీయం.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— అందరికీ అవకాశం లవకాశం అంటే ఎలా ; ఆందోళన అందరికి ఉంది. అందరికి అవకాశం అంటే అది అసంభవం, కాని పని.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1) :— హవుస్ కమిటీని వెయడానికి ఒప్పుకుంటారేమో చెప్పండి

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :— ఈ కాంట్రాక్ట్ లేబర్ కార్మికులయొక్క విషయం, ట్రేడ్ యూనియన్ హక్కులు, సమస్య కూడా ఇందులో ఉంది. కనుక ఉల్లంఘన ఒకవైపు జరుగుతూ ఉంది వేలాది. లక్షలాది మంది కార్మికులు అనేక పరిశ్రమలలో పనిచేసే వారికి అన్యాయం జరుగుతోంది. చట్టాలు ఉన్నప్పటికి వాటి ఉల్లంఘన అనేటటువంటిది జరుగుతోంది దానిని విచారణ చేయించడములో అసలు ప్రభుత్వం తటపటాయించవలసిన అవసరంలేదు. అందుకని హవుస్ కమిటీని పెట్టండి. ఇదివరకు చాలా కమిటీలు న్యాయం పరిశీలించి బయటికి తీసుకురాలేదు, తద్వారా కార్మికులు నష్టపడుతున్నారు. హవుస్ కమిటీని వేయించి దాని ద్వారా పరిశీలింపచేయడం సముచితమైన నిర్ణయంగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :— పూర్వం ఉన్నటువంటి కార్మికశాఖా మంత్రి శ్రీ ఇంద్రారెడ్డిగారు ఈ లేబర్ కంట్రాక్టు పద్ధతిని రద్దుచేసే విషయమై చట్టాన్ని సవరిస్తామని హామీ ఇచ్చిన విషయం ఈ మంత్రిగారి దృష్టిలో ఉన్నదా ? అయిదు సంవత్సరములు అంతకుపైబడి రెగ్యులర్ ఉత్పత్తితో పాల్గొంటూ పరిశ్రమలలో ఉన్న కంట్రాక్టు లేబర్ అందరిని పెర్మనెంట్ చేస్తామని వారు హామీ ఇచ్చారు. దానిని నిలబెట్టుకుంటారా ?

శ్రీ వి. శివారెడ్డి : గతంలో మంత్రిగారు హామీ ఇచ్చారు అన్నారు. అది ఇంతవరకు నా దృష్టికి రాలేదని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్ )

ఒక హామీ అంటూ ఇవ్వడం జరిగి ఉంటే ఏ మంత్రి ఇచ్చినా హామీ హామీగానే ఉంటుంది. ఆ హామీని అమలుపరిచేదానికి ప్రభుత్వానికి ఏ రకమైన ఇబ్బంది లేదు.

Mr. Speaker :— Anyway, I am going to appoint a House Committee in this respect

( Interruption )

I am going to appoint a House Committee on this point to enquire into the contract labour conditions.

శ్రీ వి. శివారెడ్డి :— ఎట్లా అధ్యక్షా, అడ్వయిజరీ బోర్డు ఉంది. అడ్వయిజరీ బోర్డు రికమెండ్ చేసిన చోటల్లా.
to that effect the G O also is issued

Mr. Speaker :— The Advisory Board has nothing to do The House is supreme and when an injustice is done, this House must be known about all these things.

అడ్వయిజరీ కమిటీ హవుస్ కన్నా పెద్దది కాదు.

One thing I way say that this House is always supreme and the House can go into every matter irrespective of the fact whether it is small or big.

Now, let us go to the next question. Since the two questions are important, they have taken so much time. On important questions, I am always giving time
తరువాత క్వశ్చన్‌కి టైము ఇవ్వలేదు అని కంప్లయింట్ చేయడం, ఎవరో లేవడం మంచిదికాదు. మీరు ఎప్పుడయితే ఒక క్వశ్చన్‌కి టైము ఎక్కువగా తీసుకుంటారో అప్పుడు వేరే క్వశ్చన్‌కి టైమ్ శాక్రిఫైస్ చేయాలి. రేపటి నుండి ఇంపార్టెంట్ క్వశ్చన్ అయితే దానికి సమయం ఇస్తాము కాని తరువాత ఎవరో లేవడం, మా క్వశ్చన్‌కి టైములేదు అనే నెపముతో ఏమీ చెప్పకూడదు. It will not be fair.

## ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి

73—

*9307—సర్వశ్రీ వై. శ్రీనివాసరెడ్డి, (ఎల్లారెడ్డి) వి. వెంకటేశ్వరరావు, (హనుమకొండ) యస్. విశ్వనాథ్ (బుగ్గారం) ఎ. కృష్ణమూర్తి (కామారెడ్డి) బి. పండరి (జుక్కల్) :— ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఎయిడ్స్ వ్యాధి వేశ్యా గృహముల ద్వారా వ్యాప్తి చెందుతున్న విషయం వాస్తవమేనా ,

(ఆ) అయినచో, దానిని నిర్మూలించడానికి తీసుకున్న చర్య లెవ్వి ;

(ఇ) వేశ్యా గృహాలకు లైసెన్సులు మంజూరుచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి (డాక్టర్ డి. వెంకటేశ్వరరావు) :—

(అ) (ఆ) ఎయిడ్స్ వ్యాధికి సంబంధించి, రిస్క్ గ్రూపులుగా గుర్తించిన గ్రూపులను ఎయిడ్స్ స్క్రీనింగు టెస్టులు నిర్వహించడం కోసం మన రాష్ట్రంలో హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజీలోను, విశాఖపట్టణంలోని ఆంధ్రా మెడికల్ కాలేజీలోను, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలోను మూడు పరిశీలనా కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

ఈ గ్రుపు లేవంటే :—

1) వృత్తి పరమైన రక్తదాతలు

2) వ్యభిచారులు

3) మాదక ద్రవ్యాలకు బానిసలైనవారు

4) స్వలింగ సంపర్కం గలవారు.

5) సుఖవ్యాధుల క్లినిక్‌లకు హాజరవుతున్న రోగులు

6) విదేశీ విద్యార్థులు

7) ఖైదీలు.

పై మూడు కేంద్రాలలో ఇంతవరకు జరిపిన పరీక్షలలో వ్యభిచార గృహాలకు సంబంధించిన ఏ వ్యక్తికి ఈ వ్యాధి సోకినట్లు వెల్లడికాలేదు. అయినప్పటికీ, స్క్రీనింగు టెస్టులు కొనసాగుతాయి. ఎప్పుడైనా

ఏదైనా అట్టి కేసు కనుగొన్నప్పుడు, దానిని వేరుగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఇ) లేదండి.

డా॥ వి. వెంకటేశ్వరరావు :— ఇప్పటివరకు మన రాష్ట్రములో కన్‌ఫర్మ్‌డ్ కేసెస్ ఎన్ని ఉన్నాయి ? డెత్స్ ఎన్ని అయినాయి ? ఈ డిసీజ్ వ్యభిచార గృహాలకు సంబంధించిన ఏ వ్యక్తికి సోకినట్లు వెల్లడి కాలేదని మంత్రిగారు అన్నారు. చాలా సంతోషం. కాకపోతే ఒక వదంతి ఉంది. ఇది ఫారెన్ నుంచి ముఖ్యంగా పాశ్చాత్య దేశాల నుంచి ఇంపోర్ట్ అవుతున్న డిసీజ్ అని. ఆ పక్షములో ఫారిన్‌నుంచి వచ్చేటటువంటి వారు ఎవరయితే ఉన్నారో వారికి క్వారెన్‌టైన్ లాంటిది ఏర్పాటు చేసి ఈ వ్యాధి గురించి తగు పరీక్షలు చేసిన తరువాత వెలా చేసే ప్రతిపాదనా ఉందా ? మన దగ్గర మూడు కేంద్రాలు ఏర్పాటు చేశామని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. కాకపోతే ఈ వ్యాధి లక్షణాల గురించి వైడ్ పబ్లిసిటీ ఇచ్చి ఇంకా కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా ?

డా॥ డి. వెంకటేశ్వరరావు :— దీనికి సంబంధించినటువంటి కొన్ని వివరాలు తెలియజేస్తాను. ప్రశ్న వ్యభిచార గృహాలకు సంబంధించి ఉన్న సందర్భాలలో అటువంటిది కనుగొనబడలేదు. అక్కడ సంపాదించినటువంటి పరీక్ష చేసినటువంటి సాంపిల్స్‌ను చూడడం జరిగింది. విదేశాల నుంచి వచ్చినటువంటి వారికి సంబంధించిన వివరాలు. ఇక్కడ మొత్తం 5 కేసులు కనుగొనబడినవి 1987 సెప్టెంబర్‌లో కెన్యా నుంచి ఉస్మానియా యూనివర్సిటీకి చదువుకోడానికి వచ్చినటువంటి ఒక విద్యార్థినికి, తరువాత ఈ సంవత్సరం సోమాలియా — ఆఫ్రికా కంట్రీ నుంచి వచ్చిన 4 విద్యార్థులకు ఇది ఇక్కడ కనుగొనడం జరిగింది. ఈ కెన్యా నుంచి
9-20 వచ్చిన విద్యార్థినిని డిపోర్ట్ చేయడం జరిగింది. అదే విధంగా సోమాలియా నుంచి వచ్చిన వారిలో ఇద్దరిని 12—7—1988 న డిపోర్టు చేయడం జరిగింది. మిగతా ఇద్దరిలో ఒకరిని పూనాకు పంపడం జరిగింది. రెండవ వారి ఆచూకీ దొరకకపోతే పోలీసులకు వివరాలిచ్చి, ఐడెంటిఫై చేసి, పంపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇతరచోట్ల కావాలని అడిగారు. గుంటూరు, కాకినాడ, వరంగల్, విజయవాడలో కూడా ఐ. సి. ఎం. ఆర్. ప్రాజెక్ట్ స్టడీక్రింద ఉన్న సెంటర్లు. అవి అక్కడకూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. పాజిటివ్ కేసులను ఎలీసా టెస్ట్ చేస్తారు, వెస్టర్న్ బ్లోర్ట్ టెస్ట్ చేయాల్సి ఉంటుంది కన్‌ఫర్మేషన్ కోసం. కనుక ఈ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

దాంతోపాటు పబ్లిక్ హెల్త్ యాక్ట్‌లో ఈ ఎయిడ్స్‌ని నోటిఫైబుల్ డిసీజ్‌గా ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి గత మార్చిలో వ్రాయడం జరిగింది

డా॥ వి. వెంకటేశ్వరరావు — క్వారంటైన్ గురించి అడిగాను. రాష్ట్ర పరిధిలో ఉందా, కేంద్రపరిధిలో ఉందా ?

డా॥ వి. వెంకటేశ్వరరావు :— సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉంది. అక్కడి నిబంధనల మేరకు ఒక సంవత్సరం పాటు నివసించడానికి వచ్చిన వారిని టెస్ట్ చేయడానికి సరైన అవకాశం లేని సందర్భంలో అప్పుడు గల నిబంధనల మేరకు నాలుగు కేసులను కనుగొనడం జరిగినదని కూడా మనవి చేస్తున్నాను.

డా॥ కె. వీరయ్య (వేమూరు) :— ఇది ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే జబ్బు అని మంత్రిగారు అంగీకరించారు. కేంద్రానికి సంబంధించిన సమస్య కంట్రోల్ చేసే విషయంలో నిర్దిష్టమైన సూచనలు రాష్ట్రానికి చేసిందా

డా॥ వి. వెంకటేశ్వరరావు :— ఇంతవరకు అటువంటివి చేయలేదు.

శ్రీ ఎస్. విశ్వనాథ్ .— గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తూ ఇంతవరకు జరిగిన పరీక్షలలో వ్యభిచార గృహాల నుంచి ఈ వ్యాధి వచ్చినట్లు వెల్లడి కాలేదని అన్నారు. అంటే వ్యభిచార గృహాలు ఉన్నట్లేనని వారు అంగీకరించినట్లే కదా ? వాటివల్ల లా అండ్ ఆర్డర్ సమస్య వస్తున్నది ఉదాహరణకు కొన్ని విషయాలు చెబుతాను

(ఇంటరప్షన్స్)

శ్రీమతి రాజనారమణి (విశాఖపట్నం-2) :— ప్రశ్నకు సంబంధంలేని ఇటువంటి విషయాలు సభలో రావడానికి వీలులేదు

శ్రీ ఎస్. విశ్వనాథ్ :— ప్రశ్నలో మూడవ విభాగం చూడండి. దాని పైనే నేషనల్ హైవే 7 - హైదరాబాదు నుండి నిజామాబాదు మధ్యలో రామాయంపేట బిట్‌నూరు ....

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి .— ఇతర దేశాల నుంచి వచ్చిన వారిని ఐదుగురిని గుర్తించాము, ముగ్గురిని పంపాము, ఇద్దరున్నారు అన్నారు. ఇక్కడ గల స్థాని

కులలో ఎవరికైనా ఈ వ్యాధి ఉందా ? వారి విషయంలో నివారణ చర్యలు ఏమి తీసుకున్నారు ? ఇంతకు ముందు ఫారినర్స్ అన్నారు. ఫారినర్స్ కానివారి విషయం అడుగుతున్నాను. మామూలుగా ఇతర దేశాల నుంచి వచ్చినవారు ఈ వ్యాధి లేదని సర్టిఫికేట్ తేవలసిన అవసరం ఉంది. ఎయిర్‌పోర్టులో చెక్ చేయవలసిన అవసరం ఉంది. కానీ మనవద్ద వారానికి రెండు, మూడు ఫ్లైట్స్‌లో దిగిన పర్టిక్యులర్ కంట్రీస్‌కు సంబంధించిన వారినుంచి ఈ రకమైన సర్టిఫికేటు కానీ వారిని చెక్‌చేసి లోపలకు ఎలవ్‌చేసే వ్యవస్థ లేదు. కనీసం ఇప్పుడయినా ఆ రకమైన వ్యవస్థ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— ఇది ఉత్పన్నం కాదు. ఎందుకంటే సెంట్రల్ గవర్నమెంటు పరిధిలో ఉంది. కనుక ఎయిర్ పోర్టులలో కానీ, పోర్టులలో కానీ ఎంట్రీ పాయింట్‌లోనే చెక్ చేయాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎంట్రీ పాయింట్ హైదరాబాదే. డైరెక్టుగా వారు ఇక్కడికే వస్తారు.

మిస్టర్ స్పీకర్ :— అయినా సరే. ఇమ్మిగ్రేషన్ డిపార్టుమెంట్ చూడాలి. వారు పర్మిట్ చేయకపోతే వారు హైదరాబాదు సిటీలో ల్యాండ్ కాలేరు. అప్టు సిటీ రావచ్చు అంతే.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మన సిటీకి సంబంధించిన పోలీసువారే ఇవి చూస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ డిపార్టుమెంట్, ఎంట్రీ డిపార్టుమెంట్ రెండూ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ :— రాష్ట్రప్రభుత్వం పిక్చర్‌లోకి రాదు. ఫారినర్స్ ఎంట్రీ విషయంలో మనకు సంబంధం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కనీసం ప్రపోజ్ చేయవచ్చు కదా? ఇక్కడ ఆ రకమైన వ్యవస్థలేదు కావాలని ప్రపోజ్ చేయవచ్చును కదా ? వచ్చినవారు, ఎక్కడున్నారో పట్టుకోడానికి పోలీసుకు చెప్పామన్నారు. ఎప్పుడు పట్టుకుంటారు ? కనుక అసలు రాకుండాచేస్తే సరిపోతుంది కదా ?

మిస్టర్ స్పీకర్ :— ఇది లిమిటెడ్ క్వశ్చన్. ఇక్కడ క్వశ్చన్ ఉన్నంత వరకే పరిమితంకండి. ఈ ప్రశ్నకు ఎక్కువ సమయం అవసరంలేదు.

వారి ప్రతిభను గుర్తించి సత్కరిస్తారా? పాటియాలలో ఉన్నటువంటి శిక్షణా కేంద్రాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఏర్పాటు చేస్తారా? ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిన దానికి ప్రత్యామ్నాయంగా మరొకటి చేయడం అనవాయితీ ఉంది. సెంట్రల్ గవర్నమెంటు వారు అర్జున్ అవార్డుని ఇస్తున్నారు ఇక్కడ ఏకలవ్య అవార్డును మన క్రీడాకారులకు ఇచ్చే ప్రతిపాదన ఉన్నదా?

శ్రీ జె. ఆర్ పుష్పరాజు :— మేజర్ కె ఎస్. రావు గారు వరల్డ్ ఎక్స్పిడిషన్‌లో పాల్గొన్నారు. మన రాష్ట్రానికి సంబంధించినవారు. వారికి ఉగాది నాడు రు. 25,000 లు ఇచ్చి సత్కరించడం జరిగింది. పాటియాలలో మాదిరిగా ఎన్ ఎస్. ఐ స్పోర్ట్స్ ఈ రాష్ట్రంలో స్టేట్ కోచింగ్ సెంటర్ పెట్టాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

శ్రీ జె. సి దివాకరరెడ్డి :— క్యాష్ ఇచ్చారా? చెక్ ఇచ్చారా? సునీల్ గవాస్కర్‌కు చెక్ ఇస్తే క్యాష్ రాలేదట.

శ్రీ జె. ఆర్ పుష్పరాజు :— కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు చెల్లవేమో కానీ మన రాష్ట్రం వారిచ్చినవి చెల్లుతాయి.

## పోలవరం ద్వీపాన్ని పర్యటనా కేంద్రంగా అభివృద్ధి చేయుట

76—

*9734— సర్వశ్రీ సిహెచ్. రాజేశ్వరరావు, (సిరిసిల్ల) మహమ్మద్ రజబ్ అలీ, జి. వెంకటేశ్వరరావు, (వినుకొండ) యు. నారాయణరావు, (మునుగోడు) జి. మల్లేష్, సి. విఠల్ రెడ్డి (నరాసపూర్) :— వెనుకబడిన తరగతుల సంక్షేమం పర్యటన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) తూర్పుగోదావరి జిల్లా, పోలవరం మండలంలోని పోలవరం ద్వీపాన్ని పర్యటనా కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా :

(ఆ) అది ఎప్పటికి కార్య రూపము దాల్చు అవకాశం వున్నది ?

పర్యాటక శాఖా మంత్రి (శ్రీ అల్లాడి పి. రాజకుమార్) :—

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— దాని విషయంలో సర్వే జరిగింది, ఫీజిబిలిటీ ఉంది అన్నారని తెలిసింది ఎందుకు డ్రాప్ చేసుకున్నారు ?

డాక్టర్ అల్లాడి పి రాజకుమార్ .— అటువంటి సర్వే ఏదీ జరగలేదని మనవి చేస్తున్నాను.

## పాల్వంచలో సీతారాముల దేవాలయానికి భూమి కేటాయింపు

77 —

*1353—బి. - సర్వశ్రీ సిహెచ్ విద్యాసాగర్‌రావు, వి. జైపాల్, (పరకాల్) ఎ. నరేంద్ర :— దేవాదాయ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా . .

(అ) ఖమ్మం జిల్లా, కొత్తగూడెం తాలూకా, పాల్వంచ గ్రామంలో సీతారాముల దేవాలయాన్ని నిర్మించు నిమిత్తం పాల్వంచ నగర అభివృద్ధి కమిటీ టి. పి. /2/ 45 లో 8 వేల చదరపు అడుగుల భూమిని కేటాయించిన విషయం వాస్తవమేనా ,

(ఆ) సదరు భూమియొక్క అనధీకృత కబ్జాదారులపై తాశీల్దారు ప్రారంభించిన తొలగింపు కార్యవ్యవహారాలను ప్రభుత్వము నిలుపుదల చేసిన విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) అయినచో, ఆక్రమణదారులను తొలగించుటకు, దేవాలయానికి భూమిని తిరిగి అప్పగించుటకు ప్రభుత్వం తీసికొన్న చర్యఏమి ;

(ఈ) లేనిచో, అందుకుగల కారణము లేవి ?

దేవాదాయ శాఖామంత్రి (శ్రీ ఎస్. సత్యన్నారాయణ) :—

(అ) అవునండి.

(అ) అవసరంలేదు.

(ఇ) 20-3-1984 తేదీగల మెమో నెం. 682/ఎల్ 2/84-2 ప్రభుత్వ రెవిన్యూశాఖజారీచేసిన స్టే ఉత్తరువులను, 3-8-1987తేదీగల మెమో నెం 682/ఎల్ 2/84 లో రెవిన్యూశాఖ రద్దు చేసింది. ఆక్రమణ దారులను భూమి నుండి ఖాళీ చేయించి, ఆ స్థలం చుట్టూ ప్రహరీగోడను కట్టించి, దేవాలయానికి, పార్కుకు తగినంత భూమిని ఏర్పాటు చేయ వలసిందిగా ఖమ్మం కలెక్టరును కోరడం జరిగింది.

పై దేవాలయ భూములనుండి ఆక్రమణదారులను ఖాళీ చేయించే వరకు చర్యను కొనసాగించవలసిందిగా పాల్వంచ రెవిన్యూ డివిజనల్ అధికారిని ఆదేశిస్తూ ఖమ్మం కలెక్టరు ఉత్తరువులు జారీ చేశారు. ఈ విషయంలో పాల్వంచ రెవిన్యూ డివిజన్‌ల అధికారిని దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు కలుసుకొని తగు చర్య తీసుకుంటున్నారు.

(ఈ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఈ పాల్వంచ గ్రామంలో ఒక దేవాలయం నిర్మాణం కోసం ఆ కమిటీ వారు భూమిని ఇచ్చినప్పటికి ఆ దేవాలయము కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. మూడు సంవత్సరాలు రెవిన్యూ శాఖ స్టే వల్ల ఆగిపోయింది. ఇప్పుడు ఆ స్టే వెకేట్ అయి సంవత్సరం అయిపోయింది. ఇప్పటికి కూడా చర్య తీసుకుంటున్నాము అంటున్నారు. దేవాదాయ శాఖ వారు ఈ దేవాలయం నిర్మాణాన్ని దేవుడి మీదనే వదలిపెట్టినట్లు కనబడుతోంది. ఏమి చర్యలు తీసుకుంటున్నారు? గృహనిర్మాణ శాఖ మంత్రిగారికి కూడా దీనితో సంబంధం ఉంది. నిమిషానికి ఒక ఇల్లు కడతాము అంటున్న గృహనిర్మాణ శాఖ వారు కాంపౌండు కట్టడానికి కూడా చర్యలు తీసుకోవడం లేదు. దానిని కట్టడానికి వారు ఎలాంటి చర్యలు తీసుకోబో తున్నారు ?

శ్రీ ఎన్. సత్యన్నారాయణ :— స్టే రద్దుచేసిన తరువాత ఆర్. డి. ఓ. గారికి కలెక్టరు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆర్. డి ఓ. గారు వారిని తొలగించి సమయంలో వారు హైకోర్టుకి వెళ్ళి స్టే తీసుకువచ్చారు. రిట్‌లో ఉన్న వారిని వెకేట్ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ స్టే వెకెట్ కాగానే వారిని తొలగించి తదుపరి చర్య తీసుకుంటారు.

## రహదార్ల గుర్తింపు

78—

* 9167 — సర్వశ్రీ బి. పండరి, కె. చిన్నినాయుడు (పాడేరు) సిహెచ్. జోగారావు (ఎల్లవరం) :— రోడ్లు, భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) 360 కి. మీ. నిడివిగల 14 రహదార్లను జాతీయ రహదార్లుగా గుర్తించమన్న రాష్ట్ర ప్రభుత్వపు అభ్యర్థనను భారత ప్రభుత్వం నిరాకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) వాహనాల పన్నుల రూపంలో భారత ప్రభుత్వం వసూలుచేసిన 6000 కోట్ల రూపాయలలో మన రాష్ట్రంలోని జాతీయ రహదార్లకు కేవలం 160 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) వాహనాల పన్నుల ద్వారా రాష్ట్రం వసూలు చేసే 140 కోట్ల రూపాయలలో కేవలం 70 కోట్ల రూ. మాత్రం రహదార్లు, వంతెనలకు ఖర్చు చేయుచున్న విషయం వాస్తవమేనా?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—

(అ) ప్రశ్న స్పష్టంగా లేదు. అయినప్పటికిని ఈ విషయం, రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారుల స్థాయికి పెంచడానికి సంబంధించి. అయినట్లయితే, ఈ క్రింది సమాచారాన్ని సమర్పించడమయినది. రాష్ట్రంలో 3222 కి. మీ. పొడవుగల 10 రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారుల స్థాయికి పెంచే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ప్రతిపాదనను ఆమోదించలేదు.

(ఆ) ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది. సమాచారం ఏమి లభ్యం కాలేదు.

(ఇ) [illegible] నిమిత్తం నిర్దిష్టముగా ప్రత్యేకంగా కేటాయించలేదు. అయితే ఇతర రాష్ట్ర రహదారులు, వంతెనల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 1987 —88 సంవత్సరంలో ప్రణాళికేతర వ్యయం క్రింద రూ. 51.11 కోట్లు, ప్రణాళిక వ్యయం క్రింద రూ. 20 కోట్లను కేటాయించింది.

శ్రీ కె చిట్టినాయుడు :— మా గిరిజన ప్రాంతం అయిన రోడ్డు - పాడేరు నుండి జయపూర్, విశాఖపట్టణం నుంచి పాడేరు మీదుగా చిత్రకొండ వెళ్ళే రోడ్డు హైవే. దీనిని నేషనల్ హైవేలో చేర్చేరా ?

శ్రీ కె. జానారెడ్డి :— పది రోడ్లను జాతీయ రహదారులలో చేర్చవలసిన విషయంలో కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు పంపాము; ఆమోదం లేదు అని చెప్పాను. వారు చెప్పిన కాకినాడ - జగదల్పూర్ వయా రాజమండ్రి, భద్రాచలం మరియు వెంకటాపురం మీదుగా 360 కి. మీ రోడ్డును ఒకటి తీసుకోవలసిందిగా ప్రతిపాదనలు రాష్ట్రం నుంచి కేంద్రానికి పంపడం జరిగింది. కాని ఇంతవరకు ఆమోదం లేదు.

## సింగూర్ ప్రాజెక్టు క్రింద కల్లపల్లి గ్రామానికి నష్టపరిహారం

79—

*9360 - ఎ - సర్వశ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్), పి. జనార్ధన రెడ్డి, ఎ. ధర్మారావు (దుగ్గిరాల), పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) సింగూర్ ప్రాజెక్టు క్రింద కల్లపల్లి గ్రామానికి నష్టపరిహారపు అవార్డును 1986 లో యిచ్చిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, మొత్తం గ్రామంలోని యిళ్ళకు నష్టపరిహారం చెల్లించబడిందా ;

(ఇ) 50 హరిజన యిళ్ళను నష్టపరిహారం నుండి మినహాయించిన విషయం కూడా వాస్తవమేనా ,

(ఈ) అయినచో, అందుకు గల కారణము లేవి ?

పెద్దతరహా, మధ్యతరహా, సాగునీటిశాఖామంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి):—

(అ) అవునండీ.

(ఆ), (ఇ) అన్ని కులాలకు చెందిన 50 ఇండ్లకు తప్ప గ్రామంలోని మిగిలిన వారందరికి నష్టపరిహారం చెల్లింపడం జరిగింది.

(ఈ) భూసేకరణ అధికారి 50 ఇండ్లను తాను జారీచేసిన అవార్డులో చేర్చలేదు అది భూసేకరణ అధికారి ఉచ్చితంగా చేసిన పొరపాటే

శ్రీ ఎం బాగారెడ్డి (జహీరాబాదు) — ఇప్పుడు ఈ సింగూరు ప్రాజెక్టులో మునిగేటువంటి గ్రామాలలో ఒక్క గ్రామమే కాకుండా మిగతా గ్రామాలలో కూడా గుడిసెలు ఎక్కడైతే ఉన్నాయో, హరిజనుల పక్కా ఇళ్లు ఎక్కడైతే ఇన్ స్పెక్షను కాలేదో అక్కడ కాంపెన్సేషన్ చెల్లించాలా వద్దా అని డిప్యూటీ కలెక్టరు గారు గవర్నమెంటుకి ఒక లెటరు వ్రాశారు అని తెలిసింది. అధ్యక్షా, మరి నాకు అవకాశం దొరుకుతుందో లేదో ఒక రెండు మూడు విషయాలు ఇప్పుడే అడుగుతాను 521 మీటర్ల వరకు నీళ్ళు ఈ సంవత్సరం నిండుతున్నాయి ఆ గ్రామాలకు కాంపెన్సేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది కాని కాంపెన్సేషన్ ఇచ్చే ఆఫీసర్స్ ఆ 521 మీటర్లు వదిలిపెట్టి ఆ గ్రామాన్ని వదిలిపేసి 521 మీటర్లపైన ఉన్న గ్రామం కాకిజన్నవాడకి కాంపెన్సేషన్ చెల్లింపడం జరిగింది. మరి మునిగిపోయే గ్రామాలలో పిమార్ గాని, దౌలతాబాదు గాని, కొంపాడు గాని ఇంకా చిల్లా పల్లి అటువంటి ఎన్నో గ్రామాలు వదిలపేసి, ఏవైతే మునిగిపోయాయో అవి వదిలపేసి మునగని గ్రామానికి కాంపెన్సేషన్ చెల్లింపడం జరిగింది. దీనికి కారణాలు ఏమిటి ? మూడవ ప్రశ్న ప్రభుత్వం ఒక జి. ఓ. ఇష్యూ చేసిందట. గౌటాన్ లో ఎవరైతే పక్కా ఇళ్లు కట్టుకోలేదో. వారి స్థలాలు ఏవైతే ఉన్నాయో దానికికూడా కాంపెన్సేషన్ ఇవ్వలేదు. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమి టంటే మన ప్రభుత్వం 27-12-1988 నాడు ఒక జి. ఓ. ఇష్యూ చేసింది. ఆ జి. ఓ. లోని పేరా 4 ప్రకారంగా అక్కడ ఎవరైతే మునిగి పోతున్నారో ఎవరి ఇన్ కం అయితే 6000 కి తక్కువ ఉన్నదో సంవత్సరానికి వాళ్ళందరికి భూమి ఎక్వైయరచేసి రీహేబిలిటేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం జి. ఓ. ఇచ్చిందిగాని అది ఇంప్లిమెంటు కావటంలేదు. ఇంకొకటి ఏమిటంటే సింగూరు ప్రాజెక్టు కంప్లీటు కావస్తోంది. కాని ఇంతవరకు క్లియరెన్సు రాలేదు. క్లియరెన్సు ఎందుకు రాలేదు అంటే ఈ రిహేబిలి

టేషన్ స్టేటు గవర్నమెంటు చేసింది ఇందులో మునిగిపోయే మొత్తం 24 గ్రామాలు కంప్లీటుగా మునిగిపోతున్నాయి, 12 గ్రామాలు పార్షియల్‌గా మునిగిపోతున్నాయి. దానికి రిహాబిలిటేషన్ ప్రోగ్రాము తీసుకోలేదు కాబట్టే క్లియరెన్సు ఇవ్వలేము అని నాకు, ఒక లెటరు కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తే రిప్లయికూడా రావడం జరిగింది. అధ్యక్షా, చాల సంతోషం అయినటువంటి విషయం ఏమిటంటే ముఖ్యమంత్రిగారు ఈ శాసన సభలో మాట్లాడినప్పుడు పులిచింతల ప్రాజెక్టు కడితే దానికి రిహాబిలిటేషన్ కంప్లీటుగా స్టేటు గవర్నమెంటు చేస్తుంది అని చెప్పారు. మరి ఆ ఫెసిలిటీ నిర్వాసితులకు ఎందుకు చెందకూడదు. ఈ హైదరాబాదు సిటీకి వాటర్ సప్లయి కొరకు ఆ ప్రాజెక్టు కట్టబడింది. అక్కడ ఉన్నటువంటి ఫెర్టయిల్ లాండు మునిగిపోతే రిహాబిలిటేషన్ ప్రోగ్రాము ముఖ్యమంత్రి ఇక్కడ ఒక విధంగా అక్కడ ఒక విధంగా కాకుండా రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కట్టినా కూడా అన్నిటికి వర్తించేటువంటి రూల్సు ఏమైనా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అధ్యక్షా, జాయింటు సెక్రటరీగారు స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేసినప్పుడు రు. 50 స్ట్రక్చర్సుకి నష్టపరిహారం చెల్లించాలి అని వారి రిపోర్టులో తెల్పడం జరిగింది. తరువాత ఒకసారి ఏ. డి. అండ్ డి. నోటిఫికేషను ఇచ్చిన తరువాత ఇన్‌క్వైరీ చేయడానికి పవర్సు లేవు కాబట్టి ఎస్ యాక్టు ఆఫ్ గ్రేస్ దానిని కమీషనర్, లాండు రెవిన్యూవారికి రిపోర్టు అందజేసి వారు రికమెండేషన్ చేస్తే చెల్లించడం జరుగుతుంది నష్టపరిహారం క్రింద అని చెప్పడం జరిగింది. పి. ఎల్. ఆర్. రిపోర్టుకోసం వెయిట్ చేస్తూ ఉన్నాము. మిగతా గ్రామాలు, వారు చెప్పినట్టు ఏదైనా ఒమిషన్స్ ఉంటే కమీషనర్ లాండు రెవిన్యూ రిపోర్టు ఇస్తే మాకు చెల్లించడానికి ఏమీ అభ్యంతరం లేదు. తప్పనిసరిగా ఎడిషనల్ ఎస్టిమేట్సు ఏమైనా ఉంటే కొన్ని గ్రామాలు ఒమిట్ చేయబడినవి ఏమైనా తెల్పితే దానికికూడా చెల్లించడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఆ తరువాత గౌటాన్ గురించి చెప్పారు. గౌటాన్ అంటే నేను అర్థము చేసుకున్నది గ్రామ కంఠం అని. గ్రామకంఠం అంటే అది గవర్నమెంటు లాండు. గ్రామ కంఠంలో ఉన్నదానికి నష్టపరిహారము చెల్లించడం జరగదు. అందుకోసం గౌటాన్‌లో ఉన్నదానికి నష్టపరిహారం చెల్లించబడదు. ఈ కేసు మాత్రం ఇట్లా జరిగింది. మొదట లాండు ఎక్విజిషన్ ఆఫీసర్ అది గ్రామ కంఠంలో ఉంది అని ఒమిట్ చేసినారు పొరబాటున. కాని అవి గ్రామ కంఠంలో లేవు. అది తరువాత రుజువు అయింది. కాబట్టి దీనికి ఎక్స్‌గ్రేషియా పే చేయాలి కాబట్టి దీనిని ఇవ్వడానికి ఒప్పుకున్నాము. వారు రిహాబిలిటేషన్ గురించి అడిగారు. జి. వో. నెం. 59 ప్రకారం ఎక్కడయితే నిర్వాసితులందరు కలిపి ఒకచోట

ఏర్పాటు చేస్తుంటారో అక్కడ వారికి రోడ్డు సౌకర్యాలు, స్కూల్ సౌకర్యాలు మిగతా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తుంది. అక్కడ వున్నవారు వదిలి
1-50 వెళ్ళలేదు. అక్కడే వ్యవసాయం చేసుకుంటున్నారు. వారి ఇంటరెస్ట్ అక్కడే వుంది వారు వెళ్ళి ఇంకెక్కడయినా సెటిల్ అయితే ప్రభుత్వ జి. వో., పాలసీ ప్రకారం వారికి రిహాబిలిటేషన్ సౌకర్యం కలుగజేస్తాం. ఇలిచింతలలో ఒక పాలసీ ఇక్కడ ఒక పాలసీ ప్రభుత్వం అవలంబించలేదు. అన్నిచోట్లా ప్రభుత్వం ఒకే పాలసీ అవలంబిస్తుంది. మొత్తం 34 వేల ఎకరాలు వేయవలసివుంటే 23 వేల వరకూ వేయడం జరిగింది. ఇది సి. ఎల్. ఆర్. గారు చూస్తున్నారు కాబట్టి ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్, రెవిన్యూ డిపార్ట్‌మెంటువారు కాబట్టి వారినుండి పర్టిక్యులర్స్ సేకరించి వీరికి సంతృప్తికరమైన న్యాయం కలుగజేయటానికి ప్రయత్నం చేస్తాము

శ్రీ ఎమ్. బాగారెడ్డి .— ఈ ప్రశ్నకు సమాధానం రెవిన్యూ మంత్రిగారు ఇస్తే బాగుండేది వారు కమీషనర్‌గారి దగ్గరకు వెళ్ళి పరిశీలన చేయించి, రిపోర్టు వ్రాయిస్తే మేము ఇస్తాము అనే పద్ధతి కాకుండా ఇది శాసనసభ నోటీసుకు వచ్చింది కాబట్టి వారే తగిన చర్యలు తీసుకోవాలి. ఈ సంవత్సరం కొన్ని గ్రామాలు మునిగి పోతాయి. వారు గ్రామాలు వదలి వెళ్ళిపోవాలి. వారే ఏదో చేసుకుంటారు అని అనుకుంటే అది పొరపాటు. వారు సైట్ సెలెక్ట్ చేసుకున్నారు. వారికి కాంపన్సేషన్ పే చేయాలి ఇప్పుడు ప్రభుత్వ నోటీసుకు వచ్చింది కాబట్టి ఇటువంటి ఆర్డర్స్ ప్రభుత్వం ఇష్యూ చేస్తే బాగుంటుంది.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో బూటకపు ఎన్. ఎమ్. ఆర్. ధృవపత్రములను పొందుట

.80—

*9535—సర్వశ్రీ ఎస్. వేణుగోపాలచారి, (నిర్మల్) ఎస్. సత్యనారాయణ (సికిందరాబాద్ కంటోన్మెంటు) కె. సత్యనారాయణ, (ఇబ్రహీంపట్నం) కె. హరి శ్వరరెడ్డి, (వర్గి) ఎ. చంద్రశేఖర్, (వికరబాద్) పి. సుబ్బయ్య, (పలమనేరు) కె. ఎర్రన్నాయుడు .— పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారుల కుమ్మక్కుతో మరియు కార్మిక సంస్థల అనుకూల సహకారంతో దాదాపు 100 మంది యన్.ఎమ్.ఆర్.

లుగా ఐదు సంవత్సరాలపైన సర్వీసు నిర్వర్తించినట్లుగా బూటకపు ధృవపత్రములను పొంది, న్యాయస్థానాలలో దావాలు దాఖలు చేసి శాశ్వత పదవులను సంపాదించిన విషయం వాస్తవమేనా ,

(ఆ) అట్టి కేసులు అనేకం న్యాయస్థానాలలో యింకనూ అపరిష్కృతంగా నున్నవా ,

(ఇ) అయినచో, ఈ విషయంలో విచారణ జరిపేటకు ప్రభుత్వం యోచిస్తుందా, తప్పుచేసినట్టి అధికారులనందరిని శిక్షిస్తుందా ?

పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి పారుదలశాఖ మంత్రి

(శ్రీ కె. కృష్ణమూర్తి) :—

(అ) 148 మందిని ఎన్. యం. ఆర్. వర్కర్లను వర్కు- ఛార్జ్‌డ్ సిబ్బందిగా మార్చడం జరిగింది. వారిలో కొంతమందిని తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా నియమించారన్న ఆరోపణ, దర్యాప్తులో ఉంది.

(ఆ) అవునండి.

(ఇ) అవునండి

డాక్టర్ ఎస్. వేణుగోపాలచారి :— దర్యాప్తుకు ఎప్పుడు ఆదేశించారు ? ఎప్పట్లో విచారణ పూర్తి అవుతుంది.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— దర్యాప్తు ఆరు నెలల్లో ముగించి తగిన చర్య తీసుకుంటాము.

1-8-88 వ తేదీన వాయిదా వేయబడినది.

## అమలాపురం సబ్ - డివిజనులోని పనుల విభజన

60—

*6654 — సర్వశ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) పి. హెచ్. విద్యాసాగర్ రావు, ఆర్. ఎస్. వాసిరెడ్డి, (రామాయంపేట) వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి, (పులి

పెంమ.) డి కె. సమరసింహారెడ్డి, జె చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి) :— పెద్ద తరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ఎయదేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) 1984, ఏప్రిల్ కాలంలో అమలాపురం డివిజనులోని ఐనాపురం విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు కుమ్మక్కయి 40 పనులను చిన్న పనులుగా విభజించి నామినేషన్ ప్రాతిపదికపై వాటి నిర్వహణను తమ పరిధిలోకి తెచ్చుకొన్నారని లోకాయుక్త నిర్ధారించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయినచో, దానిపై తీసికొన్న చర్య ఏమి ?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :— (అ) అవును

(ఆ) దీనికి సంబంధించిన అధికారులు మగ్గురను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్స్‌ను సస్పెన్షన్‌లో వుంచడం జరిగింది ఫైనల్ ఆర్డర్స్ త్వరలో ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— గతంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రామారావును వరంగల్‌లో 40 వేల రూపాయల వర్క్‌ను 20 వేల రూపాయల వర్క్‌లు రెండుగా డివైడ్ చేసినప్పుడు ఆ విషయాన్ని శాసనసభ ముందుకు తీసుకువచ్చినప్పుడు, అయనను సస్పెండ్ చేసి సంవత్సరం కాకముందే రిఇన్‌స్టేట్ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కూడా ఇలాగే డివైడ్ చేస్తూ టెండర్స్ పిలువకుండా నామినేషన్ పద్ధతి మీద చేయడం జరుగుతున్నది. ఇటువంటివి ఇంకా ఏమైనా మంత్రిగారి దృష్టికి వచ్చాయా ? వరంగల్‌లో రామారావుగారిని రిఇన్‌స్టేట్ చేయటానికి కారణం ఏమిటి ? ఇలాగే శ్రీకాకుళంలో వున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శేషారావుగారిపై లక్షల డబ్బు తిన్నాడని ఎలిగేషన్స్ వస్తే ఆయనను రెగ్యులర్ డివిజన్ నుండి సెంట్రల్ డివిజన్ ధవళేశ్వరంకు మార్చారు. వర్క్స్ చేయకుండా బిల్స్ పే చేసి డబ్బు తిన్న కేసులు అనేకం వుంటున్నాయి. ఇలా చేసిన అధికారులను కేవలం సస్పెండ్ చేయకుండా టెర్మినేషన్ యాక్షన్ తీసుకుంటారా ? వారినుండి రికవరి చేసే చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— 40 వర్క్స్ క్రింద సబ్ డివైడ్ చేసి ఇ.ఇ నామినేషన్ పద్ధతి మీద చేసిన మాట వాస్తవమే. కాని పేమెంట్ జరగలేదు, తరు

వాత ఈ విషయం బయటకు రాగానే లోకాయుక్త చేత దర్యాప్తు చేయిస్తే వారు మాకు రిపోర్టు పంపడం జరిగింది దాని ప్రకారం ముగ్గురు సంబంధించిన అధికారులను సస్పెన్షన్‌లో వుంచడం జరిగింది. తరువాత లోకాయుక్త తన ఫైనల్ రిపోర్టులో ఇ. ఇ. ని రిపర్ట్ చేయాలి డెప్యూటీ ఇ. ఇ. ఎ. ఇ. ల విషయంలో మాకు అధికారం లేదు. కనుక సెపరేట్‌గా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. దానిపై కన్సర్న్డ్ అధికారులకు ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇవ్వకుండా చేయవచ్చునో లేదో అని లా డిపార్టుమెంటును కన్సల్ట్ చేయగా వారు ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇవ్వాలని చెప్పినప్పుడు ఆ అధికారులకు షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. వారి నుండి ఎక్స్‌ప్లనేషన్ వచ్చి ఫైల్ సర్క్యులేషన్‌లో వుంది. అది పూర్తి అయిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది ఇటువంటి కేసులు ఏవి మా దృష్టికి వచ్చినా చర్య తీసుకుంటాము

శ్రీ సిహెచ్, విద్యాసాగరరావు .— అధికారులు తప్పుచేశారనే అభిప్రాయానికి లోకాయుక్త వచ్చినప్పుడు ప్రభుత్వం ఎందుకు లా డిపార్టుమెంటు సలహా తీసుకున్నది ? 'బేసికల్లీ ది మేటర్ యీజ్ అండర్ కన్సిడరేషన్' అన్నారు. ఎప్పుడు వారిని సస్పెండు చేశారు ? ఎప్పుడు వారిమీద పూర్తిచర్య తీసుకుంటారు ? రెండవది, రాష్ట్రము మొత్తంమీద కేవలం లాభాలు పొందాలని, డబ్బు కాజేయాలనే దృష్టితో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి ఈ నామినేషను పద్ధతులు అవి చేస్తున్నారు. దానివల్ల పనులు సక్రమంగా జరగడం లేదు, నాణ్యత లోపించి ఉంటుంది అందుకని నామినేషను పద్ధతి రద్దు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి .— 3 4-1988 వ తేదీన వారి ముగ్గురిని సస్పెన్షన్‌లో ఉంచారు ఇప్పటివరకు సస్పెన్షన్‌లోనే వున్నారు నామినేషను పద్ధతిని ఉపసంహరించుకోవాలనే విషయం - అత్యవసర పరిస్థితులలో నామినేషను పద్ధతిపైన యివ్వడానికి ప్రభుత్వము కొన్ని అధికారాలను కొంత మందికి యివ్వడం జరిగింది. వీలైనంతవరకూ చట్టబద్ధంగా నామినేషన్సు యివ్వడం జరుగుతుంది. ఎక్కడైనా కేసులు జరిగితే వెంటనే తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. లోకాయుక్త ఒకసారి జడ్జిమెంటు యిచ్చిన తరువాత ఎందుకు లీగల్ డిపార్టుమెంటుకు రెఫర్ చేశారని అడిగారు. లోకాయుక్త రికమండేషన్ ఏమంటే — ఎక్జిక్యూటివ్ యింజనీరును క్రింది పొజిషన్‌కు రివర్టు చేయమని చెప్పడం జరిగింది - దానిమీద సంబంధిత

అధికారియొక్క క్లారిఫికేషను లేకుండా వెంటనే రివర్టు చేయడం బాగుండదేమో అని లీగల్ ఒపీనియన్ అడగడం జరిగింది.xxx

Sri D K Samarasimha Reddy — He need not and should not explain about Lokayukta

మిస్టర్ స్పీకర్ :— సభవారు లోకాయుక్తను క్వశ్చన్ చేయడం లేదు. You do not go into that.

(Interruption)

Sri K E Krishna Murthy — I am explaining about the advocacy of the Executive Engineer
ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఏమి చెప్పారంటే — ఎస్. ఇ. గారు యింటరెస్టు తీసుకొని ఆపారని - వారు ఎప్పుడు ఎస్ ఇ గారు చార్జి తీసుకోలేదు, వారు ట్రాన్స్ఫర్ అయిన తరువాత ఎస్, ఇ. గారు చార్జి తీసుకున్నారు.

మిస్టరు స్పీకరు :— నేచురల్ జస్టిస్ ప్రకారము అపర్చునిటీ మస్ట్ బి గివెన్ అనేది కరెక్ట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఒక వ్యక్తిని సస్పెండు చేసి రెండు సంవత్సరాలు అయింది. ఆరు నెలల్లో రివోక్ చేయకపోతే — he should be paid his salary, without any conditions If that is the position, why should they refer the matter to the Law Department ? For each and every case, if they refer to Law Depatment, what is that we are going to achieve ?

(Interruption)

Sri D K Samarasimha Reddy — You please see the question, Sir. The question is clear మంత్రిగారు చెప్పడముతో కేసు కాంప్లికేట్ అయింది. Certain Engineers have committed corrupt practices A representation was made to Lokayuktha and he has been constituted under a specific Act He has codnucted the Enquiry. It is a Judicial Enquiry. జరిగినతరువాత మంత్రిగారు లోకాయుక్త తొందరపడ్డారుఅంటే

---

xxx Expunged as ordered by the Chair.

what is that ? Is the Minister is sitting on appeal over Loka Yuktha ?

Sri K. E Krishna Murthy — I do not mean that If anybody felt like that, I will withdraw my statement

(Interruption)

Mr Speaker — Yes It is deleted

(Interruption)

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి .— ఇ. ఇ. గారి ఎడ్వైజెపి మాత్రము చెప్పాము.

శ్రీ జె. చిత్తరంజన్‌దాసు :— చిన్న చిన్న పనులుగా విభజించి నామినేషను పైన యిచ్చే పద్ధతి రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్నది. నామినేషన్స్ లీగల్‌గా యిస్తామన్నారు. ఏ విధంగా లీగల్‌గా యిస్తున్నారు ? లేబరు కాంట్రాక్టర్సుకు యిస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఎగ్జిక్యూటివ్ యింజనీర్ ఒక సర్టన్ లిమిట్ వరకు నామినేషన్‌పైన యివ్వవచ్చునని యీరోజు వరకు వుంది. ఎస్. ఇ. కి యింతవరకు ఇవ్వవచ్చునని వుంది. ఇక్కడ మాలపైడ్ యింటెన్షన్ ఏమంటే లక్ష పదివేల వర్కును డివైడ్ చేశారు

## స్వల్పవ్యవధి ప్రశ్న — వా|గ్రూప సమాధానములు

## నాగార్జునసాగర్‌లో అణువిద్యుత్ కేంద్రం

80 — ఎ

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 10072 శ్రీ కె. ఆదెన్న, శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం), శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు, శ్రీ ఆర్, రవీంద్రనాధ్ రెడ్డి (ఆలంపూర్), శ్రీ వి. శ్రీరాములు, శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి.

గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;—

(అ) నాగార్జునసాగరు దగ్గర భారత ప్రభుత్వం అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ) అక్కడి ప్రజలు దీనికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మాట వాస్తవమేనా?

(ఇ) అయితే దానికి గల కారణాలేమిటి?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎస్. రాజిరెడ్డి) :—

(అ) అవునండి.

(ఆ) నాగార్జునసాగరు వద్ద అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పటం గురించి ఒక వర్గం ప్రజలు ఆందోళన చేస్తున్నారు. నాగార్జునసాగరు వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికి ఒక వర్గం ప్రజలు మద్దతు కూడా ఇస్తున్నాయి.

(ఇ) రాబోయే దుష్పరిణామాలు ప్రధాన కారణంగా, నాగార్జునసాగరు వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు వ్యతిరేకత వున్నది.

అణు విద్యుత్ సంఘం, భయాందోళనలను దృష్టిలో వుంచుకున్నామని, ఏ దుష్పరిణామాలు జరగకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని మాకు హామీ ఇచ్చింది.

నాగార్జునసాగరు వద్ద అణువిద్యుత్ కేంద్ర స్థాపనను సమర్థిస్తున్న వారు మన రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత కారణంగాను, ప్రపంచం మొత్తంమీద అణువిద్యుత్ కేంద్రాలు ప్రామాణికమైనవని తేలినందు మూలంగాను కూడా నాగార్జునసాగరు వద్ద అట్టి కేంద్రాన్ని నెలకొల్పడం సురక్షితమైన చర్య అనీ, అది వాంఛనీయమైనదని ఉద్ఘాటిస్తున్నారు.

శ్రీ కె. అచ్చెన్న :— అధ్యక్షా, నాగార్జునసాగరు వద్ద నెలకొల్పబడే యీ అణు విద్యుత్ కేంద్రము గురించి యిటీవల కొంత ఆందోళన జరిగింది. అలాంటి అణు విద్యుత్ కేంద్రాలు సముద్ర తీరాలలో ఎన్ని వున్నవి, మైదానాలలో ఎన్ని

వున్నవి ? ఇటీవల రష్యాలోని చెర్నోబిల్ అను పట్టణంలో కేంద్రంలో ప్రమాదం జరిగినప్పుడు 600 కోట్ల డాలర్ల వ్యయం అయింది. ఇక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే కేంద్ర ప్రభుత్వం భరిస్తుందా ? సాగరు వద్ద నెలకొల్పితే నీరు కలుషితమయ్యే ప్రమాదం వుందంటున్నారు. ఈ అపోహను తొలగించుటకు సాధ్యాసాధ్యాలు పరిశీలించారా ?

Sri D K Samarasimha Reddy .— Mr Speaker, Sir, let the Minister inform the House about the Policy of the Government in this regard If we know the Government policy, we can avoid several supplementaries.

మిస్టరు స్పీకరు :— స్టేటు గవర్నమెంటు పాలసీ ఏముందో చెప్పండి. స్టేటు గవర్నమెంటు పాలసీ ఏముందో చెప్పండి స్టేటు గవర్నమెంటు డెసిషను ఏమిటో చెప్పండి.

శ్రీ ఎన్. రాజరెడ్డి . — 7వ శాసనసభ 1983వ సంవత్సరంలో ఏకగ్రీవ తీర్మానంచేసి ముఖ్యమంత్రిగారికి అధికారం ఇచ్చి ఏ ... న్యూక్లియర్ కేంద్రాన్ని ఉ|| 10-0 తొందరగా నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని ... 7-6-1988వ తేదీన ముఖ్యమంత్రిగారు ఎక్స్‌పర్ట్సు కమిటీని కలిపించి వారి ఒపీనియన్ తీసుకొన్నారు డాక్టరు ఎమ్. ఆర్ శ్రీనివాసన్, ఛైర్మన్, అటమిక్ ఎనర్జీ కమిషను, డాక్టరు భానూ ప్రసాద్, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను, డాక్టరు ఎస్. డి. సోమన్, డైరెక్టర్, హెల్త్ అండ్ సేఫ్టీ, బాబా అటమిక్ ఎనర్జీ రీసెర్చి సెంటర్, ఎస్. ఎల్ కాజే మేనేజింగు డైరెక్టర్, న్యూక్లియర్ సెంటర్ - వీరందరినీ కలిపించి, ఈ ఎక్స్‌పర్టుల ఒపీనియన్ తీసుకన్నారు. లేటెస్టుగా టెక్నిక్సు డెవలప్ అయినాయి, ఏవిధమైన ప్రమాదానికి తావులేదు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రొవైడ్ చేస్తుంది. ఆరు కండిషన్సు పెట్టి వాటి పరిధిలో అటమిక్ ఎనర్జీ కమిషనువారు చేసుకుంటే మాకేమీ అభ్యంతరం లేదని తెలిపడం జరిగింది.

(ఇంటరప్షన్)

మిస్టరు స్పీకర్ :— గవర్నమెంటు నిర్ణయం సభకు తెలపడం జరిగింది రాష్ట్రానికి ఉపయోగపడే విషయాలు మాట్లాడకుండా ఏదో నష్టపడుతుందని మొదలు పెడితే ఎలాగ ? అగ్ని ప్రమాదంలో ఎన్నో ఇల్లు తగలబడతాయి, ఎలక్ట్రిసిటీ

షార్టు సర్క్యూట్‌తో ఎన్నో ఇళ్లు తగులబడ్డాయి. వాటిగురించి మనం ఎందుకు మాట్లాడడం ? దానికి ఆటంకాలు కలుగజేస్తే రాష్ట్ర ప్రగతి ఆగిపోతుందికదా ?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— ఆ 6 కండిషన్లు ఏమిటో మంత్రిగారు చెబుతారా ?

Sri N Raja Reddy — Yes Sir The State Government has communicated its consent subject to the following conditions :

1. The site should be got approved by the Ministry of Forest and Environment, Government of India before taking up the construction

2. The Nuclear Power Corporation should submit the Environmental Impact Statement and the Risk Analysis before the Nuclear Power Plant actually goes into operation

3. Based on these reports the State Pollution Control Board (through an Expert Committee, will examine whether the pollution control technologies waste disposal practices and safety management in the plant are adequate or not In case the appropriate Board suggests upgradation, addition or alterations in the control technologies or waste disposal practices or risk management the Nuclear Power Corporation should execute them irrespective of the costs involved

4. Trees shall be planted and maintained in the vacant spaces of the premises

5. The applicant shall obtain No Objection Certificate of the Board before the factory goes into trial production

6 Regular consent of the Board shall be obtained as required under Section 25/26 of the Water (Provention & Control Pollution) Act, 1974 and under section 21/22 of the Air (Prevention and Control of Pollution) Act, 1981.

( ఇంటరప్షన్ )

మిస్టరు స్పీకర్ :— గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌కు ఏదైతే సలహా దొరికిందో దానిని గురించి సెంట్రల్ గవర్నమెంటుతో సంప్రదించి ఒక నిర్ణయానికి రావడం జరిగింది.

( ఇంటర్రప్షను )

ఎలక్ట్రిసిటీ డిమాండు వచ్చినప్పుడు మిగిలిన విషయాలన్నీ గౌరవసభ్యులు అడుగవచ్చు.

స్వల్పవ్యవధి ప్రశ్నలు - వ్రాతరూప సమాధానములు [illegible]

## సభా కార్యక్రమము

మిస్టరు స్పీకర్ :— కాలింగు అటెన్షను తీసుకుందాము.

( ఇంటర్రప్షను )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు 322 జి. ఓను టేబులు మీద పెట్టిస్తామని చెప్పారు.

మిస్టరు స్పీకర్ :— ఆ జి. ఓను హౌసు ఎడ్జర్నుమెంటు అయ్యేలోపున పెట్టిస్తాను,

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అయిన వెంటనే పిటిషను సబ్‌మిట్ చేయడానికి తమరు అనుమతి ఇచ్చారు. ఆ పిటిషనులోని ముఖ్యమైన కొన్ని అంశములను సభకు తెలియజేస్తాను సోషల్ వెల్ఫేరుహాస్టలుల విద్యార్థులు ప్రదర్శనగా శాసనసభకు వస్తున్నారు వారి తరపున తమద్వారా నేను పిటిషను కమిటీకి ఈ విజ్ఞాపన పత్రం అందజేస్తున్నాను. ఈ విజ్ఞాపన పత్రంలో వారు ప్రధానంగా కోరిన విషయాలు చెబుతాను. ఇప్పుడు రు. 20 లు మాత్రమే ఎన్‌హాన్సు చేసారు. ధరలు 60%, 70% పెరిగాయి, అదేవిధంగా ఇదివరకు 2—60 పైసలకు ఇచ్చే బియ్యం ఇప్పుడు 3—65 పైసలకు పెంచారు. దానితో పెంచిన రు. 20 లు చాలకుండా పోయింది. పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్సు సకాలంలో అందడం లేదు. అందువల్ల మేము కొనుక్కొని చదువుకుంటూ ఉంటే తరువాత ఎప్పుడో వస్తున్నాయి అనేది ఒకటి. ఏదో మీ ఇష్టం వచ్చిన యూనిఫారమ్స్ ఇస్తున్నారు, అవి స్కూలు యూనిఫారమ్స్‌తో కలవడం లేదు, దానివల్ల ఇబ్బంది వస్తున్నది, అందువల్ల స్కూలు యూనిఫారమ్సు ఇవ్వాలని ఒకటి. హాస్టల్సుకు డాక్టరు ఫెసిలిటీ లేదు, రోగం వస్తే చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి, అందువల్ల డాక్టరు ఫెసిలిటీ కలుగ

జేయాలని ఒకటి. ఈ విజ్ఞాపన పత్రాన్ని తమకు పంపిస్తున్నాను అధ్యక్షా. (విజ్ఞాపన పత్రం స్పీకరు గారికి అందజేయడమైనది.

## సమాచారం నిమిత్తం కోరిన అంశం

### మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణలకు చెందిన ఫైల్సు సభ మేజాపై పెట్టుట గురించి

డాక్టరు ఎమ్. వి. మైసూరరెడ్డి (కమలాపురం) — అధ్యక్షా, నేను బడ్జెటు ప్రసంగమును ఇనీషియేట్ చేసినప్పుడు మాజీమంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభంగారు ముఖ్యమంత్రిపై చేసిన ఆరోపణల విషయం ప్రస్తావించినప్పుడు మంత్రి శ్రీ అశోక్ గజపతిరాజుగారు "I have no objection to place all the files on the Table" అని అన్నారు. నిన్న క్లారిఫికేషన్సు అడిగితే "నేను సెక్రెటేరియట్ సంతా కదలించలేను, సెక్రటేరియట్‌ను తీసుకొని వచ్చి ఇక్కడ పెట్టాలంటే ఇబ్బంది" అని అన్నారు. ఆ ఫైల్సు టేబుల్‌మీద ఎప్పుడు పెడతారు ?

Mr Speaker — I have requested the Leader of the opposition for the details of the files so that I can get the files

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి : — అల్ ఫైల్సు టేబులుమీద పెడతామని అన్నారు,

Mr Speaker .— I have asked details from the Leader of the Opposition The moment I received the details, I can get the failes from the Minister

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అల్ ఫైలుని అనేది రెక్టిఫై చేయండి.

మిస్టర్ స్పీకర్ :— అల్ ఫైల్సు కాదు. నెసవరీ ఫైల్సు.

శ్రీ ఎమ్. నాగారెడ్డి :— ఇప్పుడు అసెంబ్లీలో ప్రొసీడింగ్సు ఏవైతే రికార్డు అవుతాయో అవి అథంటిక్‌గా ఉంటాయని అనుకొంటున్నాము, నమ్ముతున్నాము. విశ్వసిస్తున్నాము.

Mr Speaker — There is no doubt about it

శ్రీ ఎమ్. బాగా రెడ్డి .— డాక్టరు మైసూరారెడ్డిగారు తమ ఉపన్యాసంలో శ్రీ ముద్రగడ పద్మనాభంగారు ఏమేమి ఛార్జెస్ పెట్టారో అవన్నీ మాట్లాడారు. అప్పుడు గౌరవనీయులైన మంత్రిగారు దానికి సమాధానం చెబుతూ "all the files will be placed on the table" అని అన్నారు అది రికార్డులో ఉందో లేదో మీరు చూడండి ఆయన ఛార్జెస్ ఏవైతే పెట్టారో ఆసందర్భంలో మంత్రిగారు ఎస్యూరెన్సు ఇవ్వడం జరిగింది. దానికి మళ్ళీ మేము వ్రాసి ఇచ్చేది ఏమి ఉండదు.

( Interruptions )

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి .— ఫైల్సు తేవడానికి ఇంత ఆలస్యం ఎందుకు ?

( Interruption )

Sri M Baga Reddy — I request the Chair

అల్ ది ఫైల్సు అని ఉందో లేదో మీరు ప్రొసీడింగ్సు వెరిఫై చేయండి.

వెరిఫై చేసి when the Hon'ble Minister is prepared to place all the files, why should the Speaker have any objection and moreover when he has agreed and assured

మీకు అభ్యంతరం ఉండకూడదని మనవిచేస్తున్నాము.

Mr. Speaker :— I have no objection if the Government is coming on its own accord, do you think I am coming in the way ? I will get the files

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— ఇప్పుడు మీకు మైసూరారెడ్డిగారు రికార్డును చూపించడం జరిగింది You yourself have seen the record. The Minister had categorically said that he will place all the files on the Table of the House మీరు రికార్డు చూసారు. దీనికి సంబంధించిన ఫైలుని టేబులుమీద ఎప్పుడు పెడతారు ?

Mr. Speaker — I have unders tood the sentence That need not be reiterated. I have to take the steps. It is for the Government to do it

Sri M Baga Reddy — It is for you to direct the Minister.

Sri D. K. Samarasimha Reddy — We are not alleging anything against the Chair.

10-20 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఆల్ ఫైలుప అంటే - మైసూరారెడ్డి గారు లేవదీసిన రెండు ఫైల్సు విషయం మీరు కన్ఫైన్ చేస్తే.

The it will be over. Otherwise, they hace to shift the entire Departmant That is why, I request the Hon'ble Speaker to clarify it.

Mr Speaker .— I will get the clarification. I will do justice, I am not here to prevent anybody.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి :— మీరు ప్రివెంటు చేస్తున్నారని అనడంలేదు. స్పెసిఫిక్‌గా టైము నిర్ణయించండి.

Already encugh time has been taken by them. Our information is the process is on for tamparing the files.

Mr Speaker :— Even if it is tampered within 1 hour, there is no

(Interruption)

Let me discharge my duties. You must assist to do something good for the Assembly and to the Members. You leave it to me.

Sri M. Baga Reddy :— The Minister is very generous. The ball is not in the court of the Minister but it is in the court of the Hon'ble Speaker. It is for the Speaker to fix a date.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి .— అటువంటి జవాబు మీదగ్గరనుంచి ఎక్స్పెక్ట్ చేయడం లేదు. యిప్పటికే ఆరు రోజులు అయినది.

Mr Speaker — I will decide in my Office.

డాక్టర్ వై. యస్ రాజశేఖరరెడ్డి :— యిది యింకా ఎంతకాలము పడుతుంది. యింకా వారము రోజులు పడుతుందా ?

Mr Speaker :— I will let you know to-day as to when I am going to fix the date

( Interruption )

I have to talk with the concerned Minister also If you want to see that whatever you say is to be accepted, it is very difficult for me

( Interruptions )

(కాంగ్రెసు సభ్యులు పోడియంపైకి రావడానికి ప్రయత్నించి వెనుకకు వెళ్లారు. అటు యిటు చాలామంది సభ్యులు లేచి నించున్నారు. అందరూ మాట్లాడడానికి ప్రయత్నం చేశారు.)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు) :— ఇటువంటి ఆరోపణలు నేను ఎక్సైజు డిపార్టుమెంటుమీద చేసి ఉన్నాను యిదివరలో పన్నెండున్నర కోట్ల రూపాయలు ఖాళీ సీసాలమీద, కేన్స్‌మీద, బాగ్స్ మీద ఖర్చు పెట్టారు. అవి ఖాళీగా ఉన్నాయి. ముద్రగడ పద్మనాభంగారు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఫైల్స్ తెప్పించడానికి మీరు ఒప్పుకున్నారు. నేను యిదివరలో ఎక్సైజు డిపార్టుమెంటుమీద చేసిన ఆరోపణలు రుజువుచేస్తాను. ఆ ఫైల్ తెప్పించండి నేను చాలెంజ్ చేస్తున్నాను.

(ఇంటరప్షను)

Mr. Speaker :— It is not the time,

Dr. Y S. Rajasekhar Reddy :— Let the files referred to by Sri N Srinivasul Reddy also be called for.

( Interruption )

Mr, Speaker — Unless the House comes into order, I am not going to annouce anyting

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నేను రుజువు చేస్తాను ఆ ఫైల్ తెప్పించండి. పన్నెండున్నర కోట్ల రూపాయలు సంబంధించిన టువంటి వ్యవహారం. ఆ ఫైల్ తెప్పించండి.

Mr. Speaker — I have not permitted you to speake Nothing go on record. Resume your seat

శ్రీ పిహెచ్. విద్యాసాగరావు :— కొన్ని ఫైల్సు చూపించుతానని అనారు. దానిమీద పభ్యులు పట్టుబడుతున్నారు. సభ్యులు రెచ్చిపోతున్నారు. యిక్కడ బలాకలాలు చూపించుకోవడం కాదు. బాగారెడ్డిగారు, రాఘవరెడ్డి గారు మేమి తమ ఛాంబరులో కలిసినప్పుడు ఏమేమి ఫైల్సు కావాలన్నప్పుడు తమరు చెప్ప డం జరిగింది. దీనిక్రింద మేము 304 క్రింద యిస్తే ఎలా చేశారు. రేపు దీనిగురించి మనం చర్చించబోతున్నాము...

Mr Speaker :— It is posted for to-morrow and coming up to morrow itself.

Dr M V Mysoora Reddy — We are asking the files

Mr, Speaker .— I will call for the files.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— రేపు వస్సు ఎలా చేస్తారా ? ఆ ఫైల్సు కావాలి.

( Interruption )

Mr Speaker :— What is the parliamentary practice ? You must assist me Mr Baga Reddy

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు చాలా సింపథటిక్‌గా కన్సిడరు చేసి రూలు 304 క్రింద యిచ్చినటువంటి నోటీసును ఎడ్మిట్‌చేసి టైము ఫిక్సు చేశారు. మేము అందరం యిచ్చాము. ప్రాబ్లెము సాల్వ్ చేశారు. కాని ఒక ఎస్యూరెన్సు యిచ్చారు. అది ప్రభుత్వం బాధ్యత. ప్రభుత్వముమీద ఉంది ఆ బాధ్యత. తమరి

మీద ఉంది. రూలు 304 క్రింద యిచ్చినటువంటి నోటీసుమీద డిస్కషన్ జరుగుతుంది. మైసూరారెడ్డిగారు చేసినటువంటి ఆరోపణలమీద మంత్రిగారు "All the files will be placed on the Table of the House" అట్లాగే శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారు కొన్ని ఆరోపణలు చేశారు. ఆ ఫైల్ కూడా పెట్టించండి. అందువలన ప్రభుత్వానికి రుజువు చేసుకునే అవకాశం ఉంటుంది. లేకపోతే శ్రీ శ్రీనివాసులురెడ్డి గారు చెప్పిన విషయాలు వాస్తవమేనని రాష్ట్ర ప్రజలకు విదితమవుతుంది. ఇంటరప్షన్ శ్రీనివాసురెడ్డిగారు రెయిజ్ చేసిన ఫైల్సు కూడా పెట్టించండి.

ఉ॥ 10-30

( ఇంటరప్షన్ )

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— నాకు ఆశ్చర్యము వేస్తున్నది ఏమిటంటే, మంత్రిగారు ఫైలును పెడతామని అంగీకరించారు. ముద్రగడ పద్మనాభంగారు ఏదయితే ఆరోపణ చేశారో దానికి సంబంధించిన ఫైల్సు పెడతామని అన్నారు. తమరు కూడా ఒప్పుకున్నారు. బాగానేవుంది. అయితే ఇప్పుడు శ్రీనివాసులురెడ్డిగారు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఫైల్సును పెట్టమని పట్టుపట్టడం అనేది భారత పార్లమెంటరీ చరిత్రలో అడిగిన ఫైల్సునన్నింటిని టేబుల్ మీద ఉంచే పరిస్థితి ఎక్కడయినా వుందా యని .. .. .. .

( ఇంటరప్షన్ )

మొదట అడిగిన ఫైల్సును చూడాలిగాని, రెండవసారి అడిగిన ఫైల్సును కూడా పెట్టే పద్ధతి మంచి పద్ధతి కాదు. శాసన సభా కాలాన్ని వృధా చేయడమే అవుతుంది. దయచేసి ఒక పద్ధతి ప్రకారం సక్రమంగా నడుచుకోవడం మంచిదని తోటి సోదర గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతటితో ఈ ఇస్యూని ఆపుచేయండి .

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అది మంత్రిగారు చెప్పాలి. రాఘవరెడ్డి గారు కాదు.

( ఇంటరప్షన్ )

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— రాఘవరెడ్డిగారు 'దేశ చరిత్రలో ఎపుడయినా అడిగిన ఫైలులన్నింటిని టేబుల్ మీద పెట్టారా' అని అన్నారు. ఇదే సభలో

బాగారెడ్డిగారికి సంబంధించిన ఇష్యూ వచ్చినప్పుడు మొత్తం పైల్సునన్నింటిని పెట్టడం జరిగింది.

( ఇంటరప్షన్)

Minister for Excise (Shri P Ashok Gajapathi Raju) :— Sir, I was in the Opposition at that time and the Leader of the Opposition also knows that at that time the files were placed in the Chambers of the Hon'ble Speaker and the Hon ble Speaker decided as to what had to be done about those files Even now also the relevant files would be kept before the Hon'ble Speaker and it is left to the discretion of the Chair , I do not think it is possible to move the entire Secretariat here.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ విధంగా అల్లరి చేయడం మంచిది కాదు ఐదు నిముషాలు సభను వాయిదా వేయండి. పైగా ..

( ఇంటరప్షన్ )

శ్రీ పి. నర్సిరెడ్డి (మక్తల్) :— సమస్యలను పరిష్కారము చేయడానికి మనమున్నాము. అల్లరి చేయడానికి కాదు. సాంప్రదాయాలను పాటించవలసిన అవసరముంది. మనం కోరినదంతా కావాలంటే సభ ముందు పెట్టడం సాధ్యము కాదు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడడం మంచిది. సమస్యలు పరిష్కారమవు తాయి. వారి వారి ఒపీనియన్ చెప్పే అధికారం సభ్యులందరకుంది. ఏదయినా ఒక ఆరోపణ వచ్చినప్పుడు ప్రభుత్వము యొక్క బాధ్యత ఏమిటంటే, ఆరోపణలు నిజమైనా, అబద్ధమైన ఇన్‌ఫర్మేషన్ చూసుకోడానికి దాన్ని అందజేయడం ప్రభుత్వ బాధ్యత. దాన్ని ప్రధానంగా పురస్కరించుకొని, ఎక్సయిజ్ ఫయిల్స్ టేబుల్ మీద పెట్టడం జరగాలి. టేబుల్‌మీద అంటే స్పీకర్ గారి దగ్గర పెట్టడం అన్నమాట. స్పీకర్ గారి దగ్గరకు వెళ్ళి వ్యక్తిగతంగా పైల్సును చూడడం జరగాలి. అంతేగాని పైల్సును టేబుల్‌మీద పెట్టాలని కోరడం న్యాయం కాదు. హౌస్‌కు ఫయిల్స్ అందించడం అంటే స్పీకర్ గారికి అందించడం అవుతుంది. ఇప్పుడు సమస్య పరిష్కారము కావాలా ? అల్లరి కావాలా ? ఏ పక్షము వారైనా సరే. మొదట కౌన్సిల్‌లో

మాజీమంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి పద్మనాభంగారు చేసిన ఆరోపణకు చెందిన ఫైల్సు సభవేదికపై పెట్టుట గురించి

ఎన్నో పర్యాయాలు ఫయిల్స్‌ను అందించడం జరిగింది అయితే ఫయిల్సు అందించడం, ప్రభుత్వము యొక్క డిస్క్రిషన్ మీద వుంటుంది. బలవంతంగా పెట్టాలని అనడానికి వీలులేదు ప్రభుత్వ బాధ్యత ఏమిటంటే, ఎవరిపైనాగానీ ఆరోపణలు చేసినప్పుడు, అవి తప్పా నిజమా, ప్రజకు వెల్లడిచేయవలసిన అవసరం ఏదయితే వుందో, అది పరిగణలోకి తీసుకొని వ్యవహరిస్తారు. అంతేగాని బలవంతం చేయడానికి అధికారం లేదు. అది ప్రభుత్వము యొక్క డిస్క్రిషన్ మీద వుంటుంది. స్పీకర్ గారికి ఫయిల్సు ఇస్తామని మంత్రిగారు అన్నారు. స్పీకర్‌గారి దగ్గరకు పోయి వాళ్ళు ఫయిల్స్‌ను చూసుకోవచ్చు అల్లరి చేయడం మంచిదికాదు,

Sri CH Vidyasagar Rao .— Sir it must be deemed that the files should be kept with the Hon'ble Speaker and as such I request the Chair just to correct that sentence Otherwise it is leading to unnecessary discussions

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— నేను చెప్పేది ఒకటే ప్రభుత్వ పాలనా సంబంధమైన ఫయిల్స్‌ను టేబుల్ మీద పెట్టడం అంటే స్పీకర్ గారి దగ్గర పెట్టాలని అన్నాను. బాగారెడ్డిగారు కూడా ఒకప్పుడు స్పీకర్ గారి దగ్గర ఫయిల్సును పెట్టారు. నేను కూడా మొట్టమొదట ఎక్సయిజ్ ఫయిల్స్‌ను పెట్టమని అది చూస్తామని అన్నాను ఇప్పుడు తిరిగి శ్రీనివాసులురెడ్డిగారు ఆరోపించిన ఫయిల్స్‌ను కూడా పెట్టాలని అన్నప్పుడు

( ఇంటరప్షన్ )

Mr Speaker :— I am here to decide the things please,

( ఇంటరప్షను )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సభలో ఆరోపణ చేసినదల్లా తెచ్చి టేబుల్‌మీద పెట్టిన ఉదాహరణ ఎక్కడైనా ఉంటే చెప్పండి. ఉ॥ 10

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, క్షమించండి, ఆలస్యంగా వచ్చాను. ఇప్పుడే అర్థం అయింది. ఇదివరకే ఈ సమస్యపైన అధికార పక్షము

ప్రతిపక్షాలకు ఒక అవగాహన కుదిరింది నిన్న కూడా తమ ఛాంబర్లో అభిప్రాయాలు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆ అవగాహనకు భిన్నంగా మేము పోకూడదు, ప్రభుత్వ పక్షము పోకూడదు ఆ అవగాహన ఏమిటంటే — ముద్రగడ పద్మనాభం గారు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన ఫయిల్స్ ఇంకా అవసరమైతే ప్రతిపక్షాలు వారు వ్రాసి ఇవ్వండి ఏ ఫయిలు అవసరమైతే ఆ ఫయిళ్ళు కూడా డిపార్టుమెంటు వారి నుంచి తెప్పించి ప్రభుత్వం నుంచి తీసుకుని స్పీకరుగారి ఛాంబరులో పెడుతాము. స్పీకరుగారి సమక్షంలో పరిశీలన చేసుకోవచ్చు, ఆ తరువాతనే చర్చిద్దాము అని. ఇది బాగుంటుంది అన్నారు. కాబట్టి హౌసులో టేబులుపైన పెట్టాలి అని వారు అన్నా అది సాంప్రదాయం కాదు. దానిని పబ్లిక్ డాక్యుమెంటుగా చేయడం అనేది మా ఉద్దేశం కానే కాదు. అట్లాగే మేము కోరిన ఫయిల్సు ప్రభుత్వం వారు ఇదివరకే మాకందరికి కల్పించిన అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని కనుక ఛాంబరులో పెట్టినట్లయితే బాగుంటుంది. దయచేసి ఈ అవగాహనను తిరోగమనం చేయకండి. మీరు టేబులుపై పెట్టమని అన్నా పొరబాటు అవుతుంది అట్లాగే మేము ఎక్సయిజుకి సంబంధించినవి తప్ప మిగతావి పెట్టము అనడము సమంజసంగా ఉండదు. పట్టుదలలు పనికిరావు అవగాహనను నిలబెట్టుకుని మనం పని చేద్దాము.

మిస్టర్ స్పీకర్ :— రాజేశ్వరరావుగారూ మీరు లేరు నేను ఫయిల్స్ని తెప్పించబోతున్నాను అని చెప్పడం జరిగింది. అది ఎప్పుడో ఖచ్చితంగా చెప్పలేను. ఈ పూటో రేపో ఎప్పుడు తెప్పిస్తాము అనేది నేను ఎనౌన్సు చేస్తాను. ఇప్పుడే నిర్ణయం చేస్తాను.

Before I direct anything I will also give you an opportunity, you leave it to me. I think now you can put a full stop here I will decide the time now itself and I will not delay any matter I think now it is very clear,

Sri Nallapareddy Srinivasulu Reddy :— Please permit me Sir. I have also given a notice about other things.

(Interruption)

Mr. Speaker :— You are an experienced Legislator. You give a notice and see the fate of it in this House.

(Interruption)

He is going against my direction. Without my permission nobody should raise and talk I got respect for him and I will respect him But without my permission nobody should talk in the House

Shri Nallapareddy Srinivasulu Reddy :— Then, I will stage a walk out

(Then, Shri Nallapareddy Srinivasulu Reddy staged walk out)

## ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు

1) కల్లు గీతను కుటీర పరిశ్రమగా గుర్తించుటనుగూర్చి

Mr Speaker .— Now, the Minister for Excise, Shri P. Ashok Gajapathi Raju will make a statement The moment I go to my Chamber I will call all the floor leaders to decide the time and date, before to-day's Session is over.

In the profession of Toddy Tapping there is hardly an Employer-Employee relationship and the features found in normal Industry is absent. Therefore it may not be desirable to declare Toddy Tapping as an Industry.

The A P Excise Act and Rules are farmed for regulating the production, distribution and sale of intoxicants and as the Excise Department is primarily a revenue earning department, the A. P. Excise Act and rules made there under are framed to regulate the procedure. However in the meeting held with various Tappers Organisations on 3-6-1988, suggestions in writing, have been invited from the Tappers Organisations to amend A P. Excise Act and Rules wherever they consider defective in their view, for consideration of the Government,

Goverement have exterded severel concessions besides welfare measures undertaken for the upliftment of tappers. However ni

addition to the benefits already extended to tappers, Government have constituted a Committee under the Chairmanship of Secretary to Government, Social Welfare Department on 12-6-1986 with the representatives of three Tappers Organisations as members and the nominee of Commissioner of Excise as convenor of the Committee. Based on the recommendation of the Commissioner of Excise Government have nominated Sarvasri N Raghava Reddy, M L. A. and President A P. Kallu Geetha Karmika Sangham, K Raja Goud, President A. P Toddy Tapping Industries Employees Union and Narayana Dev, President, District Tappers Association, Srikakulam as members in the aforesaid Committee The Committee was asked to tour the State of Kerala and study the welfare measures undertaken by the Government of Kerala for the upliftment of Toddy Tappers and also study the feasibility of implimentation of draft scheme of Tappers' Welfare Fund submitted by the Commissioner of Excise and submit its report to Government. The report of the Committee is still awaited.

The Khadi and Village Industries Board already launched number of schemes to encourage industries based on Toddy Trees like Palmgur and Palm Fibre etc Besides this the A, P Backward Classes Finance Corporation is also implementing the economic support schemes for all the Backward Classes communities including toddy tappers. In view of this, it was felt that no separate Corporation for Toddy Tappers is necessary

All the income derived from Excise is being credited to the consolidated Fund of the State and it is spent on various developmental activities including welfare measures taken up for the betterment of weaker sections including toddy tappers. As such it is not desirable to earmark percentage of such revenues to the source from which tha revenues are derived

(శ్రీ ఎ మహీపాల్ రెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు)

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) :— మా యీ కాల్ పిటెన్షన్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే కల్లును యిచ్చే తాటిచెట్లు బాగా పెంచి దాని ద్వారా దానిని కుటీర పరిశ్రమగా అభివృద్ధి చేసుకోవచ్చునని అందుకు ఉదాహరణలు చాలా ఉన్నాయని

చెప్పదలచుకున్నాను. ఇపుడు మంత్రిగారు చదివిన రిపోర్టు ప్రకారం మత్తును క్రమబద్ధీకరణ చేయడం కొరకు ఆలోచన ఉన్నట్లు చెప్పారు కాని యీ కల్లు మత్తు పదార్థం కాదు. ఇది చక్కటి చెట్టు పానీయం. దీనిని కొబ్బరినీరు లాగే త్రాగ వచ్చును. ఈ కల్లు పులిస్తేనే నిషా వస్తుందితప్ప లేకపోతే దీనిని చక్కని పానీయంగా ఉపయోగించుకోవచ్చును. ఈ ఎక్సయిజ్ పన్నువల్ల ప్రభుత్వానికి 120 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది. దీనిమీద 10 లక్షల కుటుంబాలవారు బ్రతుకుతున్నారు. అందువల్ల యీ కల్లుగీత కార్మికులకు ఉపయోగపడే తాటి చెట్టుమీద వచ్చే ఫలసాయాన్ని ఉపయోగించుకోవాలంటే దీనిని కుటీర పరిశ్రమగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. తాటిబెల్లము తయారు చేయవచ్చును. తాటికల్లుద్వారా చక్కెర, బెల్లం తయారుచేయవచ్చును. తాటికల్లును పులవకుండా నీరాగా ఉపయోగించుకోవచ్చని గాంధీగారు కూడా దీనిని నీరాగా వాడుకోవచ్చని దానిని ఆయన త్రాగి చూసారు. ఈ తాటి కల్లునుంచి వచ్చిన చక్కెరతో పిప్పరమెంట్లు, బిస్కట్లు మొదలైనవి కూడా తయారు చేయవచ్చును తాటిచెట్టు వ్రేళ్లు, కమ్మలు, మట్టలు, యీనెలు అన్నీకూడా వృధాగా పోకుండా వాడుకోవచ్చును. అందువల్ల మొత్తం తాటిచెట్టుయొక్క ఉత్పత్తితో కుటీర పరిశ్రమలను పెంపొందించుకునే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆదాయంలో 120 కోట్ల రూపాయలలో 10 శాతం 12 కోట్ల రూపాయలు యీ పరిశ్రమ అభివద్ధికి కేటాయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. దీనిమీద మంత్రిగారు ఒక కమిటీ వేసామని అంటున్నారు. అందులో మేము లేము. ఎవరు ఏమి చేస్తున్నారో మాకు తెలియదు.

చైర్‌మెన్ :— కాల్ సిటెన్షన్ మీద క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలి.

శ్రీ డి. చినమల్లయ్య :— నేను క్లారిఫికేషన్స్ మాత్రమే అడుగుతున్నాను. ఇపుడు తాటిచెట్టుయొక్క ముడిసరుకు ఉత్పత్తి కావాలంటే చెట్లను బాగా పెంచాలి కాబట్టి దీని అభివద్ధికొరకు ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఈ గీత కార్మికులు తెలుగుదేశం పార్టీలో కూడా ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమం కోసం యీ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఇప్పుడు యీ గీతకార్మిక సొసైటీలను రద్దుచేస్తామంటున్నారు. అప్పుడు గీతకార్మికులు యీ తెలుగుదేశం ప్రభుత్వమునకు వ్యతిరేకం అయ్యే పరిస్థితి వస్తుంది. కాబట్టి ప్రభుత్వమునకు ఎక్సయిజ్ పన్నులద్వారా

వచ్చే ఆదాయం 120 కోట్ల రూపాయలలో 10 శాతం 12 కోట్ల రూపాయలు కేటాయించి గీతకార్మికుల సంక్షేమంకోసం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దానిద్వారా తాటి చెట్లు పెంచి గీతకార్మికులకోసం కుటీర పరిశ్రమగా దానిని డెవలప్ చేయాలి. ఇపుడు యీ తాటిచెట్ల పెంపకంకోసం గ్రామాలలో 5 ఎకరాలు ప్రభుత్వం కేటాయించినా ఎం.ఆర్.ఓలు ఆ భూమిని యివ్వడంలేదు. ఆ భూమిని తాటిచెట్ల పెంపకానికి కేటాయిస్తే ఎక్కువ చెట్లు పెరుగుతాయి. ఈ విధంగా కుటీర పరిశ్రమగా యీ తాటిచెట్ల పెంపకాన్ని తీసుకుంటే నిరుద్యోగ సమస్యకూడా తీరుతుంది కాబట్టి దీనికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి మంత్రిగారు అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలీ .— ఈ తాటిచెట్ల పెంపకం వల్ల గ్రామంలో 50 లక్షల గీతకార్మికులకు ఉపాధి లభిస్తుంది కల్లుగీత పనిని కుటీర పరిశ్రమగాకూడా గుర్తించాలి ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో యీ కల్లుగీత పని ఒక పరిశ్రమగా అభివృద్ధి చెందుతోంది ఇప్పుడు యీ గీతకార్మికుల అభివృద్ధికోసం వేసిన కమిటీలో కొందరినే వేసింది. ఆల్ ఇండియా లెవెల్‌లో గుర్తింపబడిన కల్లుగీత సంఘాలకు ఆ కమిటీలో ప్రాతినిధ్యము యివ్వకుండా ప్రభుత్వం కొందరికే పరిమితము చేసింది. కాబట్టి మంత్రిగారు వాటికి ప్రాతినిధ్యం యిచ్చేవిషయ లో చెబితే మంచిది

శ్రీ ఎస్. రాఘవరెడ్డి .— ఇప్పుడు మంత్రిగారుమాట్లాడుతూ యీ గీతకార్మికుల అభివృద్ధికోసం వేసిన కమిటీవారు కమిటీ మీటింగులకు సభ్యులు హాజరు కాలేదని, కేరళ రాష్ట్రంలో గీత కార్మికుల అభివృద్ధికి చేసిన కృషిని పరిశీలించడానికి వెళ్ళమంటే వెళ్ళలేదని అన్నారు. కాని ఆ కమిటీని ఒకసారి పిలిచినపుడు కేరళరాష్ట్రం వెళ్ళమని అప్పుడు పోవడానికి అప్పుడు వీలులేదని చెప్పడం జరిగింది. కావాలంటే మేము

ఉ॥ 11-00 కేరళ రాష్ట్రానికి వెడతాము. ఇప్పుడు తాటిచెట్ల పెంపకంవల్ల దాని పీచు, ఆకులు, యీనెలు, సీరా వల్ల చాలా ఉపయోగం ఉంది. కాబట్టి దీనిని కుటీర పరిశ్రమగా గుర్తించి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఆ ఆలోచన ప్రభుత్వానికి ఉందాలేదా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. మామీద మాత్రం మంత్రిగారు అభాండాలు వేయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, కల్లుగీత పారిశ్రామి.

కులు గీసే కల్లును కూల్ డ్రింక్‌గా మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? తాటి, ఈత చెట్ల వనాలు పెంచి ఆ వృత్తిమీద జీవించే వారికి పెద్దఎత్తున అవకాశం కల్పించేందుకు ప్రభుత్వ ప్రణాళిక ఏమైనా ఉందా ? కుటీర పరిశ్రమక్రింద పీచు, నార, ఆకు బుట్టల్ని తయారుచేయించాలనే ఆలోచన ఉందా ? ఇక పూర్వం తాటి కల్లుద్వారా తాటి బెల్లం, పంచదార తయారుచేసేవారు. కాని ఇప్పుడు అది దెబ్బతిన్నది తిరిగి తాటిబెల్లం, పంచదార తయారుచేయడానికి గీత పనివారికి అవకాశం కల్పిస్తారా ? గీత పనివారిమీద వేస్తున్న త్రివిధ పన్ను విధానాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? ఈ 5 ప్రశ్నలకు మంత్రిగారినుంచి సమాధానం కోరుతున్నాను.

Sri P Ashok Gajapathi Raju :— The scope for cottage industries is tremendous though there is no employer - employee relationship. As it is, in West Godavari about 564 jaggery societies are existing and they are tapping about 26,646 trees for jaggery. The scope is no doubt tremendous. Now, the Hon'ble Members have told about the advantages of trees Everybody knows the advantages of trees There are about 2,16,000 tappers tapping in the State of Andhra Pradesh The Khadi and Village Industries commission has got schemes Some people have made use of them and some have not, but the schemes are very much there.

Comming to the Committee that was appointed, it was appointed on 3—6—1988 I am aware that the Committee has not met, Irrespective of the Committee meeting, the Government have a responsibility to encourage this type of activity. As soon as the Assembly section is over, I will myself visit the State of Kerala and see what can be done irrespective of the fact whether the committee has submitted the report or not

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ఆల్ - ఇండియా లెవెల్లో గుర్తింపబడిన సంఘంలోని వారికి ఈ కమిటీలో ప్రాతినిధ్యంలేదు.

Sri P. Ashok Gajapathi Raju :— Unfortunately, we have lot of Committes, but no work. I prefer to go in the direction of work than the Committees.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దీనిద్వారా చాలా ఆదాయం వస్తోంది కాబట్టి ఆ ఆదాయంలో నుంచి కనీసం 10 శాతం అయినా తీయాలని అడిగాం, దాని గురించి ఏమైనా చెపుతారా ,

Sri P Ashok Gajapathi Raju — All the revenues of the Government are put into the Consolidated Fund This august House only votes as to how much should be spent from the Consolidated Fund for the welfare and for development Similarly, we are crediting all the excise revenues to the Consolidated Fund The principle of attaching revenue to the source from which it is derived might not be appropriate If that principle is extended logically we will be in serious trouble.

(2) ఆల్విన్ నిస్సాన్ కంపెనీని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడానికి సంబంధించి.

ముఖ్యమంత్రి తరఫున అటవీశాఖ మంత్రి:

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, హైదరాబాదు ఆల్విన్ కంపెనీ మరియు జపాన్‌కు చెందిన నిస్సాన్ మోటార్ కంపెనీ దాదాపు 52 కోట్ల రూపాయల పెట్టుబడితో 1983 లో ఆల్విన్ నిస్సాన్ కంపెనీని ఏర్పాటు చేయాలను కున్నారు ఇందులో రు. 24.10 కోట్లు ఖర్చు పెట్టడం కూడా జరిగింది. 1985 ఏప్రిల్‌లో వాణిజ్యపరంగా వెహికిల్స్ ఉత్పత్తి ప్రారంభించాయి, 1985 నుంచి ఇప్పటిదాకా దాదాపు రు, 10.9 కోట్లు నష్టం రావడం జరిగింది. ఈ ఏడు ఇదే ప్రకారం నష్టంవస్తే ఇంకా దాదాపు 7 కోట్ల 25 లక్షల రూపాయల దాకా నష్టం రావచ్చు అను కొంటున్నారు మొత్తం ఇప్పటికి రు. 18 కోట్లకు పైగానే నష్టం వచ్చింది. ఇప్పటిదాక సేల్స్‌టాక్స్‌లో 3 కోట్లు ప్రభుత్వం రాయితీ ఇవ్వడం జరిగింది. ఇక ఆల్విన్ నిస్సాన్ కంపెనీ తయారుచేసే లైట్ కమర్షియల్ వెహికిల్స్‌ను ప్రభుత్వ సంస్థలు కూడా కొనాలని ప్రభుత్వం డైరెక్షన్ ఇచ్చింది. అయినప్పటికి జపాన్ యొక్క 'యన్' విలువ పెరగడంవల్ల ఇబ్బంది వచ్చింది ఇదివరకు ఒక 'యన్' అంటే 23 81 రూపాయలు వుండేది. ఇప్పుడు 9 రూపాయలకు పెరిగింది. దాని ఫలితంగా అక్కడినుంచి ఇంపోర్టు చేసుకొనే వస్తువుల ధర పెరిగింది. జపాన్‌లోని నిస్సాన్

కంపెనీ వాళ్ళు ఇంతకుముందు 34 పర్సెంట్ సబ్సిడీ ఇస్తూ వచ్చారు. వాళ్ళకు కూడా నష్టం వస్తోంది కాబట్టి 21 పర్సెంట్‌కన్నా మించి ఇవ్వలేమని చెప్పారు. అందువల్ల వెహికిల్స్ ఉత్పత్తిలో నష్టాలు వస్తున్నాయి. ఈ ఏటినుంచి ప్రభుత్వం సెల్స్‌టాక్స్ పై సబ్సిడీ కూడా తీసివేయడం జరిగింది. ఇందులో ప్రభుత్వానికి 36 పర్సెంట్ షేర్స్ ఉంటే 15 పర్సెంట్ షేర్స్ నిస్సాన్ కంపెనీకి, ప్రజల షేర్స్ 49 శాతం ఉన్నాయి. ఇది నష్టాలతో నడుస్తున్నది కాబట్టి ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని, ఈ పరిశ్రమ ఇక్కడే ఉండేట్టు చేసుకోవాలని ఈ ఫీల్డ్‌లో కాంపిటేటివ్‌గా వుండేవాళ్ళకు అట్రి, మన కొలాబరేషన్ వుంటే బాగుంటుందనే ఉద్దేశంతో ప్రభుత్వం 19—4—1988న ఒక కమిటీని ఏర్పాటుచేసింది అందులోపారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టరు జనరల్ (పి. ఇ. ఎం బి), అభివృద్ధి కమీషనర్, పరిశ్రమల కార్యదర్శిని నియమించారు. వీళ్ళు మహేంద్ర అండ్ మహేంద్ర, మెసర్స్ మోడీస్, మెసర్స్ టి. వి. ఎస్ గ్రూప్, మెసర్స్ అశోక్ లేలాండ్, మెసర్స్ బజాజ్ స్కూటర్స్, మెసర్స్ ప్రీమియర్ ఆటోమొబైల్స్, మెసర్స్ ఎల్. ఎం. ఎల్. మొదలైన వారితో సంప్రదింపులు చేయడం జరిగింది. అందులో కొలాబరేషన్ కోసం మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీవాళ్ళు ఇచ్చిన ఆఫర్ బాగున్నందువల్ల ప్రభుత్వానికి వున్న 36 పర్సెంట్ షేర్స్‌లో 26 పర్సెంట్ షేర్స్ వాళ్ళకు ఇస్తూ మేనేజ్‌మెంట్ కూడా వాళ్ళకు ఇవ్వాలని అల్విన్ నిస్సాన్ కంపెనీతో ఒక మెమొరెండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దాని ప్రకారం ఒక్కొక్కటి 10 రూపాయల చొప్పున 43,42,000 షేర్స్‌ను వాళ్ళకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అందుకుగాను 4 కోట్ల 34 లక్షల 20 వేల రూపాయలు వాళ్ళు మనకు ఇవ్వడానికి ఒప్పుకొన్నారు. 10—6—1988 న 2.17 కోట్ల రూపాయలు మనకు ఇవ్వడం కూడా జరిగింది. జాకబ్ అనే అతనిని డైరెక్టర్ల బోర్డులో పెట్టుకోవడం కూడా జరిగింది.

ఉ॥ 11.

పూర్తిగా వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగలేదు. స్టాక్ ఎక్స్ఛేంజ్ నుండి, యం ఆర్ టి పి నుండి యింకా కొన్ని డీలింగ్స్ వున్నాయి. అంతే కాకుండా అల్విన్ కంపెనీ వారి డైరెక్టరు కూడా ఒకరు అందులో వుంటారు. 10 శాతం యీక్విటీ షేర్స్ అల్విన్ కంపెనీకి వుంటాయి. పూర్తిగా ప్రయివేటు వారి పరం

చేయడం లేదు. ఇందులో ప్రభుత్వం భాగస్వామ్యం కూడా వుంది. ఆల్విన్ కంపెనీ చేసుకున్న అగ్రిమెంట్‌ను యింప్లిమెంట్ చేయాలనీ, రెండు శాతం షేర్స్‌ను ఎంప్లాయీస్‌కు రాబోయే కాలంలో యివ్వడానికి కూడా కంపెనీ ఒప్పుకోవాలనీ, అది గితే అందుకు వారు ఒప్పుకున్నారు. మార్కెట్ షేర్ వ్యాల్యూ రూ. 8/- వుంటే, రూ. 10/- కి కొనడానికి కూడా వారు ఒప్పుకున్నారు. మహేంద్ర అండ్ మహేంద్ర భారతదేశంలో ఆటోమొబైల్ ఫీల్డ్‌లో నంబర్ వన్‌గా వున్నారు, కనుక వారికి యిస్తే సక్రమంగా నడుస్తుందనే వుద్దేశంతో మనం పూర్తిగా అమ్ముకోకుండా, కొలాబరేట్ చేసుకోవాలని అనుకున్నాము. మీకు తెలిసిన విషయమే, 'ఎకనామిక్ టైమ్స్' అనే పేపర్‌లో కూడా ఇలాంటి పద్ధతి మంచిదేనని చెప్పడం జరిగింది. దీనిలో పూర్తిగా ప్రయివేటైజేషన్ లేదు. ఉద్యోగుల అభివృద్ధి కోసం, అదే విధంగా ప్రభుత్వం యొక్క యింట్రస్ట్ ఏ విధంగాను దెబ్బ తినకుండా, మహేంద్ర అండ్ మహేంద్రతో కొలాబరేట్ చేసుకొని మళ్ళీ నడపాలనే వుద్దేశంతో ప్రభుత్వం ఈ పని చేసిందని, గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, ఆల్విన్ నిస్సాన్ ఫ్యాక్టరీ విషయంలో

చైర్మన్ :— మీరు క్లారిఫికేషన్ మాత్రమే అడగండి. ఇంటరప్షన్ వద్దు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారికి ఫ్యాక్టరీ ఎక్కడ ఉన్నదనే విషయం కూడా తెలియదు మీరు అడిగి చూడండి. నేను కూర్చుంటాను.

చైర్మన్ :— దయచేసి సంబంధిత ప్రశ్నలు వేస్తే బాగుంటుంది. మనం కొన్ని నార్మ్స్‌ను ఫాలో అవాలి కదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు రూ. 300 లక్షల సేల్స్ టాక్స్ సబ్సిడీ యిచ్చినట్లు చెబుతున్నారు. తిరిగి ఫ్యాక్టరీ నష్టంతో నడుస్తున్నదని చెబుతున్నారు. రూ. 52 కోట్లతో ఫ్యాక్టరీని పూర్తిచేయాలనేది అప్పుడున్న ప్రభుత్వం డెసిషన్. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 24 కోట్లు దానిపైన ఖర్చు చేయడం జరిగింది. మొత్తం రూ. 52 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తేనే యిండస్ట్రీ పూర్తి అయి లైట్ కమర్షియల్ వెహికల్స్ బైటకు వస్తాయి. అటువంటిది, ప్రభు

త్వం సగం డబ్బు ఖర్చుచేసి, జపాన్ నుండి స్పేర్ పార్ట్స్ తెప్పించి, యిక్కడ అసెంబుల్ చేయడం జరుగుతున్నది. పెట్టుబడి తక్కువ పెట్టడం జరిగింది. రూ. 24 కోట్లు పెట్టుబడి పెట్టి రూ. 6 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ యివ్వడం జరిగింది. దానిలో అక్కడ వున్న మేనేజింగ్ డైరెక్టరుగారు చేసిన అవకతవకలకు ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు. ఆ యం. డి, గారు 1981 నుండి 1987లో ఫ్యాక్టరీ ఎలక్షన్స్ జరిగేవరకు వున్నారు ముఖ్యంగా యిండస్ట్రీస్ మినిస్ట్రీ ముఖ్యమంత్రిగారి చేతిలో వుంది. అయన ఇవన్నీ ఎందుకు ఆలోచించలేదు ? ఏన్నో సంవత్సరాల నుండి నష్టాలు వస్తున్నాయి. సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ యిచ్చారు అయినా ఎందుకని ఫ్యాక్టరీ నష్టాలలో నడుస్తోందని అడుగుతున్నాను అధ్యక్షా, ప్రభుత్వం కావాలనే దీన్ని ప్రైవేటు వారికి అప్పగించింది. ప్రభుత్వానికి మహేంద్ర అండ్ మహేంద్రా వారికి యివ్వాలనే యింటరెస్టు వుండే యిచ్చిందనేది నా అభియోగం ఇందులో వున్న కుంభకోణం ఏమిటో వెలికి తీయాలి.

ఛైర్మన్ :— ఉపన్యాసంలోకి పోకుండా, ఫ్యాక్ట్స్ చెప్పండి.

శ్రీ పి జనార్దనరెడ్డి :— అధ్యక్షా, ఫ్యాక్ట్స్ చెబుతున్నాను ఫ్యాక్టరీకి నష్టాలు ఎందుకు వచ్చాయనే విషయం చెబుతున్నాను 400 మినీ బసెస్ మాన్యుఫ్యాక్చర్ చేయడం జరిగింది. వాటిని ఫ్యాక్టరీలో తయారుచేస్తే రూ. 30 వేలు అయేది. అటువంటిది సుందరం అండ్ కో కు యం డి. యొక్క ఇంటరెస్టుతోను, రాజకీయ ఒత్తిడితోను, రూ. 48 లక్షలకు యిచ్చారు. దానితో కంపెనీకి రూ. 72 లక్షల నష్టం వచ్చింది. 200 రూఫ్ టాప్ వెహికల్స్ పోలీసులు వాడుకునేవి, వాటిని తయారు చేయడానికి రూ. 3 వేలు ఖర్చవుతుంది అటువంటిది రూ. 8 వేలకు భూమయ్య అండ్ కో కు వెహికల్స్ కాంట్రాక్టు యివ్వడం జరిగినందున రూ. 10 లక్షల నష్టం సంభవించింది. ముఖ్యంగా జపాన్‌తో యిండస్ట్రీ కొలాబరేట్ అయినప్పుడు 15 మంది ఆఫీసర్లను జపాన్‌కు పంపించడం జరిగింది. 3 సంవత్సరాలపైన అక్కడ వుండి వచ్చారు. అక్కడ నుండి వచ్చాక 11 మంది, హైదరాబాదుకు రాగానే రాజీనామాచేసి వెళ్ళిపోయారు. ఒక్కొక్కరిమీద కనీసం రూ. 3 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. యం. డి. ప్రభుత్వం తప్పక చర్య తీసుకోవాలి. ప్రభుత్వం డబ్బు, ఫ్యాక్టరీ డబ్బు వృధా అయిందా : లేదా ? 400 బస్సుల

స్క్రాప్‌కూడా వున్నది. అమ్మితే టన్ను 10 వేల రూపాయలకు అమ్ముడయ్యేదానిని. రూ. 3 వేల చొప్పున నామినేషన్ బేసిస్‌పైన యిచ్చారు. కొన్ని కాస్ట్‌లీ వస్తువుల విషయంలో కార్మికులు బయటకు తీసుకువెళ్ళకుండా గేటు దగ్గర చెక్ చేస్తారు. ఆఫీసర్స్ విషయంలో చెక్ చేయరు. కొన్ని కాస్ట్‌లీ వస్తువులు కూడా మాయంకావడం జరిగింది.

( ఇంటరప్షన్ )

దీనికి కారకులు ఎవరు ?

చైర్మన్ :— నేను ఇలాంటి ఉపన్యాసాలను ఎలౌ చేయను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు 3 పేజీల రిప్లయ్ యిచ్చారు.

చైర్మన్ :— అది వినడానికి ఈ పద్ధతిలో లేదు. దయచేసి క్లారిఫికేషన్ ఏదయినా వుంటే అడగండి. ప్రతి విషయంలోను డిస్కషన్ కావాలంటే, నేనుమీరు చెప్పేది వినదలచుకోలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, మీరు వినదలచుకోలేదని అంటే అర్థం ఏమిటి ? క్వశ్చన్‌ను ఎందుకు ఎలౌ చేశారు ?

చైర్మన్ :— నేను డిస్కషన్ ఎలౌ చేయలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి , — అధ్యక్షా, నేను నష్టాలు ఎందుకు వస్తున్నాయనే విషయం చెబుతున్నాను. మహేంద్రా అండ్ మహేంద్రా కో., వారితో లాలూచీపడి వారికి యిచ్చారు. చక్కగా పనిచేసే యం. డి ని తీసివేసి, అవినీతికరమైన పనులు చేసే యం. డి కి యిచ్చారు. చక్కగా పనిచేసే వారిని 3 నెలల్లోనే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ప్రొడక్షన్ బాగావున్న దశలో, పనిచేసే యం. డి. ని ట్రాన్స్‌ఫర్ చేశారు. ఎ. పి. స్టీల్స్, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీల విషయంలో ..

చైర్మన్ :— నేను అనుమతి యివ్వడం లేదు. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— నేను చెప్పేది పూర్తిగా వినండి.

చైర్మన్ :— నేను అనుమతి యివ్వడం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) .— అధ్యక్షా, నేను ఒక సజెషన్ యిస్తాను వారు అక్కడ యూనియన్ ప్రెసిడెంట్ కనుక వారికి కొన్ని బాధ్యతలు వుంటాయి. ఎపి స్టీల్స్ వారు, రాశి వారితో మెమోరాండం అఫ్ అండర్‌స్టాండింగ్ కూడా అయ్యాక, గౌరవసభ్యుల యొక్క అభిప్రాయం తెలుసుకొని, మరలా ఎక్స్ పెరిమెంటల్‌గా ఒక సంవత్సరం మంచి ఆఫీసర్‌ను పెట్టి నడపాలనే వుద్దేశంతో, ఆ విధంగా మొదలుపెట్టారు. గవర్నమెంట్ కొనుగోలంతా అక్కడి నుండే చేయాలని అన్నారు. 3 సంవత్సరాల కాలంలో, వన్ ఆఫ్ ది బెస్ట్ యూనిట్‌గా అది ఇన్‌పెక్ట్ అయింది. అందువల్ల ఈ విషయంలో కూడా పునరాలోచన చేసి పబ్లిక్ సెక్టర్‌లో నడిపి, ఎఫిషియంట్ అఫీసర్‌ను వేసే అవకాశం వున్నదా ?

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు :— అధ్యక్షా, పూర్తిగా ప్రైవేటైజేషన్ చేయలేదు. 10 శాతం ఈక్విటీ షేర్స్ ఆల్విన్ వారివి వున్నాయి. వారితో కొలాబరేషన్ చేస్తున్నాము. టెక్నాలజీ అంతా అదే వున్నది. దానికి ఆటోమొబైల్ ఇండస్ట్రీలో అనుభవం వుంది. బ్యాడ్ మేనేజ్‌మెంట్ అంటూ జనార్ధన్‌రెడ్డి గారు చెప్పారు. 1985—86 నుండి ఈ యొక్క లైట్ కమర్షియల్ వెహికల్స్ విషయంలో డిసియం టయోటా వారికి కూడా యిప్పటి దాకా నష్టం వచ్చింది. రూ. 7.39 లక్షలు వారికి నష్టం వచ్చింది. కన్‌సాలిడేటెడ్ మజుదూర్ వారికి రూ. 8. 12 లక్షలు, ఆల్విన్ నిస్సాన్ వారికి రూ. 7 కోట్లు యిప్పటి వరకు నష్టం వచ్చింది. లైట్ కమర్షియల్ వెహికల్స్ వారికి నష్టాలు వస్తున్నాయి. 400 మినీ బస్సెస్ అని వారు చెప్పారు. 283 మినీ బస్సులు చేశాము. 200 లైట్ కమర్షియల్ వెహికల్స్ ఎవరికో యిచ్చామని వారన్నారు. 40 మాత్రమే యిచ్చాము. జపాన్ నుండి ట్రైనింగ్ అయి వచ్చిన వారు 34 మంది కాగా, అందులో 14మంది కంపెనీని వదలి వెళ్ళిపోయినారు. 5 మంది ట్రాన్స్‌ఫర్ అయినారు. మిగతా వారి విషయంలో కేసులు పెడుతున్నాము. స్క్రాప్ విషయంలో రూ. 10 వేలకు బదులు రూ. 3 వేలకు స్క్రాప్ అమ్మాము అని వారన్నారు స్టీల్ టన్ ఒక్కొంటికి రూ. 6 వేలకు వస్తూ వుంటే, స్క్రాప్

విలువ రూ. 10 వేలు, టన్నుకు అనడం సత్య దూరం ఇక్కడ వున్న పరిస్థితులను, ఎంప్లాయీస్‌ను దృష్టిలో వుంచుకొని, ఎంప్లాయీస్‌కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూస్తున్నాము. 660 రోజులు పని చేసిన యన్ యం ఆర్ ఏ ను పర్మనెంట్ చేయాలని, 1—4—1988 నాటికి 660 రోజులు అయిన వారికి అరియర్స్ యివ్వాలనీ కోరగా, వారు ఒప్పుకున్నారు. 2 శాతం ఎంప్లాయీస్ షేర్స్ వుండాలని కోరగా, అందుకు కూడా కంపెనీ ఒప్పుకుంది మెమోరాండం అఫ్ అండర్‌స్టాడింగ్ మాకు అనుకూలంగా వుంది. 26 శాతం వారికి ట్రాన్స్‌ఫర్ చేశాము. ఇది కొలాబరేషన్ మాత్రమే. ఇప్పటికి యిది ప్రభుత్వం చేతిలో వుంది. బోర్డు డైరెక్టర్ ఒకరు మన తరపున వుంటారు. మనకు కాని, మన ఎంప్లాయీస్‌కు కాని నష్టం జరిగితే, మన తరపున వాదించడానికి ఒక వ్యక్తి అక్కడ డైరెక్టుగా వుంటాడు. ఐ డి బి ఐ వారు కూడా దీన్ని అప్రిషియేట్ చేశారు ఎకనమిక్ టైమ్స్‌లో చూడండి.

"On the face of it, the deed is just and reasonable The Union Industries Minister Sri J. Vengal Rao has welcomed the deal, which in his view, is the only way of preventing the closing of Allwyn Nissan A section of his own party men in Andhra Pradesh and the State Unit of INTUC have launched an agitation against what they call privatisation of the public sector undertaking. The State Government has adopted a defensive posture claiming that the deal does not mean privatisation but collaboration with an industrial house experienced in the automotive field. There is no need for hair-splitting The workers must realise that it is in their own interest and not oppose any move designed to guarantee their job. Andhra Pradesh has shown the way The Andhra experiment will be watched throughout the country for obvious reasons."

ఇంత బ్రహ్మాండంగా 'ఎకనమిక్ టైమ్స్'వారు ఎడిటోరియల్ వ్రాశారు. దీనిలో మొత్తం ఎంప్లాయీస్‌కి, ప్రభుత్వానికి ఎటువంటి నష్టం రాని విధంగాచేశాము. రు. 8 షేర్ వాల్యూ ఈరోజు రు. 10 లకు మనము అమ్ముతున్నాము. మనమూ లాభసాటిగా దీనిని ఏర్పాటు చేసుకొన్నాము. దీనిలో ఏజిటేట్ చేయవలసిన అద్భుత్భా

పడవలసిన అవసరం లేదు. ఎంప్లాయీస్ అందరిని పూర్తిగా రక్షించడం జరుగు తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— నేను సిగ్నేటరీని కాదు. కాని ఈ ఇండస్ట్రీ నా నియోజకవర్గంలో నేను ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఆనాటి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిగారి చలవ వల్ల అక్కడ ఇది వచ్చింది. ఏఇండస్ట్రీకి అయినా టీతింగ్ ట్రబుల్ ఉంటుంది. ఎ. పి. స్టీల్స్‌లో నష్టాలు వస్తున్నాయని దానిని ప్రైవేటు వారికి అమ్మేద్దామని ప్రభుత్వం నుంచి సజెషన్స్ వస్తే ప్రతిపక్షాలు అన్నీ ఆనాడు వ్యతిరేకిస్తే దానిని ఆపడం జరిగింది. దాని తరువాత ఎ. పి. స్టీల్స్‌లో కోట్ల రూపా యలు లాభాలు వస్తున్నాయి. ఇది బెస్ట్ టెక్నాలజీ. మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీవారు దీనిని ఇక్కడ రానివ్వకూడదని ప్రయత్నం చేశారన్న విషయం నాకు తెలుసు. అటువంటి వారికి ఈరోజు మనము ఇస్తున్నాము ఇప్పుడే రామచంద్రా రెడ్డిగారు చెప్పినట్లు మంచి ఆఫీసర్‌ను పెట్టి ఇంకా కొన్ని రోజులు ఎక్స్‌పెరమెంట్ చేస్తే మంచిది. ప్రైవేటు సెక్టర్‌లో ఉన్నవి, స్టేట్ సెక్టర్‌లో ఉన్నవాటిల్లో లోపాలు ఉన్నాయని ఇచ్చుకుంటూ పోతే స్టేట్‌కు ఏమి గౌరవం ఉంటుంది. కాని కేవలం ఎవరో చెప్పారు, నష్టాలు వస్తున్నాయి అంటే పెర్మనెంట్‌గా నష్టంకాదు. సర్ సిల్క్‌లో నష్టం వస్తోందని క్లోజ్ చేస్తాము అన్నారు. కోటి రూపాయలు నష్టం అన్నారు. కాని దానివల్ల సంవత్సరానికి సేల్స్‌టాక్స్ రూపములో ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు వస్తుంది. కేవలం నష్టాలు వస్తున్నాయి అనే దృష్టితో చూస్తే సరిపోదు. దీనికి సరయిన అడ్వర్‌టైజ్‌మెంట్ కూడా కావాలి. సక్సెస్ కావడానికి సరయిన స్టెప్స్ తీసుకోవలసిన కర్తవ్యం ప్రభుత్వంపైన ఉంది. అవి అన్నీ పూర్తి చేసి ఫెయిల్ అయితే ఇవ్వడం అంటే అది వేరే విషయం.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— ఇప్పుడు స్టేట్‌మెంట్‌లోనే మంత్రిగారు అన్నారు. "ఇది కేవలం మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీకి ఆల్విన్ నిస్సాన్ యాజమాన్యంలో చోటు కల్పించినట్లు అవుతుందే కాని యాజమాన్యాన్ని పూర్తిగా ప్రయివేటు వ్యక్తులపరం చేయడం జరిగిందని చెప్పడానికి ఏమాత్రం వీలులేదు. ఎందుకంటే వాటాల బదిలీ జరిగిన తరాత కూడా మాతృసంస్థ అయిన హైదరాబాదు

ఆల్విన్ లిమిటెడ్‌కు సుమారు 10 శాతం మేర ఈక్విటీ వాటాలు ఉంటాయి. ఆల్విన్ నిస్సాను లిమిటెడ్‌లో, హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్‌కు 5 శాతంమేర ఈక్విటీ వాటాలు ఉన్నంతకాలం డైరెక్టర్ల బోర్డులో డైరెక్టర్‌గా ఒకరిని నామినేట్‌చేసే హక్కు హైదరాబాదు ఆల్విన్ లిమిటెడ్‌కు ఉంటుంది" అని మంత్రిగారు చెప్పారు. It is nothing but the management of public money It is not? దాదాపు రు. 4 24 కోట్లు పెట్టుబడి పెట్టి రు 50 కోట్ల ప్రాజక్టును హేండోవర్ చేసి మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ పరం చేయడం లేదని చెప్పడం is it not handing over to the private management ? I am asking a pertinent question

Chairman — I will allow only one question, This is the rule,

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— ఈ సబ్జక్టు వదలివేయండి బాగుంటుంది. మీకు ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వ పరంగా ఉంచుకోవలసిన అవసరం కూడా తెలియనట్లుగా ఉంది. మీ ముఖ్యమంత్రిగారు గుత్తపెట్టుబడిదారుల గురించి అంటూ ఉంటారు. మహేంద్ర అండ్ మహేంద్ర గుత్తపెట్టుబడిదారులు కాదా ! మరి మీ ముఖ్యమంత్రి గారు ఈ ఫ్యాక్టరీని వారికి ఎందుకు ఇస్తున్నారు ? ఎ పి. హెవీ మిషనరీస్‌లో రు. 5 కోట్లు నష్టం వచ్చింది. దానిని ఎందుకు ఇవ్వడంలేదు ? రిపబ్లిక్ ఫోర్జ్‌లో రు. 2 కోట్లు నష్టం వచ్చింది. ఆ ఫ్యాక్టరీను ఎందుకు ఇవ్వడం లేదు. ఆల్విన్ నిస్సాన్‌ను మాత్రమే ఎందుకు ఇలా చేస్తున్నారు ? మరి ఇదికూడా చెప్పాలి

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు .— మహేంద్ర అండ్ మహేంద్రకు హేండోవర్ చేయలేదు. వారిని పార్టనర్స్‌గా తీసుకోవడం జరుగుతోంది. ఎందుకంటే 26 శాతం ఆఫ్ ఈక్విటీ షేర్స్ వారు తీసుకుంటున్నారు. బుక్ వాల్యూచూస్తే షేర్ వాల్యూ రు. 1-73 పైసలు ఉంది. అటువంటిది రు 10 లకు మనము అమ్ముతున్నాము. రు. 24 కోట్లు అంటే బేంక్స్‌కి మొత్తం రీపే చేయవలసిన లోన్స్, మనము పెట్టుబడి పెట్టలేదు మనం 51 శాతం పెట్టాము ఈక్విటీ షేర్స్ మనము లోన్స్ తీసుకున్నాము. కాబట్టి వారికి ఈరోజు దీనిని హేండోవర్ చేయడంలేదు. వారిని పార్టనర్స్‌గా తీసుకుంటున్నాము, వారి యాజమాన్యాన్ని సక్రమంగా నడప

మంటున్నాము. మన డైరక్టర్ అక్కడ ఉంటారు మన ఇంటరెస్ట్స్ సక్రమంగా కాపాడబడతాయి.

( ఇంటరప్షను )

శ్రీ పి. జనార్ధనరెడ్డి .— నిజాం షుగర్ ఫ్యాక్టరీ రు. 10 కోట్ల నష్టాలలో ఉంది. డి. బి. ఆర్. మిల్స్ మీకు కావలసిన వ్యక్తికి ఇచ్చారు.

( ఇంటరప్షన్ )

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నన్ను మాట్లాడ మన్నారు కదా ! సీతారాంగారు మంత్రిగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు.

Sri T, Seetharam (Amadalavalasa) .— Sir, I am a signatory

శ్రీ ఎ. నరేంద్ర :— సీతారాంగారు మాట్లాడటానికి వీలులేదు. మీరు వారికి పర్మిషన్ ఇచ్చినప్పుడు వారిని మాట్లాడమనండి.

( ఇంటరప్షన్)

సభను ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రపంచంలోకల్లా తానే లెఫ్టిస్టును అని చెప్పుకుంటూ ప్రయివేట్ వారికి కంపెనీలను ధారాధత్తం చేస్తున్నారు. ఇది ఏమి పాలసీ ? ఉ॥

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, అతడిని గోడవ చేసే వారికి ఈ సభలో మాట్లాడే అవకాశం వస్తుంది. సైలెంట్‌గా వుంటే రాదు. అధ్యక్షా, మీరు నాకు అవకాశం యిచ్చారు. రేపటి నుండి నేను అరచే విధానాన్నే ఎడాప్ట్ చేస్తాము. వారు ఒకవైపు అరుస్తూ వుంటే, మీరు సైలెంట్‌గా వుండి, నన్ను మాట్లాడమంటున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర :— వారు మహేంద్ర అండ్ మహేంద్ర వారిని పార్టనర్స్‌గా తీసుకున్నట్లు, వారికి పూర్తిగా యాజమాన్యం అంటగట్టలేదని చెబుతున్నారు.

కిటుకంతా అక్కడే వున్నది. సర్ సిల్క్ విషయంలో కూడా 3 శాతం షేర్లు మాత్రమే బిర్లాలు పెట్టుకొని 28 శాతం కంటే ఎక్కువ షేర్లను ప్రభుత్వం పెట్టుకొని వున్నప్పుడు సర్ సిల్క్ కంపెనీని బిర్లాలు ముంచివేశారు. గవర్నమెంట్ ఆల్కాహల్ కంపెనీని కూడా బిర్లాలు ముంచివేసి ఆ కంపెనీని జేబులో వేసుకొని వెళ్ళిపోయారు. చివరకు ఏమి అయింది? అధ్యక్షా, యిబ్బంది అది ఎక్కడ వస్తుందనేది ఈ సభ దృష్టికి తీసుకురావలసి వున్నది కనుక, యిదంతా చెప్పవలసి వస్తున్నది.

చైర్మన్ :— నరేంద్రగారు, అసలు విషయంలోకి రండి.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, పార్టనర్ షిప్ తీసుకున్నామని అన్నారు పార్టనర్ షిప్ వల్ల వచ్చే యిబ్బంది ఏమిటో, జరిగేది ఏమిటో మనవి చేస్తున్నాను

చైర్మన్ :— మీకు ఏదయినా అనుమానం వుంటే అడగండి.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నాకు యిదే అనుమానము. అనుమానానికి బ్యాక్ గ్రౌండ్ ను చెప్పుకోకపోతే ఎట్లా? మీరే ప్రశ్న అడిగి, సమాధానం రాబట్టుకుంటే సరిపోతుంది కదా. మేము ఏదన్నా యిర్రెలెవెంట్ గా మాట్లాడితే అభ్యంతరం చెప్పండి. ఈ విషయంలో వున్న సమస్య ఏమిటో వివరిస్తున్నాను.

చైర్మన్ :— రూల్స్ ప్రకారం మాట్లాడకండి ఉపాన్యాసాలలోకి పోతే ఎలా?

శ్రీ ఎ నరేంద్ర :— అధ్యక్షా, ప్రశ్న రూపంగానే, మీ ద్వారా అడుగుతున్నాను.

చైర్మన్ :— సర్ సిల్క్ మొదలైన విషయాలన్నీ ఈ సందర్భంగా తీసుకువస్తే ఎలా?

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, నన్ను ప్రశ్నించనివ్వండి. మీరే అడుగుతూ వుంటే ఎలా? ఈ విషయంలో ప్రభుత్వం ఏమి గ్యారంటీ యిస్తుంది? బిర్లా మేనేజ్ మెంట్ లో బోర్డు డైరెక్టర్లను ముగ్గురిని వేసుకున్నారు. మనం వారిని ఇన్ ఫ్లుయెన్స్ చేసి సాధించిందేమి లేదు. జీరో. మీరు శలవిచ్చారు, బోర్డు ఆఫ్

డైరెక్టర్లుగా ప్రభుత్వం తరపున ఒక వ్యక్తిని వేస్తున్నామని. దాని వల్ల సాధించేది ఏమిటి ? మేనేజ్‌మెంట్ అంతా ప్రభుత్వం నియమించిన వ్యక్తి చేతిలోనే వుండబోతున్నదా ? లేదా 15 శాతం యీక్విటీ షేర్స్ యిచ్చిన మహేంద్ర అండ్ మహేంద్ర వారికే మేనేజ్‌మెంట్ యివ్వబోతున్నారా ? నేను స్పెసిఫిక్ క్వశ్చన్ అడుగుతున్నాను. (2) ఇక్కడ నష్టాలు వస్తున్నాయని అన్నారు. నష్టాలు రావడానికి కారణం ఏమిటి ? లైట్ వెహికల్స్‌ను మాన్యుఫాక్చర్ చేసే కంపెనీలు ఎన్నయితే వున్నాయో, అన్ని కంపెనీలలో కూడా నష్టాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అన్ని రంగాలలోను మనకు నష్టం వస్తూ వుంది. ప్రభుత్వం నడుపుతున్న అన్ని రంగాలలో నష్టం వస్తున్నది కనుక, ప్రభుత్వాన్ని కూడా యింకొకరికి కట్టబెట్టబోతున్నారా ? ప్రభుత్వం నడుపుతున్న అన్ని కార్పొరేషన్లు, ఒకటో రెండో తప్ప. అన్నీ నష్టాలలోనే నడుస్తున్నాయి ఆ కార్పొరేషన్లు కూడా రేపు, ఆల్విన్ నిస్సాన్ మాదిరిగా ప్రయివేట్ వారికి అంటగట్టబోతున్నారా ? ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌కు పోగానే వర్కర్స్ పైన హెరాస్‌మెంట్ మొదలు పెట్టడం అనేది స్వాభావికంగా మనం నిత్యం చూస్తూ వున్న విషయం. ప్రభుత్వమే చేతులు దులుపుకుని, ఎవరికో కట్టబెడితే, వారు కార్మికులకు యిచ్చే ప్రొటెక్షన్ ఏమిటి ? అన్నీ యిస్తామని సభలో చెబుతున్నారు. 3 శాతం షేర్సు అంటగడితే, దాదాపు 45 శాతం ప్రభుత్వ షేర్స్ వుండగానే, మెజారిటీ షేర్స్ ప్రభుత్వానికి వున్నప్పుడు, ఈ అధికారం ప్రభుత్వానికి ఎవరిచ్చారని అడుగుతున్నాను. 45 శాతం పబ్లిక్ షేర్స్ వున్న కంపెనీని, ప్రయివేట్ యాజమాన్యానికి అంటగట్టే అధికారం మీకు ఎవరు యిచ్చారు ? ఇందులో 15 శాతం షేర్స్ జపాన్ వారివి కూడా వున్నాయి. 45 శాతం షేర్ హోల్డర్స్‌ను మీరు నీట ముంచుతున్నారని మనవి చేస్తున్నాను. ఈ విధానం సరి అయింది కాదు. పెద్దలు సలహా కూడా యిచ్చారు. ఎ. పి. స్టీల్స్ విషయంలో విషయంలో యాజమాన్యానికి యిస్తే కష్టమవుతుందని అందరూ రిక్వెస్ట్ చేసిన మీదట ప్రభుత్వంలోనే వుంచి నడిపించమని కోరగా, అందుకు ప్రభుత్వం ఒప్పుకొని నడపడం జరిగింది. ఇప్పుడు అది లాభాల్లో వుంది. అదే విధంగా దయచేసి దీన్ని కూడా అదే విధంగా కన్సిడర్ చేసి ప్రభుత్వ ఆఫీసర్‌ను ఎపాయింట్ చేసి కంపెనీని నడిపే ప్రయత్నాన్ని లమరు చేయవలసిందిగా నేను సభాముఖంగా మనవి చేస్తున్నాను.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు :— అధ్యక్షా, ఇప్పటివరకు 5009 లైట్ వెహికల్స్‌ను మాన్యుఫ్యాక్చర్ చేశారు. అందులో 4937 అమ్మినాము. రూ. 10 కోట్ల పైన నష్టం వచ్చింది. 4000 వెహికల్స్‌ను తయారు చేస్తే ఈ సంవత్సరం రూ. 11.51 కోట్లు నష్టం వస్తుందని అంచనా. 3,300 వెహికల్స్‌ను చేస్తే 10.53 కోట్ల రూపాయలు నష్టం, 3,600 వెహికల్స్‌ను మాన్యుఫ్యాక్చర్ చేస్తే రూ. 10 95 కోట్లు అంటే దాదాపు 11 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని అంచనా వేయడం జరిగింది. కారణం ఏమిటంటే, యింపోర్ట్ డ్యూటీ పెరగడం, 'యెన్' విలువ పెరగడం, సబ్సిడీని 34 శాతం యిస్తామని చెప్పి 24 శాతానికి తగ్గించడం, లైట్ కమర్షియల్ వెహికల్స్‌కు మార్కెట్ లేకుండా పోవడం, కాంపిటీషన్ ఎక్కువ కావడం మొదలైనవి. మనం 10 వేల వెహికల్స్‌ను మ్యాన్యుఫ్యాక్చర్ చేయాలంటే రూ. 100 కోట్లు కావలసి వుంటుంది. ఆనాడు 54 కోట్లు అనుకున్నా, పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. ప్రభుత్వం యిచ్చేటటువంటి సేల్స్‌టాక్స్ సబ్సిడీని మార్చి తరువాత తీసివేయడం జరిగింది.

In the White Paper on Public Sector Undertakings being recast on loss making units, the Draft Paper says

' It will not be possible to apply general remedies across the Board and possible options can be explored like modernisation, revamping while capital restructuring can be undertaken as one time exercise in some cases. In case however, none of the alternatives appear feasible, the Government can consider closure of the units along with measures to compensate retrenched employees '

ఈ విధంగా వున్నప్పుడు మనం ఎంప్లాయీస్‌కు మంచి చేద్దామనే ఉద్దేశంతో పార్టనర్‌షిప్ తీసుకొని లాభాలలో నడిపించాలని అనుకుంటున్నామే కాని, ఇందులో మరే యితర వుద్దేశం లేదు. ప్రయివేటైజేషన్ చేయాలనే వుద్దేశం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, ఇదివరకు శాసనసభలో ఇచ్చిన సమాధానాన్నే తిరిగి చదవడం అర్ధరహితం. కాబట్టి వారు ఏదయినా సమాధానంలో మార్పు వుంటే మనవి చేస్తే సంతోషిస్తాను,

గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణ, మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడ కుండుట గూర్చి

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, కొలాబరేషన్‌గా తీసుకుంటే బాగా నడుస్తుందనే వుద్దేశంతో చేస్తున్నాము, 10 శాతం షేర్స్ వుంటున్నాయి పూర్తిగా మనం యివ్వడం లేదు. నరేంద్ర గారు 'తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కార్పొరేషన్లన్నీ నష్టాలతో నడుస్తున్నాయి' అని. ఒకటో, రెండో తప్ప అన్ని కార్పొరేషన్లూ లాభాలతో నడుస్తున్నాయి. ఆర్ టి సి కి 30 కోట్ల రూపాయల నష్టం నుండి, రూ. 30 కోట్ల లాభాలలోకి వచ్చింది ఇందులో లాభాలు రావడానికి వీలు పడదు. లాభాలు రావాలనే వుద్దేశంతో కొలాబరేషన్‌ను తీసుకురావడం జరిగింది.

( ఇంటర్రప్షను )

శ్రీ పి. జనార్దనరెడ్డి :— అధ్యక్షా, నష్టాల విషయంలో ఒక హౌస్ కమిటీని వేయాలి.

(2) గుంటూరు జిల్లా మండపాడు సంఘము అధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణను గూర్చి మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడకుండుటను గూర్చి :—

హోంశాఖ మంత్రి డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, సత్తెనపల్లి పోలీసు సబ్ డివిజన్‌లోని, మేడికొండూరు మండలం పరిధిలో వున్న మండపాడు గ్రామనివాసి, రంగారావు కుమారుడు అయిన 50 సంవత్సరాల శ్రీ నర్రా రామకృష్ణారావు మండపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 1987 లో అధ్యక్షునిగా ఎన్నిక అయ్యారు. ఈయనకు ముందు ఆ సహకార సంఘానికి గుదిబండ్ల సాంబిరెడ్డి అధ్యక్షులుగా వుండేవారు. ఆ సంఘ వేతన కార్యదర్శి శ్రీ వేమూరి వాంఛారయ్య ఆ సహకార సంఘపు మునుపటి ప్రెసిడెంటుకు మద్దతునిస్తున్నారు. నర్రా రామకృష్ణా

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయము : గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎస్. రామకృష్ణారావు అపహరణ మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడకుండుట గూర్చి

రావు ఆ సంఘ అధ్యక్ష పదవిని చేపట్టినప్పటి నుండి మునుపటి అధ్యక్షులు, వేతన కార్యదర్శి కుమ్మక్కయి చేసిన ఆ సంఘం నిధుల దుర్వినియోగానికి సంబంధించి అనేక కుంభకోణాలు వెలుగులోకి వచ్చాయి. విచారణ తరువాత వేతన కార్యదర్శిని సస్పెండ్ చేశారు. కానీ ఆయన హైకోర్టు నుండి స్టే తెచ్చుకుని బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆ సంఘం రికార్డులను అప్పగించడానికి వేతన కార్యదర్శి సుముఖంగా లేరు. ఆమేరకు 28—1—1988 న నర్రా రామకృష్ణారావు వేతన కార్యదర్శిపై జిల్లా సహకార అధికారికి ఒక నివేదికను పంపారు. జిల్లా సహకార అధికారి వేతన కార్యదర్శిపై విచారణకు ఉత్తర్వులు చేశారు. 29—1—1988 న జరిగిన ఆ సంఘపు డైరెక్టర్ల సమావేశంలో, రికార్డులు గుంటూరులో వున్నాయని, వాటిని గుంటూరులోనే అప్పగిస్తానని వేతన కార్యదర్శి ప్రెసిడెంటుకు తెలియజేశారు.

నర్రా రామకృష్ణారావు 29—1—1988 తేదీ సాయంత్రం గుంటూరు వెళ్ళారు. కొంతమంది మండపాడు గ్రామస్థులు గుంటూరులోని బ్రాడీపేట రెండవలైను దగ్గర నర్రా రామకృష్ణారావు వేతన కార్యదర్శితో కలిసి వుండడం 29—1—1988 రాత్రి సుమారు 9 గంటలకు చూశారు. ఆ తరువాత మరికొంత మంది గ్రామస్థులు గుంటూరు రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం మీద రామకృష్ణారావు వుండడం చూశారు. అయితే వేతన కార్యదర్శి రైల్వేస్టేషను దగ్గర కనబడలేదు. నర్రా రామకృష్ణారావు మండపాడు చేరలేదు. దానిమీద, రెండు రోజుల తరువాత రామకృష్ణారావు కుమారుడు నర్రా సురేష్ తన తండ్రి కన్పించడంలేదని గుంటూరులోని అరండల్‌పేట పోలీసుస్టేషనులో రిపోర్టు యిచ్చారు. ఆరిపోర్టులో తన తండ్రికి సహకార సంఘంలోని అతని ప్రత్యర్థులకు మధ్య వున్న విభేదాలను గురించి పేర్కొన్నారు. కానీ తన తండ్రి కనిపించకపోవడానికి బాధ్యులయిన ఎవరి పేరును నిర్దిష్టంగా తెలియజేయలేదు. అరండల్‌పేట పోలీస్‌స్టేషనులో 31—1—88 న మనిషి కనబడుట లేదు అనే సెక్షన్ క్రింద నెం. 30/88 నేరంగా ఒక కేసును రెజిష్టరు చేశారు. ఇది ఒక సంచలనాత్మకమైన కేసు అయినందువల్ల మొదటి నుండి గుంటూరు పట్టణ డెప్యూటీ సూపరింటెండెంటు. పోలీసు సూపరింటెండెంటు ఈ కేసు దర్యాప్తును జాగ్రత్తగా పరవేక్షిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు నిమిత్తం ప్రత్యేకంగా, ఒక ప్రత్యేక

బృందాన్ని వేయడం జరిగింది. తప్పిపోయిన రామకృష్ణారావు వినుకొండలో వున్నారని సమాచారం రావడంతో ఆ ప్రాంతంలోను, మాచర్లలో వున్నారని పుకార్లు రావడంతో అక్కడ కూడా విచారణ చేయడం జరిగింది. శ్రీ రామకృష్ణారావు ఫోటోలను విస్తారంగా అక్కడి ప్రజలకు చూపించి, కరపత్రాలను పంపిణీ చేసి విచారించడం జరిగింది. గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని అందరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లకు రేడియో మెసేజ్‌ల ద్వారా సమాచారాన్ని అందజేయడం జరిగింది. కనిపించని వ్యక్తి వివరాలను అన్ని ప్రముఖ వార్తా పత్రికలలోను ప్రచురించి, ఆకాశవాణి, దూరదర్శినిలలో ప్రకటించడం జరిగింది. ఆయన ఒకసారి నల్గొండ మరొకసారి బాపట్ల-లో కనిపించారని సమాచారం అందగానే ఈ రెండు సందర్భాలలో గుంటూరు పోలీసు సూపరింటెండెంట్ ప్రత్యేక బృందాలను పంపించినప్పటికి ఆయనను కనుగొనలేకపోయారు. తదుపరి ఈ కేసును సి. బి. సి ఐ డి వారికి అప్పగించడం జరిగింది. ఇంతవరకు ఆ వ్యక్తి ఆచూకి దొరకలేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సి బి సి ఐ డి వారు దర్యాప్తును ఇంకా కొనసాగిస్తూనే వున్నారు. ప్రతిపక్ష వర్గానికి చెందినవేయని కార్యదర్శి, ఇతర డైరెక్టర్లు, మాజీ ప్రెసిడెంటు వారందరికి ఈ నేరంలోగల ప్రమేయాన్ని తెలుసుకోవడానికి, పోలీసులు తీవ్రంగా ప్రశ్నించినప్పటికి ఎటువంటి ఆధారాలు దొరకలేదు.

డాక్టర్ యం. యస్. యస్. కోటేశ్వరరావు (మంగళగిరి):—అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం యిచ్చిన రిపోర్టులోనే వీరికి ప్రత్యర్థులు వున్నారని, అంతకుముందు ఎన్నికల వివాదాలు వున్నాయని, పెయిడ్ సెక్రటరీకి, ఈయనకు, అంతకు ముందు వున్న ప్రెసిడెంటుకు గొడవలు వున్నాయని, ఒప్పుకోవడం జరిగింది. తదుపరి ఈయన కుమారుడు యిచ్చిన రిపోర్టులో తన తండ్రి కనిపించక పోవడానికి బాధ్యులైన వారి పేర్లను నిర్దుష్టంగా తెలియచేయలేదని అన్నారు. ఆయనకు ప్రత్యర్థులు వున్నారు. ఆనాటి సొసైటీ మీటింగులో తీవ్ర ఘర్షణ జరిగింది. ఘర్షణ జరిగిన తరువాత గుంటూరులో రికార్డులను అప్పగిస్తానని పిలిచినటువంటి యిన్‌ప్రెసిడెంట్‌ను కోట్ చేస్తూనే

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయము :
గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణ, మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడ కుండుట గూర్చి

ఆయన కుమారుడు రిపోర్టును యిచ్చినప్పుడు, ఎవరి పేరును నిర్దుష్టంగా తెలియజేయ మనడం సమంజసం కాదు. ఆయన కుమారుడు యిచ్చినరిపోర్టును రీప్లేస్‌చేసి పోలీసు వారు వేరొక రిపోర్టును పెట్టడం జరిగింది అదే విధంగా బాధ్యులైన వారి పేర్లను వ్రాయనప్పటికీ, దీనికి కారకులు ఎవరు. ఆయనకు ఎటువంటి ప్రత్యర్థులు వున్నా రనేది కనీసం డిపార్ట్‌మెంట్ వారయినా తెలుసుకొని, వారిని యింటరాగేట్ చేసి తగిన చర్యలు తీసుకొని. వారిని కస్టడీలోకి తీసుకొని వుంటే ఆయన బ్రతికి వుండీ, మరణిం చిందీ ప్రభుత్వానికి తెలిసివుండేది. అలాంటిది లేకుండా, చాలా నిర్లక్ష్యంగా, నిర్లి ప్తంగా అక్కడి అధికారులు వుండడం వల్ల ఆరు మాసాలు గడిచినప్పటికీ, యింత వరకు ఆ వ్యక్తి ఆచూకీ తెలియకుండా పోయింది కనుక ప్రభుత్వం, ఈ నిర్లక్ష్యానికి బాధ్యత వహించిన అధికారుల మీద చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎవ రయితే ప్రత్యర్థులు ఈయొక్క కిడ్‌నాప్‌కి కారకులో, వారిని ప్రభుత్వం యిప్పటి కయినా కస్టడీలోకి తీసుకొని యింటరాగేట్ చేస్తే, ఆయన ఆచూకి తెలుస్తుంది. ఆ విధమైన చర్య ను ప్రభుత్వం తీసుకుంటుందా ?

డాక్టర్ కె. శివప్రసాదరావు .— అధ్యక్షా, తప్పిపోయిన రామకృష్ణారావు గారికి రాజకీయ ప్రత్యర్థులు వున్నారని యింతకుముందే మనవి చేశాను. అదేవిధంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వారి విషయం కూడా బయటకు తీసుకువచ్చి నందువల్ల కూడా ఆయనకు ప్రత్యర్థులు వున్నమాట వాస్తవం. ఆ ప్రత్యర్థి వేతన కార్యదర్శి అనికూడా తెలియజేశాను. ఈకేసు విషయంలో, ప్రత్యర్థి నాంచారయ్యను పోలీస్ స్టేషన్‌కు పిలిచి యింటరాగేట్ చేశాము. తగిన సమాధానం రానందున వదలి వేయడం జరిగింది. అరండల్‌పేట పోలీస్ స్టేషన్ డి. యస్ పి, చేసిన విచారణలో పూర్తి సమాచారం అందనందున ఈ కేస్‌ను సి బి సి ఐ డి కి అప్పచెప్పడం జరిగింది. ఇంకా ఆచూకీ కొరకు కృషి జరుగుతూనే వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డాక్టర్ కె వీరయ్య :— అధ్యక్షా, రామకృష్ణారావుకు రికార్డులను అప్ప [illegible] సాంబిరెడ్డి, ఆయనను గుంటూరు తీసుకొని వచ్చారు.

ఆ తరువాత ఆయన కనబడటం లేదు. ఆ వ్యక్తులమీద తీవ్ర ఆరోపణలు, అను మానాలు వున్నప్పుడు పోలీసులు ఆ యిద్దరినీ సరిగా యింటరాగేట్ చేయలేదు. వారికి పోలీసులకు మధ్య లాలూచి వున్నది. ఆ పోలీస్ ఆఫీసర్లమీద నాకు నమ్మకం కల గడం లేదు. వారిని సస్పెండ్ చేయడం గాని, లేదా తగిన చర్య తీసుకోవడం కాని చేయాలి. వారికి, పోలీస్‌వారికి సంబంధం వుందనేది నా అనుమానం. సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, సాక్ష్యాధారాల ప్రకారం మాజీ ప్రెసిడెంట్‌కు, వేతన కార్యదర్శికి, రామకృష్ణారావుకు మధ్య తగవులు, శత్రుత్వం వున్నమాట వాస్తవం. నిధుల దుర్వినియోగానికి సంబంధించి రికార్డులను అంద జేయక పోవడం, 29-1-1988 నాడు జరిగిన సమావేశంలో ఘర్షణ జరగడం అనేవి వాస్తవం. దాని విషయంలో 29, జనవరినాడు రికార్డులను అందజేస్తామని గుంటూ రుకు తీసుకువెళ్ళినమాట కూడా వాస్తవమేనని మనవి చేస్తున్నాను. అయితే పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కేసురిజిష్టర్ అయినతరువాత నాంచారయ్యను, సాంబిరెడ్డిని స్టేషన్‌కు పిలిపించడం జరిగింది. ఇంటరాగేషన్ సక్రమంగా జరిగింది. కాని గౌరవసభ్యులు కోరినట్లు సమాచారం రాబట్టాలంటే వారిపై చర్య తీసుకోవాలనడం సరిగాదు. సరిగా సమాచారం రాబట్టలేదనడం కూడా సరికాదు. సరిగా సమాధానం రాబట్టాలనే వుద్దే శంతోనే కేసును సి బి సి ఐ డి కి అప్పగించడం జరిగింది.

శ్రీ పిహెచ్. జయరాంబాబు (గుంటూరు-2) :— అధ్యక్షా, ఈ కేసు విష యంలో పోలీస్‌లు సరిగా చర్య తీసుకోలేదని కొంతమంది సభ్యులు అన్నారు. కానీ పోలీసులు, మాజీ ప్రెసిడెంటును పెయిడ్ సెక్రటరీని యిల్లీగల్ కన్‌ఫైన్‌మెంట్‌గా లాలాపేట, మరియు అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో చాలా ఎక్కువగా హెరాస్ చేశారు. తదుపరి సిబిసిఐడి కి కేసును అప్పచెప్పడం జరిగింది. కేసు గుంటూరులో రిజిష్టర్ అయితే, హైదరాబాదుకు పిలిపించి విచారణ జరుపుతామనడం ఏమి న్యాయం ? గుంటూరు ప్రక్కనే మండపాడు వున్నందున, అక్కడి విషయాలన్నీ మాకు తెలుసు.

పోలీసుల హెరాస్‌మెంట్ ఎక్కువగా వున్నందున, కొంత తగ్గించ వలసిందిగా కోరుతున్నాను

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, దీనిలో ప్రత్యక్షంగా కానివ్వండి, పరోక్షంగా కానివ్వండి, వేతన కార్యదర్శికి, మాజీ ప్రెసిడెంటుకు సంబంధం వుండ వచ్చుననే మాట అందరూ ఒప్పుకున్న సత్యం. అయితే గౌరవ సభ్యులు కొందరు అసలే పట్టించుకోలేదనీ, నిర్లిప్తంగా వున్నారనీ అంటున్నారు. కొంత మంది గౌరవ సభ్యులు హెరాస్‌మెంట్ ఎక్కువగా వుందంటున్నారు ఎక్కువగా హెరాస్ చేయ డం లేదు. కానీ విచారణను పకడ్బందీగా జరిపిస్తున్నాము. స్థానిక పోలీసుల ద్వారా సమాచారం సరిగా రాకపోవడం వల్ల స్పెషల్ పార్టీలను వివిధ ప్రాంతాలకు పంపించ టం జరిగింది. కానీ ఆ వ్యక్తి ఆచూకీ దొరకలేదు ఆచూకీ కొరకు తీవ్ర కృషి జరుగుతున్నదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాము.

డాక్టర్ కె. వీరయ్య :— అధ్యక్షా, రామకృష్ణారావు గారి అబ్బాయి యిచ్చిన ఒరిజినల్ రిపోర్టును మాయం చేసి, యింకొకటి పెట్టారనేది నా ఆరోపణ.

డాక్టర్ కె. శివప్రసాదరావు: —అధ్యక్షా వారికుమారుడు సురేష్‌యిచ్చినరిపోర్టును ఏ మాత్రం మాయం చేసినా, స్థానిక పోలీసులు ఏమైనా పక్షపాత ధోరణితో వ్యవహ రించినా వారి మీద విచారణ జరిపి శిక్ష పడే విధంగా చేస్తామని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, యిప్పుడు సత్యనారాయణ, తన కుమారునితో కూడా కనపడకుండుటను గూర్చి చెబుతాము.

ఉ॥ 11-50

కరీంనగర్ జిల్లా, గోదావరి ఖని 2టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టరుగా పని చేస్తున్న శ్రీ పి. సత్యనారాయణ 2-3-1988 వ తేదీన తమ యొక్క క్యాజు వల్ లీవును వుపయోగించుకోవడం కోసం 1-3-1988 వ తేదీ మధ్యాహ్నం నుండి పోలీస్ స్టేషన్ వదలివెళ్ళారు. 1-3-1988 వ తేదీ రాత్రి కరీంనగర్‌లో తమ

గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణ, మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడ కుండుట గూర్చి

కుటుంబ సభ్యులతో వున్న తరువాత 2-3-1988 వ తేదీన ఉదయం తన కుమారుడు తులసీరాజ్‌ను వెంటబెట్టుకొని ఆదిలాబాద్ వెళ్ళడం జరిగింది.

శ్రీ సత్యనారాయణ తన విధులను గైరు హాజరు అవుతున్నారనే విషయముపై గోదావరిఖని - 2 టౌను పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, కరీంనగరు పోలీసు సూపరింటెండెంటుకు 22-3-1988 వ తేదీన ఒక నివేదికను పంపారు. ఈ మధ్యకాలంలో వారి ఆచూకి తెలియడం జరగలేదు. సబ్ ఇన్‌స్పెక్టర్, ఆయన కుమారుడు కనిపించకపోవడం, వారిని గురించిన సమాచారం ఏదీ తెలియకపోవడంమూలంగా, దర్యాప్తు జరపవలసిందిగా కరీంనగర్ పోలీసు సూపరింటెండెంటు ఆదేశాలు జారీచేసి 1-4-1988వ తేదీన మనిషి కనిపించకపోవడం నేరంపై 38/88లో కేసును రిజిష్టరు చేయడం జరిగింది. దర్యాప్తు చేపట్టడం జరిగింది.

సి. ఐ. డి. విభాగంలోని డి. ఎస్. పి. ఆధిపత్యం క్రింద ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడమయింది. గోదావరిఖని, కరీంనగరు, కోరుట్ల, మంచిర్యాల బోత్, ఆదిలాబాద్, ఇతర స్థలాల్లో సమగ్రంగా విచారణ చేయడం జరిగింది. పింఛను పొందడంకోసం చట్టరీత్యా వారసత్వ ధ్రువపత్రం సమర్పించడానికి సబ్ ఇన్‌స్పెక్టరు గాని ఆయన కుమారుడు గాని ఆదిలాబాద్, సబ్ ట్రెజరీ, కార్యాలయం సందర్శించ లేదని విచారణలో తేలింది. కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరును సన్నిహితంగా ఎరిగి వున్న పెక్కుమంది పోలీసు అధికారులను, ప్రజలను కలుసుకొని ప్రత్యేక బృందం విచారించింది. ఎవరుగానీ సమాచారం ఏదీ ఇవ్వలేకపోయారు. ఈ సబ్ ఇన్‌స్పెక్టరు అతివాదుల హత్యా జాబితాలో లేడని కూడా దర్యాప్తులో తేలింది.' ధనం ఆదా చేసు కోవడానికి ఈయన లారీల్లోను, ప్రయివేటు వాహనాల్లోను సాధారణంగా ప్రయాణం చేస్తుంటారని అందిన సమాచారం ఆధారంగా కోరుట్ల, కరీంనగరు, ఇతర స్థలాల్లోని పెక్కు లారీ డ్రైవర్లను, జీపు డ్రైవర్లను విచారించినా కూడా ఫలితం లేకపోయింది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. రామిరెడ్డి ప్రోద్బలంపై సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్య నారాయణ ఆయనకుమారుని నిర్బంధంలో ఉంచాలనిఒక వార్తాహరునిద్వారా నమ్మదగిన

గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎన్. రామకృష్ణారావు అపహరణ, మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడ కుండుట గూర్చి

సమాచారం రావడంతో అది కూడా విచారణ చేయడం జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఇంటిని రైట్ చేయడం జరిగింది. కానీ అచూకీ తెలియలేదు.

కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరును కనుగొనడానికి ఎన్నో విధాలుగా కృషి చేయడం జరిగింది. కానీ ఉపకరించే సమాచారం అందలేదు. అయితే ఇంకా కృషి జరుగు తూనే వుంది.

కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరు 1988 మార్చి నెల జీతాన్ని 1988 ఏప్రిల్ నెల రోజువారీ భత్యాన్ని వారి కుటుంబానికి సహాయంగా యివ్వడం జరిగింది అంగాక భార్యకు ఒక 1,000/- రూపాయల ఆర్థికసహాయాన్ని ఇవ్వడంజరిగింది 10-9-1987 వ తేదీ ఆర్థికశాఖ జి. ఓ. ఎం. ఎస్. నెం. 241 ప్రకారం కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరు భార్య నుండి నష్ట పరిహారపు బాండు తీసుకొని అంగాక జీ. పి ఎఫ్. సెలవు నగదు వంటి చెల్లింపులు చేయడానికి కరీంనగర్ ఎస్. పి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నారు. పైన తెలియజేసిన జి. ఓ. ననుసరించి సబ్ ఇన్‌స్పెక్టరు కనిపించకుండా పోయిన తేదీ నుండి ఒక సంవత్సరం కాలం తరువాత పింఛను, ఇతర పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు విషయాలను పరిశీలించడం జరుగుతుంది. కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరు భార్య తన పిల్లలతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన అల్లుడి వద్ద ఉంటున్నారు.

ఈ విషయమై గత శాసన సభ సమావేశాలలో 5-4-1988 వ తేదీన జీరో అవరులో నేను వివరణ ఇచ్చాను. కనిపించని సబ్ ఇన్‌స్పెక్టరు భార్య కుష్టువ్యాధితో బాధ పడుతున్నదని చెప్పడం జరిగింది లోగడ సభ వారికి తెలియజేసినట్లుగా ఆమె కుష్టు వ్యాధితో గాకుండా వాస్తవంగా పక్షవాతంతో బాధపడుతున్నదని దరిమిలా చేసిన విచారణలో తేలింది. దానికి నేను చింతిస్తున్నాను. ఈ యొక్క తప్పుడు నివేదిక అందించిన ఇన్‌స్పెక్టర్ మీద కూడ ప్రభుత్వం తరఫున చర్య తీసుకొంటామని హామీ చేస్తున్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— నేను మొదటే ఈ యొక్క కాలింగ్ అటెన్షన్ వచ్చినప్పుడు మీతో ఒక విషయాన్ని విన్నవించుకోవాలని ప్రయత్నం చేశాను. నాకు సమయం యివ్వలేదు ఇప్పుడు సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కిడ్‌నాప్ విషయంలో మా పార్టీ తరఫున అయిదుగురము వేశాము. మరి తెలుగుదేశం పార్టీ వారేమో రామకృష్ణారావు పైన 74 క్రింద అయిదు పేర్లు యిచ్చారు. వాళ్ళకూ న్యాయం జరగకుండా మాకు అన్యాయం చేస్తేమంటే ఇదెక్కడ న్యాయం. ఈ కేసులో మేము ఇచ్చిన అయిదు పేర్లు తప్పకుండా రావాలి. మీరు ఆ కిడ్నాప్ విషయం, ఈ కిడ్నాప్ విషయం కలిపితే ఏమి తేలదు. ఇక ముందయినా జాగ్రత్తపడి ఇలా జరగకుండా చేయాలని కోరుతున్నాను. ఈ నాడు ఒక సామాన్యుడు కిడ్‌నాప్ చేయబడితే అతని అనుచరులు కానీ, అతని బంధువులు కానీ పోలీస్ స్టేషన్‌లో మొరపెట్టుకొంటారు. కానీ ఈ నాడు ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరే ఒక సబ్ ఇన్‌స్పెక్టరును, అతని కుమారుణ్ణి కిడ్‌నాప్ చేస్తే ఎవరికి మొర పెట్టుకోవాలని అతని భార్యా, పిల్లలు అడుగుతున్నారు. ఈ విషయాన్ని నేను 5-4-1988 వ తేదీన ఈ సభలోనే హోమ్ మంత్రిగారిని అడిగితే ఇంతవరకు కూడా అ చూకి తెలియదంటే మరి ఎంత వరకు హోమ్ శాఖవారు పని చేస్తున్నారు 1986 వ సంవత్సరంలో హుజూరాబాద్ తాలూకా మలకనూర్ పోలీస్ స్టేషన్‌లో సత్యనారాయణ పని చేస్తున్నప్పుడు సస్పెండ్ అయిన విషయం వాస్తవమా ? సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి పైన ఎ. సి. బి. వారు రైడ్ చేసిన విషయం వాస్తవమా ? ఇంతవరకు సత్యనారాయణ కుటుంబ సభ్యులకు జీతాన్ని చెల్లిస్తున్నారా, లేదా ? ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిగారిని సి. బి. సి. ఐ. డి. ద్వారా ఎందుకు విచారించి అరెస్ట్ చేయలేకపోతున్నారు ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, ఇంతకు ముందే గౌరవ సభ్యులకు మనవి చేసాను. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి తప్పిపోయిన సత్యనారాయణను వారి కుమారున్ని నిర్బంధంలో వుంచి వుంటారని సమాచారం వచ్చినప్పుడు వెంటనే వారి ఇంటి మీద దాడి చేయటం జరిగింది. అక్కడ ఎక్కడన్నా వుంటారేమో అని

కనుగొనడానికి కూడా ప్రయత్నం చేసాము. అయితే అలాంటిది ఏమీ కూడా వారి ద్వారా జరగలేదని తెలిసిన తరువాత ఆ ప్రయత్నాలు మానుకొన్నాము. ఒక నెల జీతాన్ని యిచ్చామని చెప్పాపు. అలాగే డి. ఎ. అమౌంట్ యివ్వడం జరిగింది. ఇదిగాక ఒక 1,000/-రూపాయల ఆర్థికసహాయంకూడావారికుటుంబానికి ఇవ్వడంజరిగింది. అయితే జి. ఓ. నెం. 241 ప్రకారం తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ ఒక సంవత్సరం లోపు దొరకకపోయినట్లయితే అప్పుడు తగినటువంటి పేపర్స్‌ను తీసుకొని వారికి పేమెంట్ చేయడం జరుగుతుంది. కానీ ఈ జి. ఓ ప్రకారం ముందుగా యివ్వడం సాధ్యం కాలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— మలకనూర్ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తూ వున్నప్పుడు సస్పెండ్ అయిన మాట వాస్తవమా, కాదా ? ఆ విషయం తేల్చాలి ? ఎందుకు సస్పెండ్ అయినారు ? వారి దగ్గర సమాధానం లేకపోతే నేను చెబుతాను.

డాక్టర్ కె. శివప్రసాదరావు :— వాస్తవమే.

( ఇంటరప్షన్ )

చైర్మన్ :— మీ పార్టీ లీడర్‌ను మాట్లాడమనండి.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిగారి ఇంటిని సోదా చేసామని అన్నారు. ఏ సమాచారం మీద ఆధారపడి సోదా చేసారని ఆ సమాచారాన్ని బైట పెట్టమని బాల్‌రెడ్డిగారి అంటున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కిడ్‌నాప్‌విషయంలో రామిరెడ్డిగారిహస్తం వుందనేవుద్దేశ్యంతో అతని ఇంటిని కూడా సోదా చేయాలని చేసినారు. అతనికి సంబంధం వున్నట్లు ఎలాంటి సమాచారం అందింది ?

డాక్టర్ కె. శివప్రసాదరావు :— అధ్యక్షా, గతంలో వారు పని చేసిన చోట వారి మధ్య బేధాభిప్రాయాలు వున్న మాట వాస్తవం. ఆ బేధాభిప్రాయాల కారణంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారు సత్యనారాయణగారిని వారి కుమారుడిని నిర్బంధించి వుంటారనే సమాచారం వుంది కానీ నిరూపణ కాలేదని మనవిచేస్తున్నాను.

ప్రజాప్రాముఖ్యముగల విషయము :
గుంటూరుజిల్లా మండపాడు అధ్యక్షుడు శ్రీ ఎస్ రామకృష్ణారావు అపహరణ, మరియు కరీంనగర్ జిల్లా గోదావరిఖని పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తన కుమారునితో సహా కనబడ కుండుటగూర్చి,
సభాసమక్షమునందు వుంచిన పత్రములు

( ఇంటర్రప్షను )

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఇప్పుడు పౌరహక్కులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంమీద వున్నది. ఏ పౌరుడయినా కిడ్నాప్ కాబట్టో లేక అతని ఆచూకీ దొరకక పోయినట్లయితే ఆ కుటుంబానికి సంబంధించినవారు హైకోర్టులో రిట్ పిటీషన్ పెడతారు. హైకోర్టువారు ఎన్నో సందర్భాలలో పోలీసులకు టు ప్రొడ్యూజ్ దట్ పర్టిక్యులర్ పర్సన్ అని డైరెక్షన్ ఇస్తున్నారు. ఒకవేళ పోలీసు వారు ప్రొడ్యూజ్ చేయడంలో విఫలం అయితే — నేను అనుకొంటాను ముషీరాబాద్‌లో ఒక కేసులో పోలీసువారు విఫలమయినందున జుల్మానా కట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ సబ్ఇన్స్పెక్టరు భార్య పక్షవాతంతో బాధపడుతున్నది. వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో వున్నదని మంత్రిగారు తెలిపారు. As Chairman of this House I మ॥ 12
request you to direct the concerned Minister to see the entire case is investigated before the session is over ఇన్వెస్టిగేట్ చేసి ఆ వివరాలు సభముందు ఈ సమావేశాలు ముగిసేలోపుగా పెట్టాలని తాము ఆదేశించాలని కోరుతున్నాను,

డా॥ కె శివప్రసాదరావు :— అధ్యక్షా, మీరు డైరెక్షన్ ఇస్తే మేము సైఫల్యం చెందినట్లుగా వుంటుంది మేము తీవ్రమైన కృషిచేయడం జరిగింది. ప్రత్యేక బృందాన్ని పంపడం జరిగింది. కృషిలో లోపం లేదని మనవి చేస్తున్నాను. జి. ఓ. ప్రకారం సంవత్సరం లోపు ఇవ్వడానికి వీలులేకపోయినా ప్రత్యేకంగా వారి కుటుంబ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కనీసం 50 పర్సెంటు జీతం అయినా వారి కుటుంబానికి అందించే ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను

## సభాసమక్షమునందు వుంచిన పత్రములు

**Mr Chairman :—** All the papers to be laid on the Table of the House are deemed to have been laid.

**Annual Report of the Hyderabad Urban Development Authority for the year 1986-87**

1) A copy of the Annual Report of the Hyderabad Urban Development Authority for the year 1986-87 as required under section 25 of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975

Notifications containing rules and amendments issued in G O, Ms No 339, Edn dt 30 12-87 etc

2) Copies of the notifications containing rules and amendments issued in G O Ms.No 339, Education dt 30-12-1987 G. O. Ms, No. 16, Education, dt 18-1-1988, G O Ms, No 49, Education dt 10-2 1988, G O Ms No 50, Education dt, 10 2-88 and G O Ms No 51, Education, dt. 10 2-1988, as required under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act 1960.

## 1988-89 సంవత్సరమునకు వార్షిక, ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

### 1988 - 89 సంవత్సరపు గ్రాంట్లకొరకు అభ్యర్థన

### సాంకేతిక విద్య, సాధారణ విద్య, క్రీడలు, కళా సంస్కృతులు

Chairman :— I now request the Minister for Technical Education to move his Demand.

The Minister for Technical Education (Sri D. Satyanarayana) — Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 22.27.72 000 under Demand No XIX — Technical Education"

Chairman :— Motion moved.

I now request the Minister for Education to move his Demand

The Minister for Education (Sri P. Indra Reddy) —

Sir, I beg to move .

"That the Government be granted a sum not exceeding Rs. 793,33,14,000 under Demand No. XVIII — General Education, Sports, Art and Culture",

Chairman ,— Motion moved I now request the Members to move their cut motions.

DEMAND NO. XVIII GENERALEDUCATION, SPORTS ART AND CULTURE Rs 793,33,14,000/-

Sri M Baga Reddy — Sir, I beg to more

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education Sports, Art and Culture by Rs, 100/-

Resenting the Government s action for imposing restrictions on recruitment of Teachers.

Sri N. Indrasena Reddy .— Sir, I beg to move

To reduce the allotment of Rs. 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

రాష్ట్రంలోని అన్ని మండలాలలో జూనియర్ కళాశాలలను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Cutlure by Rs 100/-

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయుల్ల నియామకం ఇంతవరకు నిర్వహించనందుకు నిరసనగా.

Sri N Narasimha Reddy :— Sir I beg to move

To reduce the allotment of Rs 793 33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

ముషీరాబాద్ నియోజక వర్గంలోని ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ దగ్గర ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణం గురించి జరుగుతున్న జాప్యం గురించి.

Sri J C Diwakara Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to curb collection of abnormal Tution feeses.

To reduce the allotment of Rs 793 33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

Failure to prevent corruption in the appointments in private institutions

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

Abnormal delay in reimbursing Tution fee for SC, ST, BC and EBC, students of the Private Institutions.

To reduce the allotment of Rs 793 33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Government's failure to fill up vacancies of Teaching posts

Sri C Vittal Reddy .— Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/ -

మెదక్ జిల్లాలో సుమారు 400 మంది టీచర్లను భర్తీ చేయనందుకు నిరసనగా

Sri V. Jayapal :— Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture Rs. 100/-

For not opening the Degree College in Parkal at Warangal,

Sri N, Indrasena Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,900/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"రాష్ట్రంలోని టెక్స్ట్ బుక్ ప్రింటింగ్ ప్రెస్‌లో జరుగుతున్న అక్రమాలను అరికట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793 33 14 000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"రాష్ట్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793,33 14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"హైదరాబాదు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత స్థాయిని ఏ మాత్రము పెంచలేనందుకు నిరసనగా".

To reduce the allotment of Rs. 793,33 14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"హైదరాబాదులోని అవసరము లేనటువంటి ఉపాధ్యాయుల పోస్టులను ఇతర అవసరమున్న జిల్లాలకు షిఫ్ట్‌చేయనందుకు నిరసనగా"

To reduce the allotment of Rs, 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/

"విద్యాలయాలలో తీసుకున్నటువంటి డొనేషన్స్ అరికట్టలేనందుకు నిరసనగా"

To reduce the allotment of Rs 793,33,14.000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"సాయం కళాశాలలను రద్దుచేసినందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art Culture by Rs 794,33,14,000/-

"రాష్ట్రంలో టెక్స్టు బుక్స్ సరియైన సమయంలో విద్యార్థులకు అందించనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"రాష్ట్రంలో ఉచ్ఛరణ సంస్కృత (Vocal Sanskrit) ను అభివృద్ధి చేయుటానికి సరియైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports Art and Culture by Rs 100/-

"హయాత్‌నగర్‌లో జూనియర్ కాలేజికి భవన నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"సరూర్‌నగర్ జూనియర్ కాలేజీకి సరియైన భవనము, కుర్చీలు, బెంచీలు ఇప్పించనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

"U G C Scales ని Universities Employees కి impliment చేయనందుకు నిరసనగా.

Sri R Changa Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and culture by Rs. 100/-

Failure to provide seats in Degree Classes and Proffessional Courses.

To redece the allotment of Rs. 793,33,14,000/- for general Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to release grants to Private Educational Institutions entitled for grants

To reduce the allotment of Rs 793 33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

Failure to prevent collection Donations from the Students for admissions.

Sri Baddam Bal Reddy — Sir, I beg to move ,

To ,reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని రహీంపురాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలమును భూ ఆక్రమణదారులు దొంగ డాక్యుమెంట్స్‌చేత కోర్టులో స్టే తెచ్చుకుంటే కోర్టులో కేసును యింతవరకు స్టేను తొలగించకుండా అఫీసువారు ఫైలు నొక్కి పెట్టినందులకు వారు కుమ్మక్కైనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

కార్వాన్ నియోజక వర్గములోని లంగర్ హౌజ్‌లోని ప్రభుత్వము ప్రాథమిక పాఠశాల భవనము యింతవరకు నిర్మించనందులకు నిరసనము తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs, 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని ప్రభుత్వ కుల్సుంపురా ఉన్నత పాఠశాలను జూనిఅమర్ కాలేజ్‌గా యింతవరకు అనుమతించనందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

చంద్రాయణగుట్ట నియోజక వర్గములోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ను డిగ్రీ కాలేజును యింతవరకు అనుమతించనందులకు మేము నిరసన తెల్పుచున్నాము

To reduce the allotment of Rs 793,33,14,000/ for General Education, Sports, Art and Culture by Rs 100/-

చంద్రాయణగుట్ట నియోజక వర్గములోని బాలికల జూనియర్ కాలేజ్‌ను డిగ్రీ కాలేజును యింతవరకు అనుమతించనందులకు నిరసన తెల్పుచున్నాము

To reduce the allotment of Rs 793 33,14,000/ for General Education, Sports Art and Culture by Rs 100/-

హైద్రాబాదులోని ప్రభుత్వ పాఠశాలలకు అన్ని పాఠశాలలు ప్రభుత్వ భవనములను యింతవరకు స్వంతంగా చేసుకొనకపోవడం మరియు కొత్త భవనాలను నిర్మించడ౦ పనిని పాధకముగా చేపట్టనందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గములోని టోలీచౌకీలో యున్న ప్రభుత్వ పాఠశాల భవనములోని ఖాళీ స్థలమును భూ ఆక్రమణదారుడు ఆక్రమించుకొనిన వానిని యింతవరకు తొలగించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture Rs 100/-

రాష్ట్రంలోని ఈవినింగ్ కాలేజ్‌లో రద్దు చేసానన్న విషయంపై నిర్ణయం ప్రభుత్వము తీసుకొన్నందులకు మేము నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14 000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/ -

ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంపై ఎంత శ్రద్ధ తీసుకోవాలనీ అంత శ్రద్ధ తీసుకొననందువలన నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 793.33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వము తెలుగు భాషను అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ కార్యాలయంలో తెలుగులో పరిపాలన యింతవరకు అమలు చేయనందుకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Cuture by Rs 100/-

రాష్ట్రములోని ఓరియంటల్ కాలేజీలను మూతవేయాలని ప్రభుత్వ జి. ఓ. తీసుకోనందులకు మేము నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs 793,33 14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/

Dr. R Ravindranath Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

అలంపూర్ జూనియర్ కాలేజిలో కంప్యూటర్ కోర్సెస్ ప్రారంభించనందుకు నిరసనగా.

Dr R Ravindranath Reddy .—

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో మానోపాడు మండలములో డిగ్రీ కాలేజీ శాంక్షన్ కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

అలంపూర్ నియోజన వర్గములోని శాంతినగర్ మరియు మానోపాడు మండలములో గవర్నమెంట్ జూనియర్ కాలేజి శాంక్షన్ కానందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah — Sir, I beg to move

To reduce the allotment of Rs 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

యువజన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ సమైక్యతా భావము పెంపొందించే కార్యక్రమాలు, ఒరవడి తగ్గిపోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 793 33,14,000/- for General Education Sports, Art and Culture by Rs, 100/-

అప్పర్ లోయర్ పాఠశాలల స్వీపర్ల వేతనాలు 8, 9, నెలలుగా చెల్లించలేక పోయినందుకు నిరసనగా.

Sri A Narendra — Sir I beg to move

To reduce the allotment of Rs. 793,33,14,000/ for General Education, Sports, Art and culture by Rs. 100/-

రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం యింతవరకు నిర్వహించనందుకు నిరసనగా.

Sri K. Bojji .— Sir, I beg to move

To reduce the allotment of Rs. 793,33,14,000/- for General Education, Sports, Art and Culture by Rs 100/-

ఖమ్మం జిల్లా, చర్లమండలం, చర్ల గ్రామంలో జూనియర్ కాలేజి 1977 వ సంవత్సరంనుండి పై కప్పులేక, ఫర్నిచర్ సరిగాలేక కాలేజీ సరైన రీతిలో నిర్వహించనందున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనేకపర్యాయాలు విజ్ఞప్తి చేసుకొన్నప్పటికీ కాలేజి బిల్డింగ్ నిర్మించనందుకు నిరసనగా.

DEMAND NO. XIX TECHNICAL EDUCATION Rs. 22,27,72,000

Sri A. Dharma Rao .— Sir, I beg to move

Depriving many students of their educational facilities in the State by introducing prohibition against the collection of capitation fee

To reduce the allotment of Rs 22,27,72 000/- for Technical Education, by Rs 100/-

Government allowing exhorbitant increase of Tution fees in Technical Courses

Sri K Bojji — Sir, I beg to move

To reduce the allotment of Rs. 22,27.72,000/- for Technical Education, by Rs 100/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం పట్టణంలో 1986–87 లో సాంకేతిక గురు కళాశాల ఏర్పరచి దానిలో 46 సిబ్బంది నియామకం జరిపినారు కాని 1987 లో 29 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేసినారు. మిగిలిన 17 మంది ఈ జిల్లా వారు అయినప్పటికీ రెగ్యులరైజ్ చేయలేదు. వారి సర్వీసు రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 22,27,72,000/- for Technical Education, by Rs 100/-

అలంపూర్ నియోజక వర్గములోని మనోపాడు మండలములోని ఉండవెళ్ళ గ్రామములో ఐ. టి ఐ. కాలేజ్, ప్రారంభించనందుకు నిరసనగా.

Sri Baddam Bal Redey :— Sir, I beg to move

To reducc the allotment of Rs. 22.27,72,000/- for Technical Education by Rs. 100/-

హైదరాబాద్ నగరములో ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌ను ఏర్పాటు చేయనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 22,27,72,000/- for Technical Education by Rs. 100/-

హైదరాబాద్ నగరములో ప్రతి నియోజక వర్గములో ప్రభుత్వ ఐ టి. ఐ. లను ఏర్పాటు చేయనందులకు నిరసన తెల్పుచున్నాము.

Sri D. Chinna Mallaiah :— Sir, I beg to move

To reduce the allotment of Rs 22,27,72 000/- for Technical Education, by Rs 100/-

ప్రతి మండలానికో లేదా 2 మండలాలో ఐ టి. ఐ. పాలిటెక్నిక్ కళాశాల మంజూరీ చేయనందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy :— Sir I beg to move

To reduce the allotment of Rs. 22,27,72,000/- for Technical Education by Rs 100/-

KDR Polytechnic College లో Computer Science మరియు ఇతర కోర్సులు ప్రారంభించనందుకు నిరసనగా.

Chairman . – An cut mothing moved.

డాక్టర్ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) .— అధ్యక్షా, విద్యాశాఖామంత్రి, సాంకేతిక విద్యాశాఖామంత్రి ప్రవేశ పెట్టిన పద్దులకు జరుగుతున్న ఈ చర్చలో కొన్ని ముఖ్యవిషయాలను మనవి చేయదలచుకున్నాను. మన విద్యా విధానంలో కొత్త పోకడలు, నవీన పద్ధతులు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక నవీన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విషయం మనందరకూ తెలుసు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1951 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో చదువుకొన్నవారు 16.27 పర్సెంటు వుండగా 1981 లెక్కల ప్రకారం అది 36.23 పర్సెంటుకు పెరిగింది. మన రాష్ట్రంలో 38 పర్సెంటు వుంటే దేశంలో ప్రథమ స్థానంలో కేరళలో 70. పర్సెంటు వరకూ వుంది. భారతదేశంలో ప్రతి పిల్ల

వాడు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అనేక దశలలో అనేక ప్రయత్నాలు జరిగిన విషయం కూడా అందరకూ తెలుసు. మొట్టమొదట నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీని ప్రవేశపెట్టడం జరిగింది. అనేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో ముఖ్యమైనవి కొఠారి కమీషన్ మొదలియార్ కమీషన్ వంటివి వున్నాయి 1976వరకూ విద్య రాష్ట్రప్రభుత్వ మేనేజిమెంటు క్రింద వుంది, విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కూడా భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో 1976 లో రాజ్యాంగానికి సవరణ తెచ్చి విద్యను కన్కరెంట్ లిస్ట్ క్రింద తీసుకురావడం జరిగింది. మనం ఎన్ని ప్రయత్నాలు, చేసినా, ఎంత ఖర్చు పెట్టినా మనం ఆశించిన ఆశయాలూ, ప్రయోజనాలూ మనం ఇప్పటివరకూ సాధించలేదనేది నగ్నసత్యం. గ్రామీణ ప్రాంతాలకు పట్టణాలకు విద్యా విధానంలో వున్న అగాధాన్ని తొలగించటానికి, దేశంలో తీవ్రంగా పెరుగుతున్న జనాభాను అదుపు చేయటానికి, దేశంలో తీవ్రంగా పెరుగుతున్న జనాభాను అదుపు చేయటానికి,, ప్రజలందరకూ ఉపయోగపడే విద్యా విధానాన్ని రూపొందించాలనే ఉద్దేశ్యంతోనే ప్రధానమంత్రి శ్రీరాజీవ్‌గాంధి గారి నాయకత్వాన ఒక నూతన జాతీయ విద్యా విధానం ప్రవేశపెట్టబడింది.

In the Indian way of thinking, a human being is a positive asset and a precious national resource which needs to be cherished nurtured and developed with tenderness and care coupled with dynamism Each individual's growth presents a different range of problems and requirements atevery stage from the womb to the tomb.

ఇది ఒక ముఖ్యమైన అంశం. విద్యకు ఖర్చు పెట్టే పెట్టుబడి వల్ల వెంటనే ఫలితాలు కనిపించేవి కావు. అయినా దాని అవసరం వుంది. అదంతా దృష్టిలో పెట్టుకొని విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును మనము చర్చించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు మంత్రిగారు మన రాష్ట్రానికి సంబంధించి బడ్జెటు ఎలొకేషన్సు 793 కోట్లు పెట్టడం జరిగింది. ఈనాడు దేశ వ్యాపితంగా విద్య మీద 8.725 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. అందులో మన రాష్ట్ర ఎలొకేషను వుంటుంది. రాష్ట్రము యీనాడు ఎలొకేట్ చేసిన 793 కోట్లతో పాటు కేంద్రము యిచ్చే గ్రాంటు కూడా వుంటుంది. విద్యకు సంబంధించి కేంద్రము కూడ భాగస్వామి గాబట్టి వారి వారి పెట్టుబడి వుంది. అటు కేంద్రము యిటు రాష్ట్రము రెండూ పెట్టించిన యిన్వెస్ట్

మెంటును కలిపి చూచినా యీనాడు ఆంధ్ర రాష్ట్రము పర్ కేపిటా ఎక్స్‌పెండిచరు 35 రూపాయలు వుంది. హర్యానా 137 రూపాయలు వుంది, గుజరాతు 112 రూపాయలు వుంది, తమిళనాడు 58 రూపాయలు వుంది. ఆ విధంగా చూస్తే దేశములో అనేక రాష్ట్రాల కంటే మన రాష్ట్రములో పర్ కేపిటా ఎక్స్‌పెండిచర్ తక్కువగా వుంది. రాష్ట్రము యీనాడు సుమారు 4,500 కోట్లు ఖర్చు పెడుతుంటే దానిలో 753 కోట్లు విద్య మీద ఖర్చు పెడితే సామాన్య జనానికి ఎక్కువ అనిపిస్తుంది. విద్య మీద ఎంత ఖర్చు పెట్టినా చాలదు ఎంతైనా ఖర్చు పెట్టడానికి అవకాశం వుంది పరిస్థితు లను బట్టి చూస్తే-దేశ వ్యాపితంగా విద్యా విధానములో అన్ని రాష్ట్రాలు, కేంద్రము అంగీకరించిన విద్య మనకు యిప్పుడు వుంది 10 ప్లస్ 2 ప్లస్ 3 పాలసీని అన్ని రాష్ట్రాలు దేశవ్యాపితంగా అంగీకరించిన పరిస్థితి వుంది. దానిలో 5 సంవత్సరాలు ప్రాథమిక విద్య, రెండు సంవత్సరాలు అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషను, మూడు సంవ త్సరాలు హైస్కూల్ ఎడ్యుకేషను, రెండు సంవత్సరాలు యింటర్మీడియట్, మూడు సంవత్సరాలు డిగ్రీ కోర్సు అని అందరు అంగీకరించిన విద్యా విధానము. మొదట ప్రాథమిక విద్య గురించి మనము చర్చించుకోవలసిన అవసరం వుంది. కొన్ని ఫాక్ట్స్ యీ సభ ముందు పెడుతాను. ప్రాథమిక విద్యకు సంబంధించి నూతన విద్యా విధా నములో డైరెక్టుగా మన రాష్ట్రము అంగీకరించిన యూనివర్సల్ ఎన్రోల్‌మెంట్ విషయం వుంది. 6 నుండి 11 సంవత్సరాల లోపు వున్న ప్రతి బిడ్డ 1990 సంవ త్సరానికి చదువు అభ్యసించేదానికి ప్రయత్నం చేయాలి. అది అంగీకరించిన విష యము. ఒక్క ఎన్రోల్‌మెంటు చూడడమే కాదు. ఒకటవ తరగతిలో బిడ్డను ఎన్రోల్ చేస్తే రెండవ మూడవ తరగతులలో డ్రాపవుట్ కాకుండా చూడాలి. కాని యీరోజు డ్రాపౌట్స్ చాలా వున్నవి. ఆ లెక్కలు సభ దృష్టికి తెస్తాను. ఒకటవ తరగతిలో 1985—86 లెక్కల ప్రకారం మన రాష్ట్రములో 21 లక్షల 95 వేల మందిని ఎన్రోల్ చేస్తే రెండవ తరగతికి వచ్చేసరికి 14 లక్షలకు పడిపోయింది అంటే 7 లక్షల మంది తగ్గిపోయారు. మూడవ తరగతికి వచ్చేసరికి అది 11 లక్షలకు పడి పోయింది, నాలుగవ తరగతికి వచ్చేసరికి 10 లక్షలకు పడిపోయింది 5 వ తరగతికి 8 లక్షలకు పడిపోయింది, ఏడవ తరగతికి వచ్చేసరికి 6 లక్షలకు పడిపోయింది. పదవ తరగతికి వచ్చేసరికి యించుమించు మూడు లక్షలకు పడిపోయింది ఒకటవ తరగతిలో 21 లక్షల మందిని ఎన్రోల్ చేస్తే పదవ తరగతికి వచ్చేసరికి మూడు లక్షలకు పడి

పోయింది. డ్రాపౌట్స్ యిట్లా వున్నాయి. అందుకని చేరిన బిడ్డలను రిటేన్ చేసుకోవలసిన అవసరం వుంది. అట్లా డ్రా వౌ ట్స్ కు కారణం ఏమిటి ? మన ఆర్థిక వ్యవస్థ, మన ఆర్థిక విధానము, బీదరికము. గ్రామీణ ప్రాంతాలలో షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో, యింకా వెనుకబడిన కులాలలో అన్నింటిగా వెనుకబడిన పరిస్థితి వుంది. వారి పిల్లలు చదువుకోలేని దుస్థితి వుంది. ఎట్లా అయితేనేమి మొత్తం బిడ్డలను తీసుకువచ్చి ఒకటవ తరగతిలో చేర్పించడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో, హరిజన, గిరిజన ప్రాంతాలలో విద్యకు నోచుకోలేని వారు లక్షలాది మంది వున్నారు వారందరిని మనము బడికి రప్పించే ఏర్పాటు చేయాలి. ఇదివరకు, 1945—46 సంవత్సరాలలో, మా గ్రామములో, నేను చదువుకునే రోజుల్లో కండక్టరు అనే వారు వుండేవారు. ఆమె ప్రతి ఉదయం వెళ్ళి బిడ్డలను అందరిని తీసుకువచ్చి స్కూల్లో చేర్పించేది. అలాంటి కండక్టర్సు యిప్పుడు లేరు, గ్రామాల్లో ప్రతి యింటికి వెళ్ళి బిడ్డలను తీసుకువచ్చి స్కూల్లో కూర్చోబెట్టే పరిస్థితి యీనాడు లేదు. తల్లిదండ్రి తమ బిడ్డలకు చదువు చెప్పించుకోవాలనే ఆశ వున్నప్పటికీ, వారి సాంఘిక ఆర్థిక పరిస్థితుల వల్ల వారిని బడికి పంపించే పరిస్థితి లేదు. అటువంటి ప్రాంతాలలో అయినా ఎలిమెంటరీ స్కూల్స్‌లో కండక్టర్సును నియమిస్తే ఆమె యింటింటికి వెళ్ళి బిడ్డలను తీసుకువస్తుంది. దానివల్ల కొంత ఖర్చు అవుతుంది, వాస్తవమే — అయినప్పటికీ యీ సూచనను ప్రభుత్వం అంగీకరించాలని మనవి చేస్తున్నాను. రెండవది, 1990 నాటికి 6 నుండి 11 సంవత్సరముల లోపల వున్న పిల్లలు 80 లక్షల 30 వేలు వుంటారని అంచనా వేయడం జరిగింది – 81 వ సెన్సస్ ప్రకారము – 11 – 13 సంవత్సరాలు వున్నవారు 13 లక్షల 50 వేల మంది వున్నారు 1990 నాటికి అందరిని ఎన్రోల్ చేయాలి – యూనివర్సల్ ఎన్రోల్‌మెంట్ – ఎన్రోల్‌మెంట్ అనేది కాదు, రిటెన్షన్ వుండాలి.

All the children who are enrolled should be retained

అది మన ప్రిన్సిపల్. అందరు అంగీకరించిన సత్యము. దానికొరకు అందరు కృషిచేయాలి. దీనిలో ముఖ్యంగా డిస్‌పారిటీస్ వున్నవి. బాయస్ అండ్ గరల్స్ ఎన్రోల్‌మెంటులో తేడా వుంది. బాయస్ 12 లక్షల మంది వుంటే గరల్స్ 9 లక్షల మంది వున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో గరల్స్ అండ్ బాయస్‌లో మరింత తేడా వుంది. షెడ్యూల్డ్ కులాల్లో, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో గరల్స్ డ్రాపౌట్స్ ఎక్కువగా వున్నాయనే సత్యాన్ని గుర్తించాలి. వారిలో సమానత్వం యింకా రాలేదు. దాని

కొరకు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. పోతే మన లెక్కల ప్రకారము ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఉన్నటువంటి స్టూడెంటు పాపులేషనును పరిగణలోకి తీసుకుంటే, 48 లక్షల 91 వేల మంది వున్నారు అయితే ఎంతమంది ఉపాధ్యాయులు వున్నారు. ట్రేన్డ్ అండ్ అన్‌ట్రెయిన్డు టీచర్సు వున్నారు. ప్రయివేటు పాఠశాలల్లో వున్నారు. కేంద్రీయ పాఠశాలల్లో వున్నారు వారందరు కలిసి 2 లక్షల 13 వేల 654 మంది ఉపాధ్యాయులున్నారు. అవి అన్నింటిలో కలుపుకుంటే విద్యార్థులు 96 లక్షల మంది వున్నారు-ప్రైవేటు పాఠశాలలతో కలిపి-కొఠారి కమీషన్ మొదలియార్ కమీషన్ యిచ్చిన సిఫారసుల ప్రకారము ఉపాధ్యాయుల విద్యార్థుల రేషియో 1.30 వుండాలి. అది దృష్టిలో పెట్టుకున్నప్పుడు యీనాడు వున్న ఉపాధ్యాయులను సంఖ్య చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. కనీసం 50 నుండి 60 వేల వరకు ఉపాధ్యాయులను నియమిస్తేనేగాని వారి సిఫారసులు ఫుల్‌ఫిల్ చేసే దానికి అవకాశం ఉండదు. కాబట్టి యీనాడు వుండే పరిస్థితులలో, గ్రామీణ ప్రాంతాలను దృష్టిలోకి తీసుకుంటే, విద్య చాలా ఘోరమైనటువంటి పద్ధతిలో వుంది

ఈనాడు అనేక పాఠశాలలో 100 మంది, 200 మంది, 300 మంది విద్యార్థులు ఉన్నారు. కాని ఉపాధ్యాయులు లేరు. ఈమధ్య స్పెషల్ టీచర్సును వేసిన పరిస్థితి ఉంది. ఆ స్పెషల్ టీచరునకు ప్రమోషను ఇస్తే రెగ్యులర్ టీచర్సు అయినారు కొంతమంది. వారు ప్రమోషనుమీద అక్కడినుంచి పోతే అక్కడ ఎవరినీ పోస్టు చేయడంలేదు. అది ఖాళీగా ఉంది. వేరే స్కూల్సులో ఉన్నటువంటి టీచర్సును అక్కడ డెప్యుటేషనులో వేయాలని ఆదేశాలు ఇస్తున్నారు. వేరే స్కూల్సులో పని చేసే టీచరును అక్కడ వేస్తే ఆందోళన వస్తున్నది. పరిస్థితి ఆవిధంగా ఉంది. భవనాల పరిస్థితి కూడా ఒకసారి ఆలోచించాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ బోర్డు అనే పథకం ప్రవేశపెట్టింది. ఆ పథకం క్రింద ప్రతి పాఠశాలకు రెండు గదులు ఉండాలి, ఇద్దరు టీచర్సు ఉండాలి. ఇందులో కనీస సౌకర్యాలు ఉండాలనే అభిప్రాయంతో - దశలవారీగా 1990 నాటికి అన్ని పాఠశాలలలో అన్ని వసతులు కల్పించాలని సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటుతో ఆపరేషన్ బ్లాక్ బోర్డు అనే పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలుసు. ఇటీవల 20% పాఠశాలలు మీరు రికమెండు చేస్తే ఆ ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకం క్రింద మంజూరు చేసామని రాష్ట్ర ప్రభుత్వంవారు జిల్లా పరిషత్‌లకు వ్రాసారు. ఈ విషయంలో కూడా జిల్లా పరిషత్

లలో రాజకీయాలు ప్రవేశించాయి ఉదాహరణకు మా నెల్లూరు జిల్లా పరిషత్ విషయం మనవి చేస్తాను అక్కడ 9 మండలాలు వారు రికమెండ్ చేస్తే ఆ 9 మండలాలలో మా పార్టీకి చెందినది ఒక్క మండలం కూడా లేదు. దీనిలో తారతమ్యం ఎందుకు, అందరికి అవకాశం కల్పించాలని చెబితే మీకూ 1990 నాటికి వస్తాయి-కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అన్నింటికి వస్తాయని చెబుతున్నారు. అవిధంగా అన్యాయం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను పోయిన రెండు సంవత్సరాల క్రితం ఈ ప్రభుత్వంవారు స్కూల్‌లెస్ పాఠశాలలు అని కొత్తగా కొన్ని పాఠశాలలు పెట్టారు హరిజన ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాలలోని స్కూల్సులేని పరిస్థితి ఉంది. అటువంటిచోట వెంటనే పాఠశాలలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. స్కూల్సులో విద్యార్థులను ఎన్‌రోల్ చేసినతరువాత స్కూలు మానివేయకుండా ఉండుటకు కొన్ని చర్యలు తీసుకొన్నారు. దానిలో ప్రధానమైనది డ్రెస్‌లు, టెక్స్టు బుక్సు సప్లయి చేయడం. ఇది నవ్వులాట క్రింద ఉంది. ఏ ఊరు వెళ్ళినా పచ్చచొక్కాలు వేసుకొని వెళుతున్నారు. ఎవరు ఇచ్చారని అంటే పాఠశాలలో ఇచ్చారని అంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉందని పచ్చ చొక్కాలు వేసుకోవాలా ? ఇది అనవసరం కాదా ? మీరు ఆ పచ్చ చొక్కాలు సప్లయి చేసి నవ్వులపాలు అయ్యే పరిస్థితి కల్పించుకోకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పసుపు ఎక్కడ కనిపిస్తే అక్కడ తెలుగు దేశం పార్టీ అనుకుంటే ఎలాగ ?

డాక్టరు బి. సుందరరామిరెడ్డి :— ప్రజలు అనుకొంటున్నారు. పచ్చ చొక్కాలు తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది అవి వేసుకొంటున్నారని ప్రజలు అనుకొంటున్నారు.

( ఇంటరప్షన్)

ఒక పెయిర్‌కు రు 32 లు మీరు కేటాయించారు. ఇప్పుడున్నటువంటి ధరలలో ఆ రేటుకు ఇవ్వగలరా ? కనుక దానిని ఎక్కువ చేయాలి. మనం 6 సంవత్సరాల పిల్లలలో కూడా విభేదాలు కలుగజేస్తున్నాము. అవి గ్రీన్ కార్డుల వారికేనని అంటున్నారు. అందరూ ఒక్కటే, కులాలు పోవాలి, సమానత్వం కావాలని అనుకునే

రోజులలో 6 సంవత్సరాలు ఉన్న పిల్లలలో కూడా విభేదాలు కలుగజేస్తున్నాము. వారికి ఇచ్చారు, మాకు ఇవ్వలేదనే భావన వారిలో కలుగజేయడం మంచిదికాదు. దీనికి ఎంత ఖర్చు అయినాసరే అందరికీ ఇవ్వాలని కోరుతున్నాను

మిడ్ డే మీల్సు కార్యక్రమం శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు - కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది చాలా ముఖ్యమైన కార్యక్రమం అని మనవిచేస్తున్నాను. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులను మనం సర్వేచేస్తే వారు తినే ఆహరం 300 నుంచి 400 కాలరీస్ తక్కువగా ఉంది. వారికి కావలసిన విటమిన్సు, ప్రోటీన్సు 10 గ్రాములనుంచి 12 గ్రాముల వరకు తక్కువగా ఉందనే అంచనా స్టడీలో తేలింది. మిడ్ డే మీల్సు కార్యక్రమం వారి ఆరోగ్య సూత్రాల ప్రకారంగానే కాకుండా వారు విద్య అభ్యసించడానికికూడా ఉపయోగపడే ముఖ్యమైన కార్యక్రమం. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం దానిని విరమింపజేసింది ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం అంతా ఈ మిడ్ డే మీల్సు ప్రోగ్రామును ప్రవేశపెట్టింది. కాని మీరు మాత్రం ఈ పథకాన్ని కొన్ని జిల్లాలలోనే ప్రవేశపెట్టి విరమించుకున్నారు. మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో ఆ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ప్రవేశపెట్టి జయప్రదంగా నిర్వహిస్తూ ఉంటే శక్తిసామర్థ్యాలులేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో దారుణంగా ఆపు చేయడం జరిగింది. ఆ పాపం మీకు చుట్టుకుంటుందని మనవిచేస్తున్నాను. దానిని రివైవ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను,

మన రాజ్యాంగం ప్రకారం మైనారటీస్ సంస్థలకు గ్యారంటీ ఇచ్చిన పరిస్థితి ఉంది గ్రామాలలో కాని హైదరాబాద్ నగరంలో కాని ఉర్దూ మాట్లాడే ముస్లిమ్సు ఉన్నారు. అలాగే క్రిస్టియన్సు ఉన్నారు. వారికి రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. మా ప్రాంతంలో ఎక్కువగా ముస్లిం సోదరులు ఉన్నారు. అక్కడ ఉర్దూ పాఠశాలలు కావాలని అడుగుతున్నారు. కనీసం అక్కడ ఉర్దూ సెక్షన్సు అయినా ఏర్పాటు చేసే పరిస్థితి కనిపించడంలేదు. మనం అక్కడ ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు కనుక దానిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగం పరంగా వారికి రక్షణ కలుగజేసి ఉర్దూకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఎం.

సందర్భంలో నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను విషయం గురించి చెప్పాలనుకుంటున్నాను. 9 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలలోపుఉండి డ్రాప్‌అయినపిల్లలకు నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్సు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా 24,572 నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్సు ఉన్నాయి. అవి సక్రమంగా పని చేయడం లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. దానికి సరైన అజమాయిషీ లేదు సూపర్‌విజను లేదు, ఒక కంట్రోలు లేదు. నూతన విద్యా విధానం ప్రకారం జిల్లా లెవెల్‌లో ఎడ్యుకేషను బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సూచన చేయడం జరిగింది. ఈనాడు 85% ఎలిమెంటరీ పాఠశాలలు మండలాలలో జిల్లా పరిషత్ అజమాయిషి క్రింద ఉన్నాయి. హైస్కూల్సు జిల్లా పరిషత్ అధీనంలో ఉన్నాయి. మున్సిపాలిటీస్ కొన్ని హైస్కూల్సును నడుపుతున్నాయి. వీటిని సమగ్రంగా అజమాయిషీచేసి క్రమబద్ధంగా సరైన శిక్షణ, విద్యాబోధన గరపడానికి జిల్లా లెవెల్‌లో ఎడ్యుకేషను బోర్డు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ఈ ప్రభుత్వం ఇంతవరకు అటువంటి చర్యలు తీసుకున్నట్లు మాకు కనిపించడంలేదు, ఇదివరకు పంచాయతీ సమితులు ఉండేవి. ఇప్పుడు మండలాలు చాలా చిన్నవి అయినాయి. ఉపాధ్యాయులకు, మేనేజిమెంటులకు దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి. చాలామంది టీచర్సు రాజకీయ కార్యకర్తలు అయిన పరిస్థితి దాపురించింది. మనం ఆశించిన మార్పులు తీసుకొని రావాలంటే జిల్లాలో ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పరచుటకు నూతన విద్యా విధానంలో పొందుపరచి జిల్లా లెవెల్‌లో ఎడ్యుకేషను బోర్డును స్థాపించండి. దానికి ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్ అధికారిని నియమించండి. జిల్లాలో ఉన్నటువంటి వివిధ సంస్థలు - ప్రయివేటు సంస్థలు, పంచాయతీ రాజ్‌కు సంబంధించిన సంస్థలు, మున్సిపాలిటీకి సంబంధించిన సంస్థలు - ఇవన్నీ సమన్వయ పరచడానికి, ఎడ్యుకేషనును అభివృద్ధి చేయడానికి ఆ బోర్డును ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

హయ్యరు ఎడ్యుకేషను గురించి కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొని వస్తాను. ఇటీవల కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అది ఎక్కడ వీలౌతుంది ? నా నియోజక వర్గంలో 5 మండలాలు ఉన్నాయి. ఏదైనా ఒక మండలంలో ఆ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందా అని పరిశీలించడం జరిగింది. విద్యావేత్తలను సంప్రదించడం జరిగింది. కొంతమంది ప్రిన్సిపాల్సును అడగడం జరిగింది. ఎక్కడైనా మనం

ప్రయివేటుగా జూనియర్ కాలేజీని నడపాలనుకుంటే దాదాపు 2 లక్షల రు ల నుంచి 2 లక్షల 50 వేల రు ల వరకు ఖర్చు అవుతుంది ఎకామొడేషను కాకుండా. 2 లక్షల రు.లు అంటే విద్యార్థుల దగ్గర ఎంత వసూలు చేయగలం, ఏలాగ నడపగలము ? అందులోను గ్రామీణ ప్రాంతాలలో, మండల కేంద్రాలలో పాఠశాలలు అంటున్నారు. దానికి అవకాశం ఉందా అని అంటే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా కోఆపరేటివ్ ఉద్యమం ఫెయిల్ అయిందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలు కూడా ఖచ్చితంగా విఫలం అవుతాయనే విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

- యిటీవల నేను ఇంటర్మీడియేట్ బోర్డుకు, హైయ్యరు ఎడ్యుకేషను పోవడం జరిగింది. వారు చెప్పినది ఏమిటంటే ఎక్కువగా సిటీనుంచి వస్తున్నవి, హైదరాబాదు నుంచి వరంగల్లు నుంచి పెద్ద పెద్ద పట్టణాల నుంచే అప్లికేషన్లు వస్తున్నవి; గ్రామీణ ప్రాంతాలనుంచి అప్లికేషన్లు రావడం లేదు, అని వారు చెప్పడం జరిగింది. మండలం హెడ్‌క్వార్టర్సులో జూనియరు కాలేజీలు అన్నిచోట్ల పెట్టడానికి వీలులేదు, కోఆపరేటివ్ సెక్టారులో వాటిని స్థాపించడానికి అవకాశాలు లేవు, గవర్నమెంటే ఏర్పాటు చేయవలసి ఉంటుంది. దానిగురించి ఆలోచించాలి లెక్చరర్సు విషయం గురించి ఆలోచిస్తే చాలా జూనియరు కాలేజీలలో లెక్చరరు లేరు. బిట్రగుంటలో ప్రిన్సిపాల్ లేరు. లెక్చరర్సు లేరు మూడు నాలుగు పోస్టులు లెక్చరర్సువి ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను ఎవడు పూరిస్తారు ? ఈ వ్యవహారం అంతా ఎవరు చూస్తారు ? యిదివరలో సర్వీసు కమీషను ఉండేవి. వారు లెక్చరర్సును సెలెక్టు చేసేవారు. యిప్పుడు కమీషనరేట్ ఫర్ హైయ్యరు ఎడ్యుకేషను అని పెట్టారు. వారే లెక్చరర్సును సెలక్టు చేసి ఎపాయింట్ చేస్తారు. దానివలన చాలా జాప్యము జరుగుతున్నది పోస్టులు ఫిలప్ చేయకుండా ఈమధ్యన ప్రభుత్వము పొదుపు కార్యక్రమము చేపట్టింది. ఈ విధంగా చేసినట్లయితే జూనియరు కాలేజీలలో లెక్చరర్సు లే జూనియరు కాలేజీలు మూతపెట్టే పరిస్థితి వస్తుంది కాబట్టి వెంటనే లెక్చరర్సును ఎపాయింట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ మధ్యన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రద్దుచేశారు. 1985 తరువాత ప్రారంభించిన కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ రద్దు చేశామన్నారు. దీనిగురించి ఒక ఆర్డినెన్సు తీసుకుని వచ్చారు తరువాత దీనిగురించి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది. దీనిమీద ప్రయివేటు యాజమాన్యం వారు హైకోర్టుకు వెళ్లితే అక్కడ రూలును స్ట్రైక్ డౌను చేయడం జరిగింది.

It is not contempt of the Court ?

యిది అంతా ఆలోచించి నిర్ణయం చేయండి. యూనివర్సిటీల విషయంలో ఈ ప్రభుత్వము వచ్చినతరువాత అనేక మార్పులు చేయడం జరిగింది. విశ్వవిద్యాలయాలకు విద్యావిధానాలు బోధించే విషయంలో వారికి అటానమస్ ఉండాలని మనం అందరం ఆశించాము. యిందులో ఎవరి రాజకీయ జోక్యము ఉండకూడదని అభిప్రాయపడ్డాము యిప్పటివరకు రాజకియం కొద్దిగొప్పో ఉన్నా యింత విచ్చలవిడిగా లేదు. ప్రజాస్వామికంగా ఎన్నికలు జరిపించి సిండికేట్ అని సెనేట్ అని బాడీస్ ఏర్పాటు చేశారు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికలు లేకుండా కౌన్సిల్ ఆఫ్ సిండికేట్ అని, కౌన్సిల్ ఆఫ్ సెనెట్ వారికికావలసినటువంటి వారిని నామినేట్ చేసుకోవడం జరుగుతున్నది అందువలన ఈవిశ్వవిద్యాలయాలలో రాజకీయంవిలయతాండవం చేస్తున్నటువంటి విషయాన్ని మంత్రిగారిదృష్టికితీసుకుని వస్తున్నాను వెంకటేశ్వర యూనివర్సిటీలో వైస్‌చాన్సలరు నియామకం జరిగింది నియామకంలో జరిగినటువంటి రాజకీయం మీకు తెలియపస్తున్నాను. లక్ష్మణ్ అనేఆయనను వైస్ చాన్సలర్‌గా నియమించడం జరిగింది. దీని గురించి సెర్చి కమిటీ అని ఒకటి ఉంటుంది. వారు మూడు పేర్లు పంపుతారు. వారు ముగ్గురిలో ఒకరితో "నాకు వైస్ చాన్సలరు పదవి అక్కరలేదు" అని వ్రాయించుకుని తమకు అనుకూలమైనవారిని శ్రీ లక్ష్మణ్ గారిని వైస్ చాన్సలరుగా అపాయింట్ చేసుకోవడం జరిగింది వారి పార్టీ లోకం పి గారికి సంబంధించినటువంటి వ్యక్తులకు ఆ విధంగా వైస్ చాన్సలరు పోస్టు యివ్వడం జరిగిందని, ఆ విధంగా అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను. పాలక వర్గానికి తొత్తుగా ఆయన నడుచుకుంటూ వారికి అనుకూలంగా చర్యలు తీసుకుంటున్నారు. స్కాలరుషిప్ వ్యవహారంలో యూనివర్సిటీ విద్యార్థులు యస్.యస్.యుకు యస్.యఫ్.ఐ ఎ.కు మరి యితర యూనియన్ల విద్యార్థులు మొత్తం 360 మంది వైస్ చాన్సలరు దగ్గరకు పోయి డిమాండు చేస్తే పోలీసుచేత వారిని రక్తాలు కారేటట్లు వారు ఈ స్టూడెంట్స్‌ను లాఠీలతో బాదించారు. అన్ని యూనియన్లవారు డిమాండుచేస్తే యస్.యస్.యుకు సంబంధించిన విద్యార్థులమీద కేసులు పెట్టించారు. దానికి సంబంధించిన ఫోటో తమరికి పంపిస్తున్నాను. (చైర్మను గారికి అందచేశారు. ఆ ఫోటోలో లేనటువంటి విద్యార్థులమీద కేసులు పెట్టారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉంది. అక్కడ శ్రీ రంగస్వామినాయుడుగారు మూడు ఏళ్ళనుంచి రిజిష్ట్రారుగా ఉంటున్నారు

మహిళా విశ్వవిద్యాలయము కనుక లేడీసే రిజిష్ట్రారుగా ఉండాలి. స్త్రీలకు సమానమైన ప్రతిపత్తి కలిగిస్తామని ఒకప్రక్కన చెబుతూ, అక్కడ మహిళ వైస్ చాన్సెలరుగా ఉండగా ఒక మేల్‌ను రిజిష్ట్రారుగా ఎపాయింట్ చేయడం అనేది ఎంతవరకు సమంజసము ? రిక్రూట్‌మెంటు మొదలు ఎడ్మిషన్సు వరకు ఈయనే చూస్తాడు. అక్కడున్నటువంటి వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను అక్కడున్నటువంటి మీటింగు హాల్‌ను పోలీసు స్టేషనుగా మార్చివేశారు. దానిని పోలీసు గది చేశారు లేడీస్‌కు అక్కడ టిఫిన్ చేయడానికి భోజనము చేయడానికిగాని అక్కడ వసతులు లేకుండా చేశారు. సంబంధించిన ఫొటో మీకు పంపించాను. దానిమీద మీరు విచారణ చేయించండి. దీనిమీద సభా సంఘాన్ని నియమించో లేక హైకోర్టు జడ్జిని నియమించో అక్కడ జరుగుతున్నటువంటి అన్యాయాలను విచారణ జరిపించి వారిమీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఉస్మానియా యూనివర్సిటీ భవనాలు చాలా పురాతనమైనవి చాలా శిధిలావస్థలో ఉన్నవి. అక్కడ 70 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చుట్టూ కాంపౌండుగోడ కట్టారు. వర్షము వస్తే నీళ్లు కరుతాయి భవనాలలో వెలుతురు లేదు. అటువంటి సౌకర్యాలు కల్పించకుండా చుట్టూ 70 లక్షల రూపాయలతో కాంపౌండువాల్ కట్టించారు. ఎవరికో ఉపయోగపడేందుకు ఈ పని చేయించారు అని అనుకుంటున్నారు పి జి. కోర్సు గురించి కామన్ ఎంటరెన్సు ఎగ్జామినేషను పెట్టారు. కొంతమంది స్టూడెంట్సు పాసు అయినారు. వారిని ఉస్మానియా యూనివర్సిటిలో ఎడ్మిట్ చేసుకోవడంలేదు. 23వ తేది రిజల్టు పబ్లిష్ అయినాయని ప్రస్తుతానికి ఎడ్మిట్ చేసుకోవడం లేదని ఏదోఏదో చెబుతున్నారు. పాసు అయినవారిని ఉస్మానియా యూనివర్సిటీలో తీసుకునేటట్లు వారికి న్యాయం జరిగేటట్లు చూడగలరు భువనగిరినుంచి బుద్ధ విగ్రహం తెప్పించడానికి 200 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు భువనగిరి నుంచి హుసేన్‌సాగరుదూరము30మైళ్లు ఉంది ఈ30మైళ్లు విగ్రహాలను తరలించడానికి 200లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు అంటేనవ్వాలా? లేక ఏడ్వాలా? కాలేజీలలో కూర్చునేదానికి వసతులు లేకపోతే వాటి విషయం పట్టించుకోవడంలేదు. బుద్ధ విగ్రహం తెప్పించడానికి రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. యిటువంటి చర్యలను మాపార్టీ తరఫునుంచి నేను ఖండిస్తున్నాను. అనేక అవకతవకలు జరుగుతున్నాయి, తెలుగు తోరణం అని ఒక కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నారు దీని వలన ఎవరికి ఉపయోగము ? ఈ డబ్బు యిండ్లులేని పేదవారికి ఎందుకు యిండ్లు

కట్టించి యివ్వరు (బెల్) మీరు బెల్ మ్రోగిస్తున్నారు మాట్లాడవలసింది చాలాఉంది. చాలా విషయాలు విద్యాశాఖామాత్యులకు ఈ డిమాండు మీద తమద్వారా తెలియపరచ వలసి ఉంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిఉంది. పార్టీతో ప్రమేయం లేకుండా సమగ్రమైన సమన్వయమైన కృషి జరగాలి. యింకా అనేక విషయాలు ఉన్నాయి. తరువాత అవి మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తాను. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య :— అధ్యక్షా, ఈ విద్యా పద్దు మీద కొన్ని ముఖ్య మైన విషయాలను విద్యాశాఖమంత్రి గారికి మీద్వారా తెలియజేస్తున్నాను. ఈ 1988 —89 బడ్జెటు రు. 793,33,14,000 లు కేటాయించారు ఇది చూడడానికి పెద్ద పద్దుగా వుంది కానీ మన ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థ మాత్రం చాలా అస్థ వ్యస్థంగా వుంది

"What is already understood is better perceived"

అని ఫిలాసఫీలో ఒక దిక్షం వుంది అంటే ఇదివరకే తెలిసిన విషయాలు మరింతగా అర్థం అవుతుందని దీని యొక్క సారాంశం. చిన్న పిల్లలకు విద్యాభిరుచి కల్పించి యువకులకు సెకండరీ స్కూలు తర్ఫీదు యిచ్చి దాన్ని ఉన్నత విద్యాస్థాయికి ప్రోత్స హించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద వుందనేది మరువకూడదు. పర్‌ఫార్మెన్స్ బడ్జెటులో విద్యామంత్రి గారు ఈ మోటివ్‌ను ముందుకు తీసుకొని పోయినట్లు చాలా ప్రయత్నం చేసినట్లుగా తన లక్ష్యాన్ని ఉల్లేఖించినట్లు చెప్పారు. కాని ఆచరణలోకి రావడానికి చాలా దూరం ఆంధ్ర దేశంలో ఈ విద్యాశాఖ పయనించవలసి వుంటుందనే విషయాన్ని మరచి పోకూడదు. 1990 నాటికి ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ని యూనివ ర్సల్‌గా చేయడానికి, కోటి 11 లక్షల మందిని 6_11 సంవత్సరాలు, 11_13 సంవ త్సరాలు మధ్యగల వారిని కోటి 11 లక్షల మందిని ఎన్‌లిస్ట్ చేసి, వారికి విద్యను నేర్పాలి. 40 మందికి ఒక టీచరు ప్రకారం అయినట్లయితే, 3 లక్షల మంది టీచర్లు కావలెను. ఈ రోజు సుమారు 2 లక్షల చిల్లర ఉపాధ్యాయులున్నారు. ఇప్పుడు రిక్రూట్‌మెంట్ ఆపారు. 1990 నాటికి కోటి 11 లక్షల మందిని ఎలిమెంటరీ స్కూళ్ళలో చేర్చి ఏ విధంగా విద్యను నేర్పుతారు ? దీనికి విద్యా మంత్రి గారు

సమాధానము ఎంతయినా చెప్పాలి. సింగిల్ టీచర్ స్కూళ్ళు 21 వేలున్నాయి. అందులో 4,500 స్కూళ్ళను డబుల్ టీచర్ స్కూళ్ళుగా మార్చారు. ఇంకా 16,500 సింగిల్ టీచర్ స్కూళ్ళున్నాయి. ఈ స్కూళ్ళు హరిజన, గిరిజన, వాడలలో, వెనుకబడిన తరగతులున్న కాలనీలలో హామ్‌లెట్స్‌లో వున్నాయి 1982—83 లో కూడా ఈ సింగిల్ టీచర్ స్కూళ్ళను డబుల్ టీచర్ స్కూళ్ళుగా మార్చే ఒక పథకాన్ని వేశారు. రామారావు గారి ప్రభుత్వము వచ్చిన తరువాత, స్పెషల్ టీచర్స్‌ను రిక్రూట్ చేసి, మొదట వారిని సింగిల్ టీచర్ స్కూళ్ళలో వేసి, కొందరు టీచర్లు రిటైర్ అయిన తరువాత వీళ్ళను రెగులరైజ్ చేసి ఇతర చోట్లకు బదిలీ చేశారు. 17 వేల సింగిల్ టీచర్ స్కూళ్ళు డబుల్ టీచర్ స్కూళ్ళుగా మార్చవలసి వుంది. దీన్ని పర్‌ఫార్మెన్స్ బడ్జెటులో చెప్పారు. సింగిల్ టీచర్ స్కూళ్ళంటే వందమందికి ఒక టీచరు అన్నమాట. ఒక రూములో వందమంది పిల్లలకు టీచరు నిలబడి అదియూ హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల వారికి చదువు చెప్పాలంటే వాస్తవంగా పిల్లలకు ఆ పరిస్థితులలో చదువు వస్తుందా అని అంటున్నాను తక్కువ పిల్లలకు ఏ విధంగా టీచర్ చెప్పే పాఠాలను గ్రహించడానికి అవకాశముంటుంది ? ఒక రకంగా, ఈ సింగిల్ టీచర్ స్కూళ్ళు పెంచడం లెక్కలకు సరిపోతుందేమో గాని వాస్తవంగా ముఖ్యంగా హరిజన, గిరిజన వెనుకబడిన తరగతుల పిల్లలకు చదువు నేర్చుకోడానికి ఇది తోడ్పడడం లేదు.

ఈ రోజు సుమారు 50 వేల ఎలిమెంటరీ, అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళున్నాయి. 70-75 లక్షల నుంది ఇందులో చదువుతున్నారు. విద్యా శాఖ మంత్రిగారు ఈ విషయం మీద ఒక కమిటీనివేసి, పరిశీలన చేయాలని, విద్యా సౌకర్యము ఏ విధంగా పిల్లలకు లభ్యమవుతున్నదో తద్వారా తెలుస్తుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వము నడిపే స్కూళ్ళలో తమ బిడ్డలకు చదువు వస్తుందని నమ్మే తల్లి దండ్రులు ఈ రోజున లేరు. దీనిని ప్రభుత్వము గుర్తించడం అవసరం. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ తీర్చి దిద్దడానికి నిపుణులతో ఒక కమిటీని వేయడం ఎంతయినా అవసరం. కాన్వెంట్, ఇంగ్లీషు మీడియం తెలుగు మీడియం ప్రయివేటు స్కూళ్ళు వేల సంఖ్యలో వస్తున్నాయి. ఎందుకు వేల సంఖ్యలో వస్తున్నాయో దీనిని ప్రభుత్వము గుర్తించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు రిక్షా కార్మికుడు కూడా తాను చాలీ

చాలని కూలీతో జీవితం గడుపుతున్నా, తనబిడ్డల చదువు కొరకు రు. 30-20 లయినా నెల జీతము క్రింద ఖర్చుపెట్టి, ప్రయివేటు స్కూళ్ళలో చదివిస్తున్నారు. అదే ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూళ్ళలో తమ బిడ్డలకు చదువు రాదనే అభిప్రాయం సాధారణ కార్మికులలో కూడా కలగడం, ప్రభుత్వము ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదని భావిస్తున్నాను. ధనికులు, మధ్య తరగతి వారు ఎలాగైనా డబ్బులు ఖర్చుచేసి, వారి బిడ్డలకు ట్యూషన్ పెట్టి, విద్యలో ముందుకు తీసుకొని పోతున్నారు. 10 శాతం వ్యవసాయకార్మికులు పేదవారు, హరిజనగిరిజనులు వారిబిడ్డలనుస్కూళ్ళకుపంపుటకు లేని స్థితిలో వున్నారు. విద్యా రంగములో వాళ్ళు ఎంతో వెనుకబడి వున్నారు. పూటకే గడవని స్థితిలో వున్నాయి వాళ్ళ కుటుంబాలు. వారి పిల్లల విషయంలో ప్రభుత్వము ప్రాథమిక విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మనవి చేస్తున్నాను. ఏ రకంగా సామాన్యుడికి విద్య వస్తుందో ఈ ప్రాథమిక విద్య మీద నిపుణులతో ఒక కమిటిని వేయాలని ఒక జనరల్ సర్వే జరపాలని సూచన చేస్తున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఓవరాల్ చేయాలి. ప్రాథమిక, ఎలిమెంటరీ స్కూళ్ళను పునరుద్ధరించడానికి ప్రభుత్వానికి తగిన చర్యలు తీసుకోడానికి సమయం ఆసన్నమైందని చిన్న వయసులోనే, చిన్న వయస్సుగల పిల్లలకు అర్థముకాని చదువులు దాపురించాయని ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌న్ని ధరోగా ఓవరాల్ చేయాలని మనవి చేస్తున్నాను 50 మందికి ఒక టీచరును ఏర్పాటు చేసినా 70-80 వేల టీచర్లు అవసరముంటుంది. దగ్గర దగ్గరగా లక్ష టీచర్లను రిక్రూట్ చేయాలి. దీనిమీద విజిలెన్స్, తరువాత చెకప్ వుండాలి. మ॥ 12-50 డి. ఇ. ఓ. వస్తున్నాడంటే మేము భయపడేవాళ్ళం ఈ డి. ఇ. ఓ. ఏ స్కూలుకి పోయినట్టుగాని పరిశీలించి చెక్ చేసినట్టు గాని తనిఖీ చేసి రిమార్కులు వ్రాసినట్టుగాని మాకు ఏమి కనబడడంలేదు, ఈ తనిఖీ వ్యవస్థను కట్టుదిట్టము చేయాలని చెప్పారు గాని అది కట్టుదిట్టము కాలేదు. పైగా ఉపాధ్యాయులలో ఇంకా కట్టుదిట్టము చేయవలసిన అవసరం ఉంది. మోటివేషన్ కూడా ఆవేశ లేదు. బదిలీలు, ట్రాన్స్‌ఫర్లు వీటితో సరి అయిన సంబంధాలు ఎడ్మినిస్ట్రేషన్ మెంటెయిన్ చేయనందువల్ల ఒక రకమైన గాప్ ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్య ఏర్పడింది. దీనిని పునరుద్ధరించుకోవడంలో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఇటీవల కృషి చేసింది అనే విషయం మాకు కూడా అర్థం అవుతున్నది. అయినప్పటికి కూడా దీనిని కొంత పునరుద్ధరించుకోడానికి దానికి విద్యాశాఖ చాలా ఎక్కువ ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఆ విధంగా

మోటివేషన్ కూడా కల్పించి ప్రాథమిక విద్యను తీర్చి దిద్దే దానికి విద్యాశాఖ మంత్రి గారు ఒక కమిటీని వేసి సమగ్ర సమాచారం తెప్పించుకొని చేయవలసినటువంటి అవసరం ఉంది. పోతే డివిజన్ ట్రాన్స్‌ఫర్లు అన్నారు, మంచిదే. వీటికి ప్రిన్సిపల్ ఏమీ లేదు. గ్రామ సీమంలో ఉపాధ్యాయులు నివశించే దానికి ఈ రోజు ఒకటే ఒక విషయం ఉండడానికి ఇల్లు కూడా దొరకడంలేదు. అతను హరిజనుడు అయితే బాడుగకు ఇళ్ళు ఇవ్వడం లేదు. స్వంత ఊరిలో స్వంత ఇంటిలో ఉండి స్కూలులో చదువు చెప్పే ఉపాధ్యాయులు చాల మంది ఉన్నారు అందువల్ల ఈ డివిజన్ ట్రాన్స్‌ఫర్లు చేసేటప్పుడు ప్రభుత్వం దీని మీద సమగ్రంగా ఒక ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ముఖ్యంగా ఉపాధ్యాయులకు గ్రామ సీమలో వెనుకబడిన ప్రాంతాలలో ఇళ్ళ సమస్య అనేది చాల ముఖ్యమైనటువంటి సమస్య చాలమంది ఊరిలో ఇళ్ళు దొరకక బాధ పడే వారే ఊరిలో ఇళ్ళు తీసుకోడానికి కూడా వీలు కానటువంటి పరిస్థితి, ఆ స్థితిని దాటాలి అంటే ఖచ్చితంగా ప్రతి స్కూలుకి ఉపాధ్యాయునికి ఒక క్వార్టరు కట్టి ఇవ్వడం అనేది కీలకమైనటువంటి విషయం. దీని మీద ఒక కార్పొరేషన్ స్పెషల్‌గా పెట్టి వాళ్ళ జీతాలలో మంచి ఇంత పర్సెంటేజి అని పట్టుకుని చేసినందువల్ల ప్రభుత్వానికి మొదట పెట్టుబడే గాని తిరిగి రికరింగుగా తరువాత వస్తుంది. అందుకని స్కూల్సుకి ఎటాచ్ అయ్యే రకముగా టీచర్లకు ఇళ్లు ఏర్పాటు అనేది కీలకమైనటువంటి విషయం దీనికిచ్చ పోలీసు వారికి హౌసింగు కార్పొరేషన్ పెట్టినట్లుగానే టీచర్సుకి కూడా ఒక హౌసింగు కార్పొరేషన్ పెట్టి లేదా ఇప్పుడు ఉన్న హౌసింగు కార్పొరేషనులో ఒక శాఖను ప్రారంభించి ఆ విధంగా టీచర్సుకి గ్రామ సీమంలో క్వార్టర్లు ఏర్పాటు చేయడం అనేది కీలకమైనటువంటి విషయం. ఎందుకంటే వారు ఆ క్వార్టరులో నివశించి బిడ్డలను ప్రశాంతంగా చదువు చెప్పేదానికి అవకాశం ఉంటుంది. ఇది పరస్పరం ఇంటర్‌లింకు అయినటువంటి సమస్య. ఈ సమస్యని విద్యాశాఖ మంత్రిగారు ఆలోచిస్తారని చెబుతున్నాను. పోతే సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రెండు మూడు ముఖ్యమైన విషయాలు రాష్ట్ర ప్రభుత్వ నవరించడం అవసరం. ఎందుకని అవసరమంటే పెట్టిన హైస్కూల్సు సుమారు 5 వేలు ఉన్నాయి. ఈ ఐదు వేలలో 70 వేల 800 మంది టీచర్లు పని చేస్తున్నారు. విద్యార్థులు 23 లక్షలమంది ఉన్నారు. చాల సెక్షన్లలో ఒకటికి 120 మంది ఉంటే ఒక టీచరు 120 మందికి చదువు నెప్పాల్సిన సెక్షనులు రాష్ట్రంలో వందలాది సెక్షనులు ఉన్నాయి. ఒకటి. కొన్ని చోట్ల ఒక టీచరు ఒక క్లాసులో

200 మందికి కూడా చెప్పి సెక్షన్సు విడదీయకుండా ఉన్న స్కూల్సు ఉన్నాయి. ఉదాహరణకి నెల్లూరులో జిల్లా పరిషత్తు హైస్కూలు దర్గామెట్‌లో ఉండేది, ప్రతి క్లాసులో 150, 160 మంది, సెక్షనులు లేకుండానే సెకండరీ స్కూలులో టీచ్ చేస్తు న్నాడు. ఏమిటి, దీని అర్థము . ఏమి, లెక్చరరా, ఉపన్యాసిస్తే అర్థము చేసుకునే దానికి ? మా చిన్నప్పుడు 40 మంది 50 మంది దాటితే ఒక సెక్షను పెట్టి, 27 మందికి కూడా ఒక సెక్షను పెట్టి నడిపిన రోజులు ఉన్నాయి. ప్రతి వాడి ముఖము చూసి ఎంతవరకు ఆ విద్యార్థి గ్రహిస్తున్నాడు. ఫాలో అవుతున్నాడు లేదా అని చూసి క్వశ్చన్సు వేసి ఆ రకంగా క్లాసు చెప్పేవారు. ఒప్పు వచ్చేది. కాని ఈరోజు 120 మంది ముఖము చూసి చెప్పడానికి టీచరుకి ఎక్కడా వీలు లేదు. విద్యార్థి ఫాలో అవుతున్నాడా లేదా అన్నది ఎక్కడ గమనించగలడు ? అందుకని టీచింగు ప్రోసెస్ సెకండరీ ఎడ్యుకేషనులో అస్తవ్యస్తం అయిపోయింది. ఒక టీచరు 120 మందికి ఎట్లా చెప్పగలడు ? సైంటిఫిక్‌గా లేదు అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తు న్నాను 120 మంది సెకండరీ ఎడ్యుకేషనులో ఎట్లా నేర్చుకోగలరు ? ఏ రకముగా ఫలితాలు వస్తున్నాయి అనేది కూడా ఒక తూరి విద్యాశాఖ ఆలోచించుకోవడం అవస రం. దీంట్లో ఇప్పుడు మీరు పెట్టిన నారమ్సు 50 మంది. 50 మందికి దాటిన వెంటనే ఒక సెక్షను ఎందుకు ఇవ్వరు ? ఎందుకని అంటే ఒక రకంగా చెప్పాలిస్తే వస్తే జీతాలు ఇచ్చే వారు ఒకరు, అజమాయిషి చేస్తే వారు మరొకరు, విధులు నిర్ణ యించే వారు ఇంకొకరు, ఇట్లా మూడు విధాలుగా ఉండే విద్యా శాఖకు అమ్మ, అబ్బ కట్టుదాట్లు లేకుండా పోయాయి, ఇటువంటి పరిస్థితి వచ్చింది అని నేను సూటిగా చెబు తున్నాను ఎందుకని అంటే ఎక్కువ భాగము విద్యాశాఖ నిర్వహించే స్కూల్సులేవు. విద్యా శాఖ పేరే గాని అన్ని గ్రాంట్లు ఇవవడమే. జిల్లా పరిషత్తులకు లోకల్ బాడీస్‌కి ప్రయివేటు వ్యక్తులకు గ్రాంట్సు ఇవ్వడమే గాని జీతము ఇచ్చే వాడు ఒకడు అజమా యిషీ చేసేవాడు మరొకడు. జీతము ఇచ్చే వాడి మాట వింటాడు గాని అజమాయిషి చేసేవాడి మాట వినడు. అది సాధారణమైనటువంటి కేరెక్టరు. అందువల్ల విద్యా శాఖ పెట్టే ఖర్చు తనిఖీ చేసే అధికారం లేకుండా ఖర్చు పెడుతున్న పరిస్థితి దిగజారి రిదని చెప్పి చెప్పక తప్పదు. అందువల్లనే విద్యా రంగంలో ఆశించిన ఫలితాలు మనం సాధించలేకుండా ఉన్నాము. కాబట్టే ఈ సెకండరీ ఎడ్యుకేషనులో 50 మందికి మించినప్పుడు సెక్షనులు ఇవ్వాలి, సెక్షన్సుకి తగిన టీచర్సుని ఇవ్వాలి, అది జిల్లా

పరిషత్తుగాని ఎవరికైనా గాని ఇవ్వాలి దానిమీద రెడ్‌టేపిజమ్ ఉండకూడదు, వాయిదా అనేది ఉండకూడదు అని మేము అభిప్రాయపడుతున్నాము. కొత్తగా పెట్టే హైస్కూల్సుకి బాలుర స్కూల్సు అయితే ఐదు ఏళ్లు, బాలికల స్కూల్సు అయితే మూడేళ్ళు గ్రాంటు ఇన్ ఎయిడ్ ఎడ్మిట్ చేయడం ఈ ఐదేళ్లు మూడేళ్లు లోపల ఆ క్రొత్తగా ప్రారంభించిన హైస్కూళ్ళకు టీచర్లు రాక పిల్లలు ఏమి చదివి ఎట్లా పాస్ కావాలి ? అందువల్ల ఒక ఐదేళ్ళ పాటు టీచర్సు లేనటువంటి కొత్తగా ప్రారంభించిన హైస్కూల్సు నష్టపోతున్నాయి. యింకొక విషయం, హైస్కూలు ఎడ్యుకేషన్ పరిస్థితి ఏమిటంటే, ఒక విషయం మీ దృష్టికి తెస్తాను ఎప్పుడయితే పోలీసు బందోబస్తు పెట్టి మీరు పరీక్షలు ఖచ్చితముగా నిర్వహిస్తున్నారో అటువంటి చోట 15 శాతానికి మించిన రిజల్ట్సు రావడంలేదు. మీరు ఖచ్చితంగా రాష్ట్రం అంతటా పోలీసు బందోబస్తు పెట్టి పరీక్షలు నడిపించండి ప్రతి జిల్లాలో కూడా 15 శాతము కంటే విద్యార్థులు పాస్ కావడం, ఈ రోజు హైస్కూలులో 10 వ క్లాసులో పాస్ కావడం అసంభవం అనే విషయాన్ని మీ దృష్టికి నేను తీసుకువస్తున్నాను. అందువల్ల ఈ రోజు ఎందువల్ల ఈ పరిస్థితి కాపీయింగు అని నేను బ్లేము చేయడంలేదు. ఈరోజు టీచర్లు లేక 120 మందికి 200 మందికి చెప్పేది అర్థము కాక ఎక్కడికక్కడి ఉండే ఒక రకమైనటువంటి బాక్‌గ్రౌండు కాపీల మీద ఆధారపడి పాస్ కావాలి అనేటటువంటి బాడ్ బేగ్రౌండు ఈరోజు ఉన్నది. దీనికి రెమిడీ ఏమిటి ? పోలీసు బందోబస్తుకంటే కూడా ఉపాధ్యాయులను నియమించి బాగా చదువు చెప్పించి విద్యార్థులలో తెలివితేటలను కల్పించేటట్లు చేయడంఅనేది కీలకమైనటువంటి విషయం. పోలీసు బందోబస్తులు కాదు. మీరు పెట్టి చూడండి. అన్ని జిల్లాలలో నెక్స్టు ఇయర్. 15 శాతం కంటే ఎక్కువ రిజల్ట్సు పాస్ వస్తే అప్పుడు అడగండి. దీనిమీద కమిటీ వేసి దీని మీద పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలి. అదీగాక ప్రశ్న పత్రాలు లీకు కావడం అన్నది ప్రతి రోజూ జరుగుతూనే ఉంది. దానిని నివారించలేము అన్నది కూడా తెలిసి పోయింది. ఎక్కడనో ఒకచోట ఎట్లాగో అట్లా ఆఖరికి అవి స్వీడన్‌లో ప్రింటు చేసినాగాని పట్టుకొచ్చే ఏజన్సీలు ఉన్నాయి. అందుకని ఈ లీకేజిని అరికట్టలేరు అని తెలిసిపోయిన తరువాత దీనికి ఒక రెమిడీ ఉంది, అది మేము సూచిస్తున్నాము. ఏమిటంటే మల్టి క్వశ్చన్ పేపర్ సిస్టమ్ అనేది యూనిస్టాండర్డు కవశ్చన్ పేపర్, ఐకే స్టాండర్డు కలిగినటువంటి ఒక 5, 6, ప్రశ్న పత్రాలు క్లాసులో ఇచ్చే చేయడం. ఆ రకంగా చేసి ఈ లీకేజిని ఎదుర్కొనే దానికి విద్యాశాఖ ఒక ఏర్పాటు

చేసుకోవడం మంచిదనేది నేను సలహా చెబుతున్నాను. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం వారు ప్రకటించిన నూతన విద్యా విధానం సారాంశం ఏమిటంటే సామాన్య ప్రజానీకానికి చదువు అక్కరలేదని భావం వస్తున్నది. నెహ్రూగారు, రాజ్యాంగం రచించిన పెద్దలు స్వాతంత్ర్యము వచ్చిందనే ఉత్సాహంతో విద్యను సార్వత్రికంగా భావించిన మాట నిజమే కాని యిప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఆ ఉత్సాహం లేదు. వారు పెట్టిన నూతన విధానం సారాంశం పెట్టుబడిదారుల కాంపిటేషన్ అవసరాలకు వీలుగా ఎక్స్‌పర్ట్స్‌ను తయారు చేసుకునేందుకే ఆ విధంగా నూతనంగా మార్పులు చేసినట్లు అర్థం అవుతున్నది. లేకపోతే విద్యారంగంలో యీ ఎలిమెంటరీ, సెకండరీ ఎడ్యుకేషన్ అభివృద్ధికి రాష్ట్రాలకు విద్యారంగం పెట్టుబడిలో 50 శాతం అయినా కేంద్ర ప్రభుత్వం వారు భరించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం యీ రెసిడెన్షియల్ స్కూల్సు సాంకేతిక విద్యాభివృద్ధికి సంబంధించిన స్కూల్సు ఏర్పాటుకు మాత్రమే డబ్బు యిస్తున్నది. దీనిని అపోజ్ చేయవలసిన అవసరం చాలా ఉంది.

డాక్టర్ బి. సుందరరామిరెడ్డి :— కేంద్ర ప్రభుత్వం ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు డబ్బు యివ్వడంలేదని సభ్యులు అంటున్నారు. కాని ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ అన్నిటెమ్సు క్రింద వారు సెంట్ పెర్సెంటు గ్రాంటుగా యిస్తున్నారు

శ్రీ జక్కా వెంకయ్య :— ఆపరేషన్ బ్లాక్ బోర్డు క్రింద 50 శాతం మాత్రమే యిస్తున్నది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం విద్యారంగం మీద 400 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు యిస్తున్న దానిలో మొత్తం 20 కోట్ల రూపాయలు మాత్రమే క్రిందటి సంవత్సరం వచ్చింది. అంతకు మించలేదు, కాని ఎలిమెంటరీ, సెకండరీ ఎడ్యుకేషన్ ఖర్చుల మొత్తంలో 50 శాతం కేంద్రప్రభుత్వం భరించాలని చెబుతున్నాను. తరువాత యీ జూనియర్ కళాశాలలను కోఆపరేటివ్ సెక్టారులో నడపడం మంచిది కాదు. ఇది కోఆపరేటివ్ రంగంలో చేస్తే మామూలుగా ప్రయివేటు మేనేజిమెంటువారి మాదిరిగా నాసిరకం విద్యాబోధన, తక్కువ జీతాలు ఉపాధ్యాయులకు యివ్వడం వంటి పద్ధతులు అవలంబించబడతాయి. ఇపుడు ప్రభుత్వం వారు కోఆపరేటివ్ సెక్టారులో మండలానికి ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి 650 ప్రారంభించారు. ఇంకా 450 దాకా పెడతామంటున్నారు కాని యీ జూనియర్ కళాశాలలను ప్రభుత్వమే ఓపెన్ చేయకుండా యీ విధంగా కోఆపరేటివ్

రంగానికి యివ్వడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఈ కాలేజీలు మఖలో పుట్టి పుబ్బలో నశించిపోతాయి. ఇప్పుడు యీ పియిడెడ్ కళాశాలలు కూడా కోఆపరేటివ్ సెక్టారు క్రింద రిజిస్టరు అయినవే కాబట్టి ఆ కోఆపరేటివ్ అనే పదం తీసివేస్తే అవి ప్రయివేటు కళాశాలలుగానే ఉంటాయి. వాటివల్ల విద్యాభివృద్ధికి ప్రయోజనం ఏమీ ఉండదు. తరువాత యీ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులు చాలా ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వం యిచ్చిన బాన్ ఆర్డరువల్ల వాటిని ఫిల్ చేయడంలేదు. బిట్రగుంటలో ఒక జూనియర్ కాలేజీ పెట్టారు. నేరేడుచెర్లలో ఒక జూనియర్ కాలేజీ పెట్టారు. కాని అందులో లెక్చరర్స్ పోస్టులు ఫిల్ చేయలేదు. కాబట్టి ఆ కళాశాలలో లెక్చరర్స్‌ను వేసుకోవడానికి బడ్జెటుపెట్టి ఆ పోస్టులను భర్తీ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. తరువాత యూనివర్శిటీ స్థాయిలో సైన్సు గ్రూప్ క్రింద ఎక్కువ కాలేజీలు ఓపెన్ చేయాలని మంత్రిగారు అన్నారు నా స్వంత తాలూకా నిడవలూరులో ఉన్న కాలేజీలో లెక్కలు, సైన్సు గ్రూపు లెక్చరరు అవసరం లేకుండానే బి ఏ లో కొన్ని సెక్షన్సు ప్రారంభించడానికి వీలుందని చెప్పాను యూనివర్సిటీ గ్రాంట్సు కమిటీవారు కూడా దానిని అంగీకరించారు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు కూడా అంగీకరించింది అయినా అక్కడ సెక్షన్సు ఓపెన్ కాలేదు నేను తిరిగి తిరిగి ఆ ఫైలు మూలపడేసి కూర్చున్నాను. అందువల్ల సైన్సు, లెక్కలు గ్రూపులకు సంబంధించిన సెక్షను డిగ్రీ కాలేజీలలో అవసరమైనవి వెంటనే ఓపెన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక రాత్రి కళాశాలలను ప్రభుత్వం మూసివేయడానికి పూనుకున్నది అది మంచిపని కాదు. పిల్లలు లేకపోతే కాలేజీలు మూసివేయవచ్చును కాని నెల్లూరులో సాయం కళాశాలలో పి. ఆర్. కళాశాలలో 3000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పగలు కళాశాలలో కూడ 3000 మంది విద్యార్థులు ఉన్నారు. రాత్రి కళాశాలలో ఉద్యోగాలలో పనిచేసేవారు కరస్పాండెన్స్ కోర్సులో వారు అర్థం చేసుకోవడానికి వీలు లేనివి చదువుకోవడానికి చేరుతుంటారు. పగలు కళాశాలలో మాదిరిగా 3000 మంది విద్యార్థుల సాయం కళాశాల పి. ఆర్. కళాశాలను మూసివేయ కూడదని దాని కంటిన్యూయేషన్‌కు పర్మిషన్ యివ్వాలని కోరుతున్నాను. తరువాత ఆంధ్రరాష్ట్రంలో తెలుగు భాషను అభివృద్ధి చేస్తామని చెబుతూనే ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో తెలుగు టీచర్సును వేయడంలేదు. తమిళనాడులో ప్రతి స్కూలులోనూ ఒక తమిళపండితుని వేసినారు. అదే విధంగా యిక్కడకూడా ప్రతి స్కూలులోనూ తెలుగు పండితులను

వేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఉర్దూ భాషకు సంబంధించిన ఉపాధ్యాయులనుకూడా వేయాలి. అవసరం అయితే ఇతర సబ్జక్టులకు కూడా వారు బోధించే ఏర్పాట్లుచేసి యీ తెలుగు పండితులను ప్రతిస్కూల్సులోనూ వేయాలని కోరుతున్నాను అట్లాగే ఓరియంటల్ కళాశాలలను కూడా ఎత్తివేయడం మంచిది కాదు. మన రాష్ట్రంలో తెలుగుభాష యింకా అభివృద్ధికావాలంటే దానికి గౌరవం, ప్రోత్సాహం లభించాలంటే యీ ఓరియంటల్ కాలేజీ ను ఎత్తివేయకుండా వాటిని స్ట్రీమ్‌లైను చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను ప్రతి దశలోనూ విద్యార్థికి యీ ఓరియంటల్ లాంగ్వేజెస్ బోధన జరిగేలా చూడాలని కోరుతున్నను 793 కోట్ల రూపాయలు అంటే సుమారు 809 కోట్ల రూపాయలదాకా ఖర్చుపెట్టే ఈ విద్యాశాఖ యొక్క మంత్రికి కేబినెట్ ర్యాంక్ వుండకపోవడం చాలా శోచనీయమైన విషయం. ఇది చాలా ముఖ్యమైన శాఖ ఏ శాఖకు 400 కోట్లకు మించి ఖర్చు పెట్టడంలేదు, ఒక్క విద్యాశాఖే 800 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది. ఈ శాఖలో అనేక స్థాయిలలో అనేక నిర్ణయాలు చేయవలసిన పరిస్థితులలో ఈ శాఖ మంత్రికి కేబినెట్ స్థాయి ఇవ్వడం అవసరం. ఈ శాఖకు ఇంద్రారెడ్డిగారు వున్నారా లేక ముద్దు కృష్ణమనాయుడుగారు వున్నారా అనేది ప్రధానం కాదు వ్యక్తి ప్రధానం కాదు. ఏ వ్యక్తి వున్నా సకాలంలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని ముందుకు పోవలసిన అవసరం వుంది. కాబట్టి ఈశాఖ మంత్రికి కేబినెట్‌ర్యాంక్ ఇవ్వడం అవసరమని కోరుతున్నాను. ఈ విద్యాశాఖా మంత్రిగారు ఉద్యోగస్తులతో, ఉపాధ్యాయులతో మంచి రాపోర్ట్ బిల్డప్ చేసుకొన్నారు ఇకముందు కూడా వారితో మంచి సంబంధాలను కొనసాగిస్తూ వారితో సమావేశాలు జరిపి అభిప్రాయాలను తెలుసుకొని విద్యావిధానం అభివృద్ధి చెందడానికి చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ) :— అధ్యక్షా, ప్రజలకు కనీసావసరమైన విద్యా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంనాటికి అందరికీ విద్యావకాశాలు కల్పిస్తామన్నారు. కాని మన రాష్ట్రంలో అక్షరాస్యుల సంఖ్య తీసుకొంటే ఇంకా 28 శాతంలోనే ఉన్నాం. ఇక మనరాష్ట్రాన్ని గత 5 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యంచేస్తూ విద్యా సంస్థలు వ్యాపార

సంస్థలుగా తయారై విద్యను అమ్ముకొనే విధానాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన నవోదయ సంస్థలలో అడ్మిషన్స్‌కు సంబంధించిన రూల్స్ ఏవిధంగా వున్నాయంటే కేవలం ధనిక, భూస్వామ్య వర్గాల వారి పిల్లలకు మాత్రమే వాటిల్లో ప్రవేశం లభించేట్టు వున్నాయి. అదే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు చేపడుతున్న మండల సహకార జూనియర్ కళాశాలలో కూడా అలాంటి పరిస్థితి వుంటుంది. అందులో రెండు లక్షల పెట్టుబడి పెట్టిన ఒక ధనాఢ్యుడు 20 లక్షలు సంపాదించుకొంటాడు. విద్యార్థులయొక్క తల్లిదండ్రుల గుండ్లు గొరిగి, వారి జేబులు కత్తిరించి ధనం సంపాదిస్తారు. ఆర్థిక శాఖామాత్యులు తమ ప్రసంగంలో మండల సహకార జూనియర్ కళాశాలల ఏర్పాటు విషయం ప్రస్తావించి సామాజిక తోడ్పాటుతో విద్యా సంస్థలు ఏర్పాటు చేయడమే సహకార రంగంలో జూనియర్ కళాశాలల ఏర్పాటులోగల మౌళిక ఉద్దేశం అని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే ఈవేళ తప్పుడు ద్రవ్య విధానంవల్ల, వృథా వ్యయం కారణంగా ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించి ఏమీ చేయలేని చేతకాని తనంతో, అసమర్థతతో మొసలి కన్నీరు కారుస్తూ సహకార రంగంలో విద్యా సంస్థలు పెట్టబోతున్నామని చెప్పారు. ఈవేళ కాంట్రాక్టు పద్ధతిలో మండల సహకార జూనియర్ కళాశాలలను వాళ్లు ఇష్టం వచ్చిన వాళ్ళకు, ధనాఢ్య వర్గాలకు అప్పగించడం తప్ప ఇంకేమీ చేయలేరని తేటతెల్లమవు తున్నది. దీనిపై ప్రభుత్వం ఇంకో మాట ఏమి చెబుతున్నదంటే విద్యారంగంలో సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో నూతన విధానాన్ని చేపడుతోందని సెలవిచ్చారు. పరిస్థితి ఈ రకంగా వుంది. ఇక హయ్యర్ ఎడ్యుకేషన్‌కు కేటాయింపుల గురించి తరువాత మాట్లాడుతాను కాని ముందు పాఠశాలలలో రిజల్ట్స్ సంగతి చెపుతాను. విద్యాశాఖా మాత్యులకు తెలుసు. పత్రికలు చదివే ఆరుకోట్లమంది ప్రజానీకానికి ఇది తెలుసు.

మొన్న అంటే 1988 మార్చిలో ఎస్. ఎస్ సి. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య 6,10,748 కాగా పాసైన వారు 1,45,503 మంది మాత్రమే. ఇంకా ముందుకుపోయి చెప్పాలంటే 1985 అక్టోబరులో 2,51,000 మంది పరీక్షలకు కూర్చుంటే 53 వేల మంది పాస్ అయ్యారు, ఇక 1986 మార్చిలో 4,95,829 మంది హాజరైతే 1,94,559 మంది మాత్రమే పాస్ అయ్యారు. 1987 మార్చిలో 5,62,486 మంది హాజరైతే 2,69,608 మంది మాత్రమే పాస్ అయ్యారు. మొన్నటి

విషయం ఉండే మనవి చేశాను, ఇక అసలు విషయానికి వస్తాను, జీరో శాతం అంటే ఒక్క విద్యార్థికూడా పాస్‌కాని పాఠశాలల విషయం చెపితే మన రాష్ట్రం ఎంత పురోభివృద్ధి చెందిందో తెలుస్తుంది 1987 మార్చిలో జరిగిన పరీక్షలలో జీరో పర్సెంట్ రిజల్ట్స్ సాధించిన పాఠశాలల సంఖ్య 119. 1988 మార్చిలో జీరో శాతం సాధించిన పాఠశాలల సంఖ్య 204. అంటే ఒక్కరు కూడా పాస్ కాక గుండుసున్నా సాధించినవి. 119 ఎక్కడ, 204 ఎక్కడ ? ఇదీ మన విద్యారంగ పురోభివృద్ధి. ఇక జూనియర్ కళాశాలల విషయం తీసుకొంటే మన రాష్ట్రంలో 634 కళాశాలలు వుంటే జీరో పర్సెంట్ సాధించిన ఘనత గల కళాశాలలు 14. మీరు సమయం ఇస్తే అవి ఏ కళాశాలలో కూడా చెపుతాను. కాని మె సమయం తీసుకోదలచుకోలేదు. ఒక్కరే ఒక్క విద్యార్థి పాసైన వాటి సంఖ్య 6, ఇద్దరు పాసైనవి 5, ముగ్గురు విద్యార్థులు పాసైనవి 3, నలుగురు విద్యార్థులు పాసైంది ఒకటి, ఐదుగురు పాసైనది ఒకటి. ఈ విధంగా వున్నాయి రిజల్ట్స్ ఇక మేనేజ్‌మెంట్ వారీగా చెప్పాలంటే నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినవి కూడా వున్నాయి, 50 ప్రభుత్వ హైస్కూల్స్‌లో నూటికి నూరు మంది పాసయ్యారు, ఇక మొత్తం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలు 3,461 వుంటే 142 వాటిలో గుండుసున్నా, 19 స్కూల్స్‌లో మాత్రం నూటికి నూరు మందిపాస్ అయ్యారు. ఇక ప్రైవేటు పాఠశాలలు 75 పూర్తి రిజల్ట్స్ సాధించాయి. ఈ రిజల్ట్స్ చూస్తే ప్రభుత్వ పాఠశాలలో, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలలో, కోస్తా ప్రాంతంలో ఉన్న మునిసిపల్ పాఠశాలలో పరిస్థితి అర్థమవుతుంది. ఈ పాఠశాలలన్నీ జీరో పర్సెంట్ అనేది సరికి ఫస్ట్ ర్యాంకులో వుంటున్నాయి. ప్రభుత్వం ఈ పాఠశాలలకు తగిన నిధులను కేటాయించకుండా, స్థానిక సంస్థల ఆధ్వర్యంలో వున్న ఈ పాఠశాలల నిధులను డైవర్టు చేస్తున్నారు. పరిస్థితి బాగుపడాలంటే డైనమిక్ ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లను స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖల డైరెక్టర్లుగా నియమించండి. అట్లాగే జిల్లా పరిషత్, మునిసిపల్ పాఠశాలలపై ప్రభుత్వ కంట్రోలు వుండాలి. ఈనాడు డి. ఇ. ఓ లకు తిరగడానికి కనీసం జీపులుకూడా లేని పరిస్థితి వుంది. ఆయన తన స్వంత మ॥ స్కూటర్‌మీద పోయే గతి వుంది. అలా కాకుండా అన్ని వసతులు కల్పించినట్లయితే ఫలితాలను కొంతవరకయినా సాధించగలమని నేను మనవి చేస్తున్నాను.

ఇక బడ్జెట్ కేటాయింపు విషయం చెబుతాను. పాఠశాల విద్యకు సంబంధించి,

ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, ఉపాధ్యాయ శిక్షణ. నిర్దేశనిర్వహణ, పర్యవేక్షణ, అన్నియును ఎలిమెంటరీ విద్యలో వుండే అనేకమైన వాటికి, ఇంకా హైస్కూల్‌లో వుండే అనేకమైన వాటికి అన్నిటికి కలిపి మేము మొత్తంగా కేటాయించే కేటాయింపు బ్రహ్మాండంగా వుందని చెప్పుకుంటున్నారు ఇది సర్వతో ముఖాభివృద్ధో, ఏముఖాభివృద్ధో నాకు తెలియదు కానీ, అనేకమైన పాఠశాలలకు ఈనాడు భవనాలు లేవు. 23 వేల మంది ఉపాధ్యాయుల ఖాళీలు వున్నాయి వాటన్నింటిని ఎప్పుడు భర్తీ చేస్తారు ? భవనాలను ఎప్పుడు కట్టిస్తారు ? నా నియోజకవర్గంలో ఒక కాలేజీని దయతో ఇచ్చారు నా మొఖాన ఒక జీ. వో పారేశారు. మన స్పీకర్ గారే ఓపెన్ చేశారు కూడా. ఇంతవరకు స్టాఫ్‌ను సరిగా యివ్వలేదు. హైయ్యర్ ఎడ్యుకేషన్‌లోను, సెకండరీ ఎడ్యుకేషన్‌లోను అనేక స్కీమ్స్‌ను మీరు పెట్టారు అంతే కాకుండా ఏమి చెప్పారంటే, 1990 నాటికల్లా, 5 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల వరకు వయస్సుగల వారిని నూటికి నూరు శాతం, పాఠశాలలో చేర్చుకుంటామని, 11 నుండి 13 సంవత్సరాల వరకు వయస్సుగల వారిని నూటికి 70 శాతం చేర్చుకుంటామని, రిపోర్టును సభలో నా ముఖాన పడేస్తే నమ్మడానికి నేను గుడ్డివాడిని కాదు. ఒక అక్షరాస్యుడుగా, కళ్ళున్న ఒక వ్యక్తిగా, మీరు చెప్పే వాటితో నేను ఏకీభవించలేక పోతున్నాను. విద్యాశాఖలో మీరు చేసిన అనేక కేటాయింపులు సక్రమంగా వినియోగపడడం లేదు. సరియగు ఫలితాలు రావడంలేదు. కొన్ని పాఠశాలలు మూతపడినాయి. ముఖ్యంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు మూతపడ్డాయి. ఇంతే కాకుండా చాలా దుర్వినియోగాలు కూడా జరుగుతున్నాయి. నేను చెబుతున్నది సెకండరీ ఎడ్యుకేషన్ విషయం, కేంద్రీకృతమైన ఎడ్మిషన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని మా పార్టీ తరపున మంత్రివర్యులకు మనవి చేయదలచుకున్నాను. మీరు యం. బి, బి. యస్, ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లను ర్యాంక్స్ ప్రకారం యిస్తున్నారు. హైదరాబాదు వంటి నగరానికి ఒక విద్యార్థి వచ్చి అప్లయి చేయాలంటే పది కాలేజీల చుట్టూ తిరగవలసి వస్తున్నది. రాష్ట్రంలో వుండే అన్ని కాలేజీలకూ అప్లయ్‌చేస్తే ఏ కాలేజీలో సీటు వస్తుందో తెలియదు. అడ్మిషన్స్ పరిస్థితి ఈ విధంగా వుంది. ఒకేచోట అప్లికేషన్స్ తీసుకుని, ర్యాంక్స్ ప్రకారం అడ్మిషన్స్ యిచ్చే విధానం కావాలి.

ఈనాడు ఓరియంటల్ కాలేజీలను మూతపెడతామని ప్రభుత్వం చెప్పింది. కారణం ఏమిటి ? తెలుగు విశ్వవిద్యాలయాన్ని 1985 లో ప్రారంభించినప్పుడు

బ్రహ్మాండమైన ప్రచారం చేశారు. కానీ మీరు ఈనాడు ఏమి చేస్తున్నారు ? బివో యల్. యంవోయల్ చేసేటటువంటి తెలుగు పంతుళ్ళయొక్క గొంతులు కోసే విధంగా, గొడ్డలిపెట్టులాగా చేయదలచడం చాలా ఘోరం అని నేను చెప్పదలచాను. సాయం కళాశాలలో ఉద్యోగస్థులు, లేదా మనం ఉద్యోగాలుకల్పించ లేకపోయినప్పటికీ కుటీర పరిశ్రమలలాంటివి నడుపుకునేవారు, సాయంకాలం కళాశాలలకు పోదామని అనుకుంటే దాన్నికూడా మూసివేస్తున్నట్లు, క్రొత్త అడ్మిషన్స్ తీసుకోనట్లు తెలుస్తున్నది ఎయిడెడ్ పాఠశాలల విషయంలో గతంలో యిచ్చే ఎయిడ్‌ను 50 శాతం కోత విధించ నున్నట్లు నాకు సమాచారం వచ్చింది. ఇది వాస్తవమా ? కాదా ? ఇది వాస్తవమే అయితే తల్లిదండ్రులకు, విద్యార్థులకు చాలా అన్యాయం జరుగుతుంది. వారి జేబులను ప్రయివేట్ మేనేజ్‌మెంటు వారు కొట్టివేస్తారు. ఈ రకంగా విద్యావిధానం వుంటున్నది. ఇందులో కూడా అనేకమైన బ్లాక్‌మెయిల్స్ జరుగుతున్నాయి. వీటన్నింటిని యువకులైన విద్యాశాఖామాత్యులు, నేను, ఈ సభలోని అందరము కలిసి ఒక గ్రూప్‌గా దాడిచేసి ఎదుర్కోవాలో, ఏమి చేయాలో మీరే తెలియజేయాలి. ఎవరిపైన దాడి చేయాలి ? ఈ విద్యాశాఖలో అక్రమంగా డబుల్ వర్క్ చేసేవారు కొందరు వున్నారు. ఒకవైపు ఉద్యోగం చేస్తూ, సారా కాంట్రాక్టులు, వ్యవసాయం, ఇలా చేసుకుంటూ, జీతాలుకూడా తీసుకుంటున్నారు ఈయొక్క హౌస్‌కు గౌరవ శాసన సభ్యునిగా ఎన్నిక కావడంకోసం నామినేషన్ చేసిననాడు రాజీనామా లెటర్ పెట్టి ఆ రాజీనామా లెటర్ అప్రూవల్ అయి రాకముందే ఎం. ఎల్. ఏ గా ఒకరు గెలిచారు. వారు యిప్పుడు మంత్రివర్యులు అయినట్లు కూడా తెలుస్తున్నది. అలాంటి వారిమీద విద్యాశాఖ మంత్రి దాడి చేస్తారా ? మీరు పేరు కావాలంటే సభవారికి యివ్వడానికి సిద్ధంగా వున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

( ఇంటరప్షన్ )

మిత్రులారా, ఆ వ్యక్తిపేరు నేను చెబుతాను. కొంచెం ఆగండి. వీరు రాజీనామా చేసి డి. హెచ్ యి. గారికి పంపగా అప్రూవల్ రాలేదు. తదుపరి వారు ఎం.ఎల్.ఎ., మంత్రిగారు అయినాక డి. హేచ్. యి. గారికి పంపబడింది. తరువాత లా డిపార్టుమెంట్‌కు పంపబడింది. ఆ వ్యక్తి యింతవరకు, అక్కడా, యిక్కడా, ఎక్కడా

కూడా రాజీనామా చేయలేదు వారే 'దాడి వీరభద్రరావు'గారు. విద్యాశాఖ మంత్రి గారు వారిమీద దాడి చేస్తారా ? ఒకవేళ ఇది తప్పని మీరు ప్రూవ్‌చేస్తే, నేను ఉప సంహరించుకుంటాను, ఈ విధమైన ఎన్నో అవకతవకలు విద్యాశాఖలో వున్నాయి. ఎంతో ఉత్సాహవంతులైన విద్యాశాఖామాత్యులు ఈ అవినీతిని తొలగించి, వీటన్నింటిని సరిగా యింప్లిమెంట్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

( ఇంటరప్షన్ )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, ఒక గౌరవసభ్యుడు మాట్లాడుతూ కొన్ని అసక్తికరమైన విషయాలు చెప్పారు. ఒక అమాత్యవర్యుని పేరును కూడా వారు ప్రస్థావించడం జరిగింది అది ఎంత వరకు సత్యమో, అబద్ధమో తెలియదు· అందువల్ల విద్యాశాఖామాత్యులూ యిక్కడే వున్నారు, ఆయొక్క అమాత్యులూ యిక్కడే వున్నారు. అందువల్ల వాస్తవ విషయాలను సభకు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బి. చౌహాన్ :— అధ్యక్షా, నేను యిప్పుడు చేసింది ఆరోపణ అని అనడం లేదు నాకు దొరికిన సమాచారం ఈయొక్క ఆరు కోట్ల ఆంధ్రులకు, గౌరవ శాసనసభకు తెలియాలి గనుక చెప్పేను. వాటి గురించి మీరు ఈనాడో, రేపో, ఎప్పుడు సమాధానం యిస్తారో తెలియదు. ఒకవేళ ఈ విషయం మీ దృష్టికి వచ్చి వున్నట్లయితే యిప్పుడే సమాధానం యివ్వండి. లేదా ఫైల్స్ చూడాలి, 'లా' డిపార్టుమెంట్‌కు పోయిందో, డిహెచ్‌కి పోయిందో, లేక యిన్‌వార్డులో ఎంట్రీ అయిందో లేదో, యివన్నీ ఆలోచించి రేపయినా సమాధానం చెప్పండి.

( Interruption )

Mr. Speaker — In giving reply he will do it. What transpires between him and you I do not know, I must also observe certain conditions and rules. You do not insist me further There should be some system. I do not compel the Minister to make a statement in this regard.

Sri D. K. Samarasimha Reddy .— Sir, does it imply that whatever said is true ?

Mr Speaker .— It is his job to make a statement

## వాణిజ్య పన్నుల శాఖామంత్రి ప్రకటన

స్టీల్ రిరోలింగ్ మిల్లులకు ఆమోదించిన అమ్మకం పన్ను మినహాయింపు గురించి :—

శ్రీ కె. కళా వెంకటరావు .— అధ్యక్షా, నిన్న అసెంబ్లీలో చేసినటువంటి కొన్ని రిమార్క్స్ గురించి ఈరోజు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పడం జరిగింది

On a representation of the Andhra Pradesh Steel Rerollers Association submitted ON 6-4-1976 requesting grant of relief as the industry was under a diff cult financial position facing problem of recession, the then Government issued a notification in G O. MS NO 1050, REVENUE, DATED 20-9-1976 exempting tax the sales of any category of Iron and steel under entry in item 2 of Third Schedule to A P G S T Act 1957, provided that such category iron and steel on which tax already paid under the said Act DURING THE PERIOD 1-4-1970 TO 31-3-1976 .

Further on another representation of the A P Steel Rerollers Association submitted ON 18 10-1976 stating that if they had to pay tax on scrap or ingots/billets as well as rerolled products, it would escalate the price of finished products, the then Government issued notification in G O. M.S. NO. 88, REVENUE, DATED 29-1-1977 grating exemption on sales of rerolled finished products of the steel rerollers situated in A P. subject to the condition that tax has been levied under the said Act on the sale or purchase of the raw materials specified in item 2 of Third Schedule from which such finished products were obtained. This concession was given with effect FROM 1-4-1976.

In the year 1981 the then Government reviewed the exemptions granted to steel rerollers and mini-steel plants and cancelled the above notifications issued earlier granting exemptions in G O MS NO. 1616 and 1617 REVENUE, DATED

29-10-1981 The cancellation of exemptions CAME INTO EFFECT FROM 4-2-1982 Thus exemption from payment of sales tax on rerolled finished products manufactured from tax suffered raw material was enjoyed by the Steel rerollers FROM 1-4-1970 TO 4-2-1982 CONTINUOUSLY FOR OVER A PERIOD OF ABOUT 12 YAERS

On the cancellation of exemptions taking effect, the A. P. Steel rerollers association approached the Government ON 27-2-1982 requesting restoration of the concessions previously granted This was followed by another representation dated 8 4-1982. ON 2-6-1982, the then Government requested Commissioner of Commercial Taxes not to take coercive measures for collection of tax pending a final decision in the matter No decision was taken on the above representations during the year 1982 and the orders not to take coercive measures for collection of tax continued The Government took a decision and REJECTED THE REPRESENTATION ON 19-2 1983 in the letter No 354/S1/82-11, Revenue Department and requested the Commissioner (CT) to take appropriate action to collect the arrears due from the rerolling units Immediately thereafter the Commissioner (CT) issued instructions to all subordinate officers on 24-2-1983 to enforce collection of tax due from the rerollers and ministeel plants.

The Association again represented to the Government ON 22-8-1983 suggesting levy of a single point tax (ie) taxing the finished products and giving rebate on raw materials as is being done in States of Karnataka and Maharashtra Thereupon this subject was discussed in detail with the Association members at verious forums This subject has been mentioned in the Assembly Session during 1983 by the Leader of Opposition and the then Finance Minister gave an assurance to the effect that he would get the matter looked into early. The employees Unions have also represented to the Government about the possible difficulties of labour in case of closure of reroller units because of the sales tax problem and requested for an immediate solution to the

problem This subject has also come up for consideration in the Assembly by way of an L.C Q. No. 10633 on 3rd February, 1984. If you want I will give the names also They are Sarvasri A. Shyamasundara Rao, D Rami Reddy, M. HanumanthaRao and K Koteswara Rao

After examining the various aspects, the Government decided that the concessions granted to the industry during 1976 should be restored as recommended by the Commissioner of Commercial Taxes in consultation with the industries and Finance departments as follows .—

The Government have decided to grant the following package of concessions to the Steel Rerolling Industry.

1. Levy tax on the sales of finished products of Mini Steel Plants, Mini Steel Plants cum Rerolling units and Steel rerolling units

2. Allow set of the amount of sales tax levied and paid on the purchase of iron and steel scrap by the mini steel plants and mini steel plants cum rerolling units situate within the State from the amount of tax payable by the above units on the Sales of finished rerolled products/ingots/billets manufactured from out of such scrap.

3. Allow set off of the amount of sales tax levied add paid on the purchase of ingots/billets by the Steel rerolling units and mini steel plants cum rerolling units situate with in the State from the amount of tax payable by the above units on the sales of finished rerolled products manufactured from out of such ingots/billets.

The above pakage of concessions were made available to the INDUSTRY FROM 4-2-1982 ONWARDS AND notificotions were issued IN G.O. MS. NO. 498, REVENUE, DATED 24 3-1984.

The above package of concessions was not only conducive to the survival of steel rerolling industry in the State but also advantageous from the overall revenue point of tax since these concessions contemplated tax on value addition instead of outright exemption on finished products.

After the issue of the above concessions through G O. Ms. No. 498, Revenue, dated 24-3-1984, the Andhra Iron and Steel Registered Stock Holders Association as well as the steel rerollers association represented to the Government that many small rerollers purchase rails from railways, heavy rerollable scrap from industries in addition to ingots and billets and as such requested the exemption of concession of set off of the amount of tax paid on the purchase of rerollable scrap from the tax payable on sale of finisthed rerolled products made from such rerollable scrap. This matter was again examined in consultation with Commissioner (CT) and Finance Department The relief of set off sought for by the industry was granted on the rerollable scrap with effect FROM 1-4-1985 through a notification issued in G.O MS NO. 774, REVENUE, DATED 9-7-1985

Again the Steel rerollers association in its representation dated 14-7-1987 and also dated 30-12-87 requested the Government to include the word "scrap" utilised by rerollers and extend the benefit which was given to mini steel plants and mini steel plant-cum rerollers which are comparitively large sized units than steel rerollers for the period 4-2-1982 to 31-3-1985.

Sri B.N. Reddy, M.P., Sri N. Raghava Reddy, M.L.A., and Sri N Prasada Rao jointly submitted a representation to M (CT) on 10-8-1987 and to Chief Minister on 26-11-1987 on this subject requesting extension of the facility of set off of the amount of tax paid on rerollable scrap be rerollers from the tax payable on finished rerolled products made from such rerollable scrap for the period 4-2-1982 to 31-3-1985. Keeping in view these representations and after examining the various implications issued orders

were through a notification issued in G O Ms No, 332, Revenue, dated 3-5-1988, granting set off of tax paid on the rerollable scrap by the rerollers from the tax payable on finished rerolled products made from such rerollable scrap for the period 4-2-1982 to 31-3-1985

Thus it may be seen that this concession was extended to the very small units of rerolling industry to be on par with the lager units of mini steel plants and mini steel plants cum rerollers also in the matter of concessions,

There were only 29 small stell rerolling units with an annual purchase of rerollable scrap of about 10,000 Mts The tax effect on this is approximately Rs 6 lakhs in a year and for the relevant period the total tax effect is estimated to be around Rs 18 lakhs only. However the main consideration for granting this concession to the small steel rarollers is only to set right an anamoly by restoring a benefit that was already enjoyed by these units for several years prior to 1982.

COPY OF .

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

ANDHRA PRADESH GENERAL SALES TAX ACT, 1957-Se of tax levied and collected on Ingots, billets or rerollable scrap from the tax payable on finished rerolled products - Retrospective effect from 4-2-1982 - Orders - Issued.

REVENUE (CT. II) DEPARTMENT

G O MS. NO. 332 Dated: 3-5-1988

Read the following :

1. G.O. Ms. No 774, Revenue dt. 9,7-1985.

2. From the Steel Rerollers Association of Andhra Pradesh representations dt 14-7-87, 2-11-87 and 30-12-87.

ORDER:

The appended notification shall be published in the Andhra Pradesh Gazette Extra - ordinary dated 5-5-1988.

The Director of Printing is requested to supply 50 copies of tye notification to this Department and 500 copies to the Commissioner of Commercial Taxes, Hyderabad.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

P K DORAI SWAMY
PRINCIPAL SECRETARY TO
GOVERNMENT

//TRUE COPY//

APPENDIX

NOTIFICATION

In exercise of the powers conferred by sub-section (1) of section 9 of the Andhra Pradesh General Sales Tax Act, 1957 (Andhra Pradesh Act No VI of 1957), the Governor of Andhra Pradesh hereby directs that, where a tax has been levied and collected under the said Act in respect of sale or purchase inside the State of rerollable scrap referred to in item (2) of the Third Schedule to the said Act, the tax leviable under Section 6 of the said Act on the rerolled finished producte manufactured within the State from out of such rerollable scrap by the Steel Rerollers and Mini-Steel Plants-cum-Rerollers (in the case of purchase of rerollable scrap by them in the State) situated within the Stste of Andhra Pradesh and sold inside the State shall be

reduced by the amount of tax levied and collected on such rerollable scrap during the period from the 4th February, 1982 to the 31st March, 1985

P K. DORAISWAMY,

PRINCIPAL SECRETARY TO GOVERNMENT.

// TRUE COPY //

Sri K. Vidyadhra Rao — This statement is incomplete and not clear. రు. 10 కోట్లు అని పత్రికలలో వచ్చిందన్నారు. 1983 లో మెన్షన్ చేశారన్నారు. ఏమీ చేశారో చెప్పాలి. ఎల్. సి. క్యు ఏమిటో చెప్పాలి. మ॥ 1-40

శ్రీ కె. కళా వెంకటరావు :— అప్పుడు స్టీల్ ఇండస్ట్రీస్ అనేకం అనుభవిస్తున్నా బెనిఫిట్‌ను 1981 లో కాన్సిల్ చేశారు. 1982 లో జి. వో వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :— (మంతిగారితో) వారు మిమ్మలిని అడగడం, మీరు రెడీగా చెప్పడం సాంప్రదాయం కాదు. వారిని కూడా అడగమంటాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— రిహార్సల్ వేసుకొని వచ్చారేమో.

శ్రీ డి. కె. విద్యాధరరావు :— రిహార్సల్ అని అనడం భావ్యం కాదు. ఏ. మాత్రం సబబు కాదు. ప్రతిపక్ష నాయకులు మెన్షన్ చేశారన్నారు. రాఘవరెడ్డి గారు కోరినట్లు ఉంది. అదేమిటో తెలియక పోతే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :— రిహార్సల్ కావచ్చు. కాకపోవచ్చు. వేరే విషయం. స్టేట్‌మెంట్‌లో మధ్యలో క్లారిఫికేషన్స్ ఏమిటి ? విద్యాధరరావు గారూ, మీ ఆందోళనను అర్థం చేసుకున్నాను.

I am going to ask him to get this point clarified.

శ్రీ కె. విద్యాధరరావు ;— స్పెసిఫిక్ ఎలిగేషన్ రు. 10 కోట్లకు సంబంధించినది. ఆందోళనతో. ...

Mr. Speaker :— Under what provisions you are asking this ? On the other day I have not allowed any further questions on the statement. The day before yesterday statement wae made and no such a thing has arison and in future also statements are made by the Ministers and they are not supposed to answer Only statements they make I do not want to open the flood gates I understand your anxiety. You should have taken care of all these things.

Sri K. Vidyadhara Rao :— This is a specific allegation made which benefitted certain people,

Mr. Speaker :— It the Hon. Minister is ready I do not want to come in his way.

శ్రీ కె. కళా వెంకటరావు :— అప్పుడు అపోజిషన్ లీడర్ మదన్ మోహన్ గారు. అందుకే వారు అడుగుతున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి .— ఈ జి. వో. మంత్రిగారు చెప్పినట్లుగా 1985 లో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఇచ్చిన తరువాత 1985 లో చేశారు.

(Interruption)

Mr. Speaker :— Mr Vidyadhara Rao if the Minister is placed to answer your question I do not come in his way. But I am not going to make it a convention. If the Minister readily agrees I do not come n his way. Similarly the Hon. Leader of the Opposition

Sri Baga Reddy has raised a point If the Minister answer I do not come in his way If he cannot answer I do not compel him to answer.

శ్రీ ఎం. బాగారెడ్డి : — 1982 నుంచి 1987 వరకు సేల్స్‌టాక్స్ రూపంలో ఎంత రీఫండ్ చేశారు ? ఎవరెవరికి చేశారు ?

శ్రీ కె. కళా వెంకటరావు :— 1970 నుంచి 76 వరకు ఉండే టాక్స్ పై రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో వెంగళరావు గారు మొదటి సారిగా జి వో. ఇచ్చారు. 1976 నుంచి 78 వరకు మరొక జి వో. ఇష్యూ చేశారని చెప్పాను. 1978 లో కొన్ని ఇండస్ట్రీస్ కష్టాలలో ఉంటే వాటిని చేర్చడం జరిగింది. 1981 లో చెన్నారెడ్డి గారి టైములో అప్పటి పరిస్థితులను బట్టి కాన్సిల్ చేశారు. అది ఇంప్లిమెంట్ అయ్యేసరికి 1982 వచ్చింది. ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు కొహెర్షన్ మెథడ్స్ ఉపయోగించకుండా టాక్స్ కలెక్టు చేయరాదని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. 1983 లో ఈ ముఖ్యమంత్రిగారు కాన్సిల్ చేశారు. కలెక్ట్ చేయండి అని ఆదేశాలిచ్చారు. కలెక్షన్స్‌కు వెడితే, అక్కడ గల ఇండస్ట్రీలకు మూత వేశారని స్ట్రైక్ చేశారని, ఇండస్ట్రీలకు వచ్చే బెన్‌ఫిట్స్ ఇవ్వకపోతే లేబర్ సఫర్ అవుతారు. రావలసిన బెనిఫిట్స్ ఇవ్వాలని అప్పటి లీడర్ ఆఫ్ ది అపోజిషన్ రైజ్ చేస్తే, అప్పటి ఆర్థిక మంత్రిగారు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు దానిని కౌన్సిల్‌లో రైజ్ చేయడం జరిగింది. వారి పేరు కూడా ఇచ్చాను. ఎం. ఎల్. సి శ్యాంసుందర్, రామిరెడ్డి, హనుమంతరావు, కోటేశ్వరరావు, మదన్‌మోహన్ గారు వచ్చిన తరువాత ఒక సంవత్సరం అయింది. ఎందుకు చర్య తీసుకోవడం లేదు, లేబర్ సఫర్ అవుతున్నారని ప్రశ్నించారు. అక్కడ ప్రశ్నించిన తరువాత దీనిని వెంటనే చర్య తీసుకొంటామని మ॥ 1-50
అన్నారు. 1985 లో కాదు — 1976 లో వెంగళరావు గారు ఏదయితే సెట్‌అఫ్ ఇచ్చారో దానిని 1985 లో అన్నిటికి సంబంధించి జీ. ఓ ఇష్యూ చేయడం జరిగింది. అంతే కానీ ఎప్పుడూ, ఎక్కడ నుంచీ కూడా కలెక్టు చేయవద్దు అంటే – అప్పుడు ఉన్నటువంటి సి. ఎం లు ఇచ్చిన దానివల్ల ఎక్కడ కూడా కలెక్టు కాలేదు. 332 జీ.ఓ గురించి నిన్న ప్రస్తావించినదికూడా రు. 10 కోట్లు, 20 కోట్లు 30 కోట్లు అనిచెప్పి పాత అలవాట్ల వల్ల కొంతమంది సభ్యులు రెయిజ్ చేసారు కానీ అలాంటివి ఎక్కడా

జరగలేదు. ఉన్న 29 యూనిట్లు ఫుల్ కెపాసిటీతో వర్క్ చేస్తే రు. 18 లక్షలు వస్తుందని వారు అన్నారని మేము కలిక్యులేట్ చేసాము కానీ ఎక్కడ కూడా ఇంత వరకూ టాక్సులు కలెక్టు కాలేదు, కలెక్టు అయిన అంశాలు లేవు. 1976 నుంచీ స్టే మీద గానీ, కోయర్సివ్ మెథడ్స్ ఉపయోగించడానికి కని చెప్పి వస్తున్నది తప్పించి ఎక్కడా కూడా డబ్బులు కలెక్టు అయిన దాఖలాలు లేవు. మరి 18 లక్షలతో కూడు కొన్న ఫుల్ కెపాసిటీలో ఉన్న దానిని ఇదేదో కోట్లాది రూపాయలని చెప్పి ప్రజలను మభ్యపెట్టి, వారేదో చేయాలనే ఉద్దేశంతో, ప్రభుత్వం మీద బురద చల్లాలనే ఉద్దే శంతో చేస్తున్నారు తప్ప వేరు కాదు. రాజుకు 100 జీ ఓ లు, 50 జీ. ఓ లు ఇస్యూ చేస్తున్న సమయంలో ప్రభుత్వం మీద ఇలా బురద చల్లడం మంచిదికాదు. అప్పుడున్న అలవాట్లు ఇప్పుడు లేవని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Mr. Speaker .— The House is adjourned till to-morrow. It will resume at 8-30 a m. to-morrow.

(The House then adjourned at 1.52 p. m. till 8.30 a. m. on Thursday, the 4th August, 1988).